

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

fb.com/vaartha Digital

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

7-4-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 65 పేజీలు: 16 వెల: 6.50



ట్రంప్ నిర్ణయాలపై అమెరికాలో నిరసనలు

ఆమరణ నిరాహారదీక్ష విరమించిన జగ్జీత్‌సింగ్ దల్లేవాల్

5లో




## మహిళల రక్షణకోసమే 'శక్తి' యాప్

### ఆడబిడ్డల జోలికొస్తే తాటతీస్తా: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలకు బాధ్యులపై కఠినంగా స్పందిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. రాష్ట్రంలో చోటు చేసుకున్న ఘటనలను తీవ్రంగా పరిగణిస్తున్నామని,ఎట్టి పరిస్థితుల్లో నేరస్తులను వదిలిపెట్టేది లేదన్నారు. ఈ కేసుల్లో నేరస్తులు ఎవ్వరు తప్పించుకోలేరన్నారు. శాంతి, భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవ్వరినీ ఉపేక్షించమని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆడబిడ్డల జోలికొస్తే తాటతీస్తామని, మహిళల రక్షణకోసమే శక్తి యాప్ తెచ్చామని చెప్పారు. ఈ యాప్ గురించి విస్తృత ప్రచారం జరగాల్సి వుందన్నారు. అదే విధంగా విద్యాసంస్థల్లో విద్యార్థినిలకు యాప్‌పై అవగాహన కల్పించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు తలెత్తాయని, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండాపోయిందని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై పోలీసు ఉన్నతాధికారులతో సిఎం చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు. ప్రజలు భయం లేకుండా సంతోషంగా ఉండాలంటే లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమని అన్నారు.

ప్రేమ పేరుతో అమ్మాయిలను ట్రాప్ చేసేవారి తాట తీస్తాం. గత టిడిపి ప్రభుత్వంలో గుంటూరు జిల్లా దాచేపల్లిలో చిన్నారిపై అత్యాచారం జరిగింది. 18 టాస్క్ ఫోర్స్‌లు నియమించి ప్రభుత్వ యంత్రాంగాన్ని అక్కడ మోహరించాను. ప్రభుత్వం శిక్షిస్తుందనే భయంతో నిందితుడు ఉరేసుకుని చనిపోయాడు. ఆడబిడ్డల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని ఆనాడు విజయవాడలో ర్యాలీ నిర్వహించాం. మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తెచ్చాం. ఆడబిడ్డలపై అత్యాచారాలకు ఒడిగడితే అదే వారికి చివరిరోజు. అత్యవసర పరిస్థితులు లేక ఆపదలో చిక్కుకున్నప్పుడు మహిళలు శక్తి యాప్‌లో ఫిర్యాదు చేస్తే చాలు... నిమిషాల వ్యవధిలో పోలీసులు వచ్చి రక్షిస్తారు. గత ప్రభుత్వంలో దిశా యాప్ అని ప్రచారం చేశారు. ఏమైంది.. దిక్కుమాలిన యాప్‌గా మిగిలింది. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులదే. మహిళల భద్రత విషయంలో అప్రమత్తంగా లేకపోతే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వాడకం విపరీతంగా పెరిగింది. బాధ్యతకలిగిన ప్రతిపక్షంగా దీనిపై తెలుగుదేశం పార్టీ ఆందోళన చేస్తే తిరిగి మా కార్యాలయంపైనే దాడులు చేశారు. ఏ రాజకీయ పార్టీకైనా పార్టీ కార్యాలయమంటే దేవాలయం. గతంలో ఎక్కడా పార్టీ ఆఫీస్‌లపై దాడులు జరిగిన ఘటనలు నా 45ఏళ్ల రాజకీయ జీవితంలో నేను చూడలేదు. రాజకీయ కక్ష

>>2



## సంతకాలనయినా తమిళంలో చేయండి

### తమిళనాడుకు ఏడాదిలోనే రూ.600 కోట్లు ఇచ్చాం

### అయినా కొందరునాయకులకు ఇంకా నిరాశే..

### పంబన్ బ్రిడ్జి ప్రారంభోత్సవ సభలో ప్రధాని మోడీ

**రామేశ్వరం, ఏప్రిల్ 6:** తమిళనాడు రాష్ట్రానికి కేంద్రం నిధులు పెంచినప్పటికీ కొందరు నిరాశ వ్యక్తంచేస్తున్నారని ప్రధానిమోడీ చురకలువేసారు. రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టులకోసం గతంలోకంటే ఏడురెట్లు నిధులు పెంచామన్నారు. 2014వరకూ రైల్వేప్రాజెక్టులకోసం రూ.900 కోట్లు కేటాయిస్తే ఎన్డీయే ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.600 కోట్లు కేటాయించిందన్నారు. రామేశ్వరంలోని పంబన్ వంతెన ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ డిఎంకె ప్రభుత్వంపై చురకలు వేసారు. వైద్యవిద్యను తమిళభాషలో అందించాలని తద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్రప్రభుత్వానికి ప్రధాని మోడీ సూచించారు. తమిళభాష సంస్కృతిని ప్రపంచం నలుమూలలా విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కొందరునేతలు సంతకాలను తమిళంలో చేయక పోవడంపట్ల ప్రధాని ఆశ్చర్యం వ్యక్తంచేసారు. కనీసం సంతకాలనైనా తమిళంలోచేయాలని విజ్ఞప్తిచేసారు.

21వ శతాబ్దంలోనిర్మించిన ఇంజనీరింగ్ అద్భుతం పంబన్ వంతెన అని మోడీ అన్నారు. ఈ వంతెన ఆధునికీకరణ డిమాండ్ దశాబ్దాలనుంచి ఉందన్నారు. ప్రజలకు రవాణాపరంగానేకాకుండా ఉపాధి ఆదాయ వృద్ధికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మా ప్రభుత్వం

>>2



## ఒంటిమిట్ట శ్రీరామ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పాంచరాత్ర ఆగమశాస్త్ర బద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోన్మీలనం నిర్వహించారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేశారు. రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు వేద పండితులు ఆహ్వానించారు. అన్నముందు గ్రామోత్సవానికి

>>2

## కృష్ణానదిలో స్నానానికి దిగి ముగ్గురు బాలురు మృతి

**విజయవాడ ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా అవనిగడ్డ మండల మోదుమూడి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. శ్రీరామ నవమి సందర్భంగా కృష్ణానదిలో స్నానానికి దిగి ముగ్గురు బాలురు మృతిచెందారు. ఆదివారం ఉయదం మత్తి వెంకట గోపి కిరణ్(15), ఎం.వీరబాబు(15) ఎం.వర్ధన్(16) స్నానానికి నదిలోకి దిగి గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. డిఎస్పీ విద్యాశ్రీ ఆధ్వర్యంలో సీఐ యువ కుమార్, ఎస్ఐ శ్రీనివాసులు గజ ఈతగాళ్లను రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు. కొంతసేపటికి ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## పట్టాలెక్కనున్న అమరావతి రైల్వేలైన్

**విజయవాడ ఏప్రిల్6 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని పనుల్లోభాగంగా అమరావతి మీదుగా వెళ్లే ఎర్రుపాలెం-నంబూరు రైల్వేలైన్ నిర్మాణానికి రంగం సిద్ధమవుతోంది. సిఎం చంద్రబాబు ఆదేశాలతో ఆయన కార్యాలయ అదికారులు భూసేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కొంత భాగం భూసేకరణ కొలిక్కి రావడంతో పనులు పట్టాలెక్కించేందుకు రైల్వేశాఖ

>>2

## స్టార్టప్ ఏరియాగా అమరావతి

# బిజినెస్ జిల్లా నిర్మాణం

**విజయవాడ,ఏప్రిల్6, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి స్టార్టప్ ఏరియాగా సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ నిర్మాణం దిశలో ఎపి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. ఈ విషయంలో సింగపూర్ కన్సార్టియంతో సంప్రదింపులు ప్రభుత్వం కొనసాగిస్తోంది. సంపద సృష్టి కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దే లక్ష్యంతో గతంలో టిడిపి ప్రభుత్వం సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదన తీసుకొచ్చింది. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా సిబిడి పేరిట ఓ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ సైతం రూపొందించింది. దీన్ని డెవలప్‌మెంట్ చేసేందుకు సింగపూర్ కన్సార్షియం ముందుకొచ్చింది.



2018 జూన్‌లో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సింగపూర్ కన్సార్టియం మధ్య ఒప్పందం కుదిరింది. 1691 ఎకరాల్లో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దశలవారీగా ఫేజ్ జీరోపేరిట దీన్ని అభివృద్ధి చేయాలని భావించారు. దీంట్లో వివిధ అంతర్జాతీయ సంస్థల కార్యాలయాలను ఏర్పాటు చేయించే అంశంపై సింగపూర్ కన్సార్టియం ఒప్పందం చేసుకుంది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో కలిసి ఓ వాహక సంస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తద్వారా దేశ విదేశాలకు చెందిన సంస్థలను ఇక్కడ ఏర్పాటు చేయించేందుకు, పెట్టుబడులను ఆకర్షించాలని రెండుసార్లు జరిగిన ఒప్పందాల్లో అంగీకారం కుదిరింది. దీనిపై సింగపూర్ ప్రతినిధులు అప్పుడు సిఎంగా ఉన్న చంద్రబాబు అత్యున్నత స్థాయిలో జాయింట్ ఇంప్లిమెంటేషన్ వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేసుకుని సమీక్షించారు. సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ నిర్మాణం ఫేజ్ జీరోతో ఆరంభమైతే ఆర్థిక, వాణిజ్య లావాదేవీలు పెద్దఎత్తున జరిగితే రాజధాని ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు భూమి విలువ బాగా పెరుగుతుందని అంచనాలు వేశారు.

స్టార్టప్ ప్రాంతంగా కృష్ణానదీ తీర ప్రాంతంలోని 1691 ఎకరాలను సిఆర్‌డిఎ సింగపూర్ కన్సార్టియంకు అప్పగించింది. ఫేజ్ జీరో కింద 684 హెక్టార్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా పెట్టుబడులు ఆకర్షించాలన్నది లక్ష్యం. ఇందుకోసం సింగపూర్ కన్సార్టియం, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా ఓ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డును సింగపూం అమరావతి ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్స్ పేరిట ఏర్పాటు చేశాయి.

అమరావతి డెవలప్‌మెంట్ పార్టనర్ పేరుతో ఓ జాయింట్ వెంచర్ సంస్థ ఏర్పాటు చేశారు. సింగపూర్ కన్సార్షియం అమరావతి ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్ మధ్య స్టార్టప్ ఏరియాలో 58:42 శాతంగా భాగస్వామ్యం ఉండేలా ఒప్పందం చేసుకున్నారు. ఇందులో భాగంగా అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థ రాయితీ ఒప్పందాన్ని కూడా చేసుకుంది. తొలిదశలో స్టార్టప్ ప్రాంతంలో 656 ఎకరాలు అభివృద్ధి చేయాలని భావించారు. ఇందుకు సంబంధించి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని సింగపూర్ కన్సార్టియంకు అభివృద్ధి ప్రాతిపదికన ఇచ్చేందుకు కూడా అంగీకారం

>>2



## సిపిఎం జాతీయ కార్యదర్శిగా ఎంఎ బేబి

**మదురై, ఏప్రిల్ 6:** కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) కొత్త జాతీయ ప్రధాన కార్యదర్శిగా కేరళ మాజీ మంత్రి ఎంఎ బేబి ఎన్నికయ్యారు. తమిళనాడులోని మదురైలో జరిగిన సిపిఎం 24వ మహాసభల్లో ఆయన్ను కొత్తసారథిగా ఎన్నుకున్నారు. గత ఏడాది సీతారాం ఏచూరి మృతి అనంతరం ప్రధాన కార్యదర్శి పదవి ఖాళీగా ఉంది. దీనితో పార్టీ తాత్కాలిక సమన్వయకర్తగా సీనియర్‌నేత ప్రకాశ్‌కారత్ వ్యవహరిస్తున్నారు. ఈమహాసభల్లో 85 మందిసభ్యులతో కేంద్ర కమిటీని ఎన్నుకుంది. నూతన కేంద్ర కమిటీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంఎ బేబీని 18 మందితో పోలిట్‌బ్యూరోను ఎన్నుకుంది. కేంద్ర కమిటీలో 20శాతంమంది మహిళలే ఉన్నారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి పదవిరేసులో సీనియర్‌నేతలు ఎంఎబేబీ, అశోక్ ధవలే, మహ్మద్ సలీం, బివిరాఘు

>>2



ఆదివారం బంగారం దోపిడీ కేసులో నిందితులను అరెస్టు చేసి వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ మణికంఠ

## రెండు రోజుల్లో దారి దోపిడి కేసు ఛేధించిన పోలీసులు

### నలుగురు నిందితులు అరెస్టు

### రూ.3.20 కోట్ల విలువైన బంగారు బిస్కెట్లు స్వాధీనం

**చిత్తూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో జరిగిన ఓ దారి దోపిడి కేసును జిల్లా పోలీసులు రెండు రోజుల్లో ఛేధించి నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుండి 3.20 కోట్ల రూపాయల విలువైన 3.5 కిలోల 5 బంగారు బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో ఆదివారం ఎస్పీ మణికంఠ చందోలు విలేకరుల సమావేశం నిర్వహించి వి.కోట మండల పరిధిలో జరిగిన దారి దోపిడి కేసు వివరాలను వెల్లడించారు. బంగారు నగల వ్యాపారీ చేతన్‌కుమార్ ఈ నెల 2వ తేదీ రాత్రి 8.45 గంటలకు వి.కోట నుండి తమిళనాడు పేర్నంబట్టుకు నాయకనేరి ఘాట్‌లో కారులో వెళ్తుండగా కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చేతన్‌కుమార్‌ను బెదిరించి కారులో వున్న 3.5 కిలోల బంగారు బిస్కెట్లను దోచుకెళ్ళిపోయారు. ఈ విషయంపై బంగారు నగల షాపు యాజమాని బాధితుడు దీపక్‌కుమార్ వి.కోట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇన్స్‌పెక్టర్ సోమశేఖర్‌రెడ్డి కేసు నమోదు చేశారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిందితులను పట్టుకోవడానికి నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు.

వి.కోట ఇన్స్‌పెక్టర్ సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒక బృందం, గంగవరం రూరల్ ఇన్స్‌పెక్టర్ మురళీ మోహన్, బైరెడ్డిపల్లి ఎస్ఐ పరుశు రాముడు ఆధ్వర్యంలో ఒక బృందం, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో ఒక బృందం, చిత్తూరు క్రైమ్ ఇన్స్‌పెక్టర్ ఉమామహేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఒక బృందం ఏర్పాటు చేశారు. ఈ బృందాలు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి అందుబాటులో

>>2

## కొన'సాగు'తున్న కల్తీనెయ్యి దర్యాప్తు !

### ఇప్పుడు మూలాలు కదిలిస్తున్న సిట్ అధికారులు



**తిరుమల,ఏప్రిల్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారనే వ్యవహారంలో సిట్ అధికారులు తాజాగా మూలాలు కదిలిస్తున్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలోని పూర్వ టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొనుగోలు కమిటీ ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యి సరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్ల వివరాలు సేకరించిన సిట్ అధికారులు కల్తీనెయ్యికి సూత్రధారులను తేల్చేపనిలో వేగం పెంచారు. ఇప్పటికే కల్తీనెయ్యి సరఫరాలో తమిళనాడులోని ఏఆర్ డెయిరీ, ఉత్తరాఖండ్‌లోని బోలేబాబాడెయిరీ, నెల్లూరు జిల్లాలోని వైష్ణవీ డెయిరీలకు చెందిన ముఖ్యులను సిట్ అరెస్టుచేసి పలు దఫాలుగా కస్టడీకి తీసుకుని లోతుగా విచారణ చేసిన విషయం తెలిసిందే.

ఈ విచారణలోనే పలు కీలక అంశాలు గత రెండునెలల క్రిందటే రాబట్టారు. ఆ ఆధారాలు మరింతగా నిశితంగా పరిశీలించిన సిట్ అధికారులు నెయ్యిసరఫరాకు టిటిడిలో టెండర్ నిబంధనలు మార్పుచేసిందెవరనే దానిపై తొలి ఛార్జిషీట్‌ను దాఖలు చేయనున్నారు. వారంరోజుల్లో ఈ తతంగం ముగించి తరువాత రెండోదశ దర్యాప్తులో పలువురు సూత్రధారులకు నోటీసులు ఇచ్చేందుకు కూడా సిద్దమవుతున్నారు. అసలు సూత్రధారులను పట్టుకుంటేనే దేవుడికి శఠగోపం పెట్టిన కల్తీనెయ్యి కేసులో ట్విస్ట్

>>2

## ట్రంప్ సుంకాల నుంచి రొయ్యలను మినహాయించాలి

### కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌కు సిఎం లేఖ

**విజయవాడ. ఏప్రిల్6, ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వారంగాన్ని అండగా నిలవాలని కోరుతూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖరాసారు. ఈ సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులకు మినహాయింపు పొందేలా ప్రయత్నాలు చేసి...రైతుల ఆదుకోవాలని కేంద్రమంత్రిని కోరిన సిఎంరాష్ట్ర జిడిపిలో మత్స్య రంగం కీలకమైన భూమిక పోషిస్తుందని, ఆక్వా రైతులకు సంక్షోభ సమయంలో అండగా నిలవాలని కోరుతూ లేఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించిన అంశాలు భారతదేశం నుంచి వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై అమెరికా దేశ ప్రభుత్వం 27 శాతం దిగుమతి సుంకం విధించింది. భారతదేశం నుంచి వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై అమెరికా దేశ ప్రభుత్వం 27 శాతం దిగుమతి సుంకం విధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ల డాలర్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. వీటిలో రొయ్యలే 92 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారతదేశంపై 27 శాతం దిగుమతి సుంకం కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతుంది. ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై కేవలం 10 శాతం పన్ను మాత్రమే అమెరికా విధిస్తోంది. ఇది మనదేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ..వారికి అనుకూలంగా మారుతోంది. దీనికి తోడు మనదేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77 శాతం కౌంటర్ వెయిలింగ్ డ్యూటీభారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలను కలుపు

>>2

7-4pg2exHMNWJQE.qxd:7-4pg2exHMNWJQE.qxd 1/1/02 6:20 AM Page 1





తమిళనాడు రామేశ్వరంలో రామనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోదీ

# రక్షణకోసమే 'శక్తి' యాప్

>> సాధింపులకు నేను దూరంగా ఉంటాను. గత పాలకులు కనీసం గంజాయి, డ్రగ్స్ పై సమీక్ష చేయలేదు. అసెంబ్లీలో చర్చించని పాపాన పోలేదు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారితో మార్పు అంత తేలిగ్గా రాదు. వ్యవస్థీకృతంగా మారిన గంజాయిసాగు, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చాం. స్వార్థం కోసం గంజాయి పండించి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో గంజాయి పండించేందుకు వీల్లేదు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగిస్తున్నాం. ఎక్కడికక్కడ విజిల్స్ అనే పెట్టి రాష్ట్ర సరిహద్దుల్లోకి కూడా డ్రగ్స్ రానివ్వను. గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తాం.తమ పిల్లలు ఎలా ఉంటున్నారో తల్లిదండ్రులు కూడా నిరంతరం పర్యవేక్షణ చేయాలి. సంచలనం కలిగించిన వివేకానంద హత్య ఉదంతం తలుచుకుంటే ఆందోళన కలుగుతుంది. ఆ కేసుకు సంబంధించి 6 మంది సాక్షులు చనిపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. 2019లో వివేకా హత్య జరిగింది. మొదట వివేకా గుండెపోటుతో చనిపోయినట్టు వాట్సాప్ మెసేజ్ వచ్చింది. ఎన్నికల హడావుడిలో నేనూ అదే నిజమనుకున్నాను. నేరస్తులు ఏ విధంగా డ్రామాలో వేస్తారో ఇదో ఉదాహరణ. మధ్యాహ్నానికి బాడీ పోస్టుమార్టమ్ చేయాలని ఆయన కూతురు సునీత అడిగారు. ఆవిడ పోస్టుమార్టమ్ అడగకపోతే నిజం సమాధయ్యేది. అప్పటివరకూ గుండెపోటు అని ప్రచారం చేసిన టీవీ చానల్ పోస్టుమార్టమ్ తర్వాత మాట మార్చింది. నారాసుర రక్త చరిత్ర అని నాపై విష ప్రచారం చేశారు. ఇలాంటి ఆరాచకాలు చేసే కూడా రాజకీయాలు చేశారు. నా 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎప్పుడా హత్యా రాజకీయాలు మరక అంటుకుండా ఉన్నాను. హత్యారాజకీయాలు చేసిన వారికి ప్రజాక్షేత్రంలో శిక్ష వడేలా చేశాను. రాజకీయ ముసుగులో నేరాలు చేసి తప్పించుకుంటానంటే ఈ ప్రభుత్వంలో సాగనివ్వను. ప్రజలకు భద్రత కల్పించడం మన బాధ్యత. నియోజకవర్గాల్లో శాంతిభద్రతల పర్యవేక్షణ ఎమ్మెల్యేల బాధ్యత. పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తాం. ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటే పేట్రేగుతారు. ప్రభుత్వం కఠినంగా ఉంటే అందరూ లైన్ లోకి వస్తారు. గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం ఎంతకైనా దిగజారారు. సోషల్ మీడియా ముసుగులో రోత పుట్టించే రాతలు రాశారు. మహిళలపై వ్యక్తిగత దూషణలు చేశారు. ఆడబిడ్డల తల్లిదండ్రులను తిరగలేని విధంగా పోస్టులు పెట్టారు. అసెంబ్లీ లోపల, బయటా బూతులతో ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం చేశారు. వాటన్నింటికీ చెక్ పెట్టాం. అసెంబ్లీలో బూతులకు తావులేదు. అర్థవంతమైన చర్చ జరుగుతోంది. మరోవైపు తీవ్ర వాద అరికట్టాలి. మత సామరస్యం పెంచాలి. ముఠా నాయకులు, రౌడీ అనే మాట వినపడకూడదని నేను గతంలో కూడా మెసేజ్ ఇచ్చి ఆచరణలో చేసి చూపించాను. ల్యాండ్ గ్రాబింగ్ నిషేధం కింద కొత్త చట్టం తీసుకొస్తున్నాము. గత పాలకులు భూ మాఫియా అంతా ఇంతా కాదు. 22 ఏ ఉపయోగించి భూ దందాలు చేశారు. రికార్డుల తారుమారు చేశారు. ప్రభుత్వ, పేదల, ఫారెస్ట్ భూములు కొట్టేశారు. అందుకే కొత్త చట్టం తెస్తున్నాం. భూ కబ్జాలు పాల్పడితే కొత్త చట్టం ద్వారా కఠినంగా శిక్షిస్తాం. ఇకపై ఎవరైనా భూ కబ్జా అనాలంటే భయపడాలి. నేరాలు చేసి ,సాక్ష్యాలు తారుమారు చేసి తప్పించుకునే వారికి కాలం చెల్లింది రాత్రి సమయంలో డ్రోన్ పెట్రోలింగ్ చేస్తామ. సీసీ టీవీ కెమెరాలు పెడుతున్నాం.. 26 సైబర్ సెక్యూరిటీ స్టేషన్లు పెడుతున్నం. నేరస్తులను వెంటనే పట్టుకుంటాం. నేను సమైక్యాంధ్రలో ప్రతి రెవెన్యూ డివిజన్ కు పోలీస్ డ్రగ్స్ ను పెట్టి నేరాలకు అడ్డుకట్ట వేశాను.ప్రతి విద్యాసంస్థ,బస్‌స్టాప్‌లు,రైల్వేస్టేషన్ల వద్ద నిఘాలు ఎక్కువగా ఉంచాలన్నారు.



శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం చైత్ర నవరాత్రి వేడుకల్లో కన్యాపూజను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

# ట్రిబ్యునల్ విచారణకు నేనే వెళతా

## న్యాయవాదుల బృందానికి సంపూర్ణ సహకారం : తెలంగాణ మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణాకు జరుగుతున్న అన్యాయంపై కృష్ణా ట్రిబ్యునల్ 2 ముందు తానే స్వయంగాహాజరవు తాని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల మంత్రిఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం నీటిపారుదల శాఖ కేంద్ర కార్యాలయం జలసౌధలో నీటిపారుదల శాఖాధికారులతో పాటు న్యాయవాదుల ప్రతినిధుల బృందంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. కృష్ణా,గోదావరి జలాశయాలలో తెలంగాణ కేటాయింపులపై న్యాయస్థానాలలో రాష్ట్రంతరపున న్యాయవాదుల బృందానికి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలబడుతుందని మంత్రి స్పష్టంచేశారు.రాష్ట్ర నీటిపారుదల సలహాదారు ఆదిత్యా దాస్ నాథ్,ఇ.ఎన్.సిలు అనిల్ కుమార్, విజయ భాస్కర్ రెడ్డి,సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్య నాథన్ తదితరులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకు ముందు కృష్ణా ట్రిబ్యునల్ 2 ఎదుట జరిగిన వాదనలను పూర్తిగా సమీక్ష ఎదటతో పాటు ఏప్రిల్ 15,16 తేదీలలో ట్రిబ్యునల్ ముందు లేవనెత్తాల్సిన అంశాలపై సమగ్రంగా చర్చించిమందస్తు వ్యూహాన్ని రూపొందించు కున్నారు.2014 ఏపి పునర్విభజన అనంతరం కృష్ణా జలాశయాలలో ఏపిప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి,న్యాయబద్ధంగా తెలంగాణా రావాల్సిన నీటి కేటాయింపులు వంటి అంశాలను మంత్రి ఉత్తమ్ పూర్తి స్థాయిలోవివరించారు.అందుకు మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ న్యాయబద్ధంగా తెలంగాణాకు రావాల్సిన నీటి కేటాయింపులపై బలమైన వాదనలు వినిపించేందుకు అనేక సూచనలు చేశారు.

# సిపిఎం జాతీయ కార్యదర్శిగా ఎంఎ బేబి

>> వులు, బృందాకారత్ పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అయితే ఆ పార్టీలో ఒక వర్గం ఆలిండియా కిసాన్‌సభ అధ్యక్షుడైన అశోక్‌ధవలేకు మద్దతు ఇచ్చారని సమాచారం. 1954లో కేరళలోని ప్రాక్కులంలో పిఎం అలెగ్జాండర్, లిల్లీ అలెగ్జాండర్ దంపతులకు ఎంఏ బేబీ జన్మించారు. విద్యార్థి దశనుంచే వామపక్ష రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు. కేరళ స్టూడెంట్స్ ఫెడరేషన్‌లో చేరికతో రాజకీయ అరంగ్రేటంచేశారు. 1986నుంచి 1998 వరకూ రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. కేరళమంత్రిగాను సేవలందించారు. 2012నుంచి ఆయన సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్నారు.

**సిపిఐ(ఎం) కేంద్ర కమిటీకి ముగ్గురు సభ్యులు ఎంపిక**

ఆంధ్రప్రదేశ్ నుండి సిపిఐ(ఎం) కేంద్ర కమిటీకి ముగ్గురు సభ్యులు ఎన్నికయ్యారు. ఏపి రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి రమాదేవి, కె లోకనాథంలు ఎన్నికయ్యారు. సిపిఐ(ఎం) 24వ అఖిల భారత మహాసభ 85 మంది సభ్యుల కేంద్ర కమిటీని ఎన్నుకుంది. కొత్త కేంద్ర కమిటీ ఎంఏ బేబీని ప్రధాన కార్యదర్శిగా 18 మంది సభ్యుల పొలిట్ బ్యూరోను ఎన్నుకుంది. కేంద్ర కమిటీ సభ్యులలో 20శాతం మంది మహిళలున్నారు. 85 మంది సభ్యుల కేంద్ర కమిటీలో 30 మంది కొత్తవారు ఉన్నారు. ఒక స్థానం ఖాళీగా ఉంది.

# పట్టాలెక్కనున్న అమరావతి రైల్వేలైన్

>> సమాయత్తమువుతోంది. తొలుత 27కి.మీ మేర ట్రాక్‌తో పాటు కృష్ణా నదిపై వంతెన నిర్మాణానికి రెండు నెలల్లో టెండర్లు పిలిచేలా కార్యాచరణ సిద్ధం చేసింది. ట్రాక్ రెండేళ్లలో పూర్తిచేసే వీలుంటుందని, వంతెన మాత్రం మూడేళ్లు పడుతుందని వారు చెబుతున్నారు. మున్ముందు అమరావతి రైల్వేస్టేషన్ నిర్మాణానికి ప్రత్యేక టెండరు పిలవనున్నారు. రాజధాని స్టేషన్ కావడంతో దీనిపై ప్రత్యేక దృష్టి పెడతారని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. కాజీపేట-విజయవాడ లైన్‌లోని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి మొదలై రాజధాని అమరావతి మీదుగా గుంటూరు జిల్లా నంబూరు వద్ద విజయవాడ-గుంటూరు లైన్‌లో కలిపేలా 57 కి.మీ మేర రైల్వేలైన్‌ను నిర్మిస్తున్నారు. ఇందులో ఎర్రుపాలెం నుంచి అమరావతి వరకు భూసేకరణ దాదాపు రెండు నెలల్లో పూర్తి కానుంది అందుకే తొలుత ఎర్రుపాలెం- అమరావతి మధ్య 27 కి.మీ రైల్వేలైన్, కృష్ణా నదిపై 3.2 కి.మీ వంతెన నిర్మించనున్నారు. 27 కి.మీ ఒక ప్యాకేజీతా వంతెన మరో ప్యాకేజీగా పనులు అప్పగిస్తారు. ఇంజినీరింగ్ ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ విధానంలో టెండర్లు పిలవనున్నారు. 27 కి.మీ మేర లైన్ నిర్మాణానికి రూ.450 కోట్లు, వంతెనకు రూ.350 కోట్లు ఖర్చవుతాయని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ట్రాక్ వంతెన మూడేళ్లలో నిర్మించేలా రైల్వే శాఖ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. అయితే రెండేళ్లలో పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు రైల్వే శాఖను కోరారు.

# కన్నుల పండువగా భద్రాద్రి రాముని కల్యాణం

**భద్రాచలం,ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారాముల కల్యాణమహోత్సవం ఆదివారం మిథిలా స్టేడియంలో వైకుంఠాన్ని తలపించింది. ప్రత్యేకంగా అలంకరించిన శిల్పకళాశోభితమైన కళ్యాణ మండపంలో ఒక వైపు సీతారాముల కళ్యాణం జరుగుతుండగా .. మరోవైపు భక్తుల శ్రీరామ జయ రామ .. జయ జయ రామ స్మరణలతో మారుమ్రోగింది. అభిజిత్‌లగ్నంలో శ్రీరామచంద్రమూర్తి సీతమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సీతారాముల కళ్యాణ క్రతువు కొనసాగింది. శ్రీరామనవమి సంద ర్భంగా కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు ఇరు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా రాష్ట్రాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు స్వామి వారికి సమర్పించారు.

చైత్రశుద్ధ నవమిరోజున అభిజిత్‌లగ్నంలో శ్రీసీతారాముల కల్యాణం నిర్వహించడం ఆనాధిగా ఆచారంగా వస్తుంది. నవమి రోజున అభిజిత్‌లగ్నం మధ్యాహ్నం సుమారు 12 గంటలకు సమయానికి వధూవరులైన సీతారాముల వారి ఉత్సవమూర్తుల శిల్పకళాశోభితమైన కళ్యాణ మండపానికి తీసుకుని వచ్చిఆశీనులను చేశారు. నవాహ్నిక దీక్షను పూనిన అర్చకస్వాములు ముందుగా విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, కంకణధారణ, యోత్రధారణ, యజ్ఞోపవీతధారణ నిర్వహించి రామయ్యకు అభిముఖంగా సీతమ్మవారిని ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా భక్తరామదాసు చేయించిన పచ్చలపతకం వరుడైన రామయ్యకు,చింతాకు పతకం వధువు



ఆదివారం భద్రాచలంలో వైభవంగా జరిగిన సీతారాముల కల్యాణోత్సవ దృశ్యం

సీతమ్మకు, శ్రీరామమాఢ లక్ష్మణస్వామికి అలంకరించారు. అనంతరం వధూవరుల తలలపై జిలకర్రబెల్లం ఉంచి కళ్యాణతంతు కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా శ్రీరామదాసు చేయించిన మూడు సూత్రాల మాంగళ్యానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సీతమ్మవారి మెడలో కట్టడం ద్వారా కళ్యాణ వేడుకలో ముఖ్య ఘట్టం ముగిసింది.

**నేడు రామయ్య పట్టాభిషేకోత్సవం**

ఆదివారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో ఆదివారం అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం జరిగింది. కాగా సోమవారం శ్రీరామయ్య వారి పట్టాభిషేక మహోత్సవం శోభాయమానంగా జరగనుంది.

# కల్తీనెయ్యి దర్యాప్తు !

>> వీడిపోతుంది. ఆ దిశగా ఇప్పుడు ఫోకస్ చేసి గత వైసిపి ప్రభుత్వంలో, వైఎస్సార్సీ, టిటిడి పాలకమండలిలో కొందరు సభ్యులు, అధికారుల తీరుపై సిట్ కీలక సమాచారం సేకరించిందనేది తెలుస్తోంది. తిరుమలకు 2019 నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరాచేసిన అంశంలో గత టిటిడి బోర్డు పెద్దలకు, అధికారులకు నోటీసులు జారీ చేసేందుకు సిద్దమవుతున్నారు.

**నోటీసులు జారీకి రంగంసిద్ధం!:**

లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే ఆధారాలతో సమగ్ర ఆధారాలు సేకరించిన సిట్ కొందరినీ రానున్న పదిరోజుల్లో విచారణకు పిలిచే అవకాశం ఉందనేది సమాచారం. మరీ కీలకమైన సూత్రధారులను విచారణ చేసి వదిలేస్తారా? లేక కేసు నమోదు చేస్తారా అనేది తేలాల్సివుంది. కాగా గత ఎనిమిదినెలలుగా కల్తీనెయ్యి వ్యవహారం సిబిఐ సిట్ దర్యాప్తు కొనసాగిస్తూనే ఉండటం విశేషం.

# శ్రీరామ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

>> సేవకు ఉత్సవమూర్తులకు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ హారతి ఇచ్చారు. ఒంటిమిట్ట శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం కోసం ఆలయంలో ఆదివారం తలంబ్రాల తయారీ శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. శ్రీకోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న ముత్యాల తలంబ్రాల ప్యాకింగ్ కార్యక్రమం శ్రీవారి సేవకులతో టిటిడి ప్రారంభించింది. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా కల్యాణవేదిక వద్ద గల పిఎసి వద్దకు తీసుకొచ్చారు. బియ్యం, పసుపు, నెయ్యి కలిపి తలంబ్రాలు తయారు చేసి, తలంబ్రాలతో పాటు ముత్యం, కంకణం ఉంచి ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు. కడప, అన్నమయ్య జిల్లాల నుండి శ్రీకోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో సేవలందించేందుకు శ్రీవారి సేవకులు వచ్చారు. దాదాపు 425 మంది శ్రీవారి సేవకులు లక్షకు పైగా తలంబ్రాల ప్యాకెట్ల తయారీలో పాల్గొంటున్నారు. రాత్రి సీతారామ లక్ష్మణులు శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.

# దోపిడి కేసు ఛేదించిన పోలీసులు

>> వున్న సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించుకుని నిందితుల ఆచూకీని గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు వచ్చిన కచ్చితమైన సమాచారం మేరకు వి.కోట అర్బన్ ఇన్స్‌పెక్టర్, వారి సిబ్బంది శనివారం మధ్యాహ్నం వి.కోట మండలం రాఘవపల్లి గ్రామ సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట వి.కోట-పలమనేరు జాతీయ రహదారిపై వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అటుగా వచ్చిన ఒక ఇన్నోవా వాహనంను నిలుపి తనిఖీలు నిర్వహిస్తే పోలీసులకు అందులో 3.5 కిలోల బంగారు బిస్కెట్లు లభ్యం అయ్యాయి. ఇన్నోవా కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు అందులో ప్రయాణిస్తున్న కర్నాటక రాష్ట్రం కెజిఎఫ్ పట్టణానికి చెందిన జయపాల్(67), కెజిఎఫ్ రాబర్ట్‌సన్‌పేట్‌కు చెందిన ఎం.ముక్రామ్(42), కెజిఎఫ్ మారికుప్పంకు చెందిన కెఆర్ బాబు(61), కెజిఎఫ్ కోరమాండల్‌కు చెందిన షణ్ముగం(59)లను అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జయపాల్ కెజిఎఫ్ మున్సిపాల్టీలో 4వవార్డు కౌన్సిలర్‌గా కాంగ్రెస్ పార్టీ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ విచారణలో తాము బంగారు నగర దోపిడికి పాల్పడిన వివరాలను ప్రధాన నిందితుడు జయపాల్ పోలీసులకు వెల్లడించాడు. దీపక్‌కుమార్ బంగారు నగల వ్యాపారి అని, ఇతన చెన్నై-కెజిఎఫ్‌కు సేటు నుండి బంగారు బిస్కెట్లు తీసుకుని వస్తుండగా తాము దోపిడికి పాల్పడినట్లు పేర్కొన్నాడు. సేటు దగ్గర డ్రైవర్‌గా పని చేసే ముక్రమ్ సేటు వస్తున్న విషయంను జమిల్ అనే వ్యక్తికి ఇవ్వడం జరిగిందని, జమిల్ తనకు పరిచయం వుండటంతో ఇద్దరు కలిసి ఈ దోపిడికి పక్కాగా స్కెచ్ వేయడం జరిగిందన్నాడు. తాను తమిళనాడు రాష్ట్రం పేర్నంబట్టుకు చెందిన మరో 12 మందితో కలిసి దీపక్‌కుమార్ వెళ్తున్న మార్గంను గుర్తించి, దారి దోపిడికి పాల్పడి బంగారు బిస్కెట్లను దోచుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడించాడు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుండి 3.5 కిలోల బంగారు బిస్కెట్లను, ఒక ఇన్నోవా వాహనంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ దారి దోపిడికి సహకారం అందించిన మరో 9 మంది నిందితులను సైతం త్వరలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. దారి దోపిడి కేసును రెండు రోజుల్లో ఛేధించిన వి.కోట పోలీసులను, విచారణలో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ మణికంఠ చందోలు ప్రత్యేకంగా అభినందించి సర్టిఫికేట్లను అందజేశారు. ఈవిలేకరుల సమావేశంలో పలమనేరు డిఎస్పీ డేగల ప్రభాకర్, వి.కోట ఇన్స్‌పెక్టర్ సోమశేఖర్‌రెడ్డి, గంగవరం రూరల్ ఇన్స్‌పెక్టర్ మురళీమోహన్, బైరెడ్డిపల్లి ఎస్ఐ పరశురాముడు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ భాస్కర్, క్రైమ్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఉమామహేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 07-04-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల దశమి రా. 8.04
పుష్యమి ఉ. 6.25
వర్జ్యం రా. 8.01-9.43
దు.ము. 12.35-1.25, 2) ము. 3.04-3.54
శుభసమయం : ఉ. 9.10-9.40
రాహుకాలం - ఉ. 7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**వృషభం :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** ఋణబాధలు ఎదురై చికాకులు పెట్టిన ముందుకు సాగుతారు. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**కర్కాటకం :** ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వస్తులాభం.

**సింహం:** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. బంధువుల నుండి శుభవార్తలు అందు కుంటారు.

**కన్య :** ఉద్యోగయత్నాలలో పురోగతి సాధిస్తారు. ఋణ వత్తిడుల నుండి బయటపడతారు. వస్తుసేకరణ.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**వృశ్చికం:** ఋణయత్నాలు సాగిస్తారు. దూరప్రయాణాలలో తొందరపాటు వద్దు. సోదరుల కలయిక.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఋణవత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**మకరం:** ఉద్యోగాలలో మార్పులు వుంటాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం, వస్తువులు, వస్త్రాలు కొనుగోలు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**మీనం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సొంతమైదానంలో సన్‌రైజర్స్ చిత్తుగా ఓటమి

## ఏడు వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్ గెలుపు

**హైదరాబాద్,ఏప్రిల్ 6:** ఐపిఎల్ 18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటతీరు ఏమాత్రం మారలేదు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అన్నింట్లోను ఘోరంగా విఫలం అయి వరుసగా నాలుగో సారి ఓటమి చవిచూసింది. ఉప్పల్‌స్టేడియంలోచెలరేగాల్సిందిపోయి ప్రత్యర్థికి మొత్తం మ్యాచ్ అప్పగించింది. ఏడు వికెట్లు తేడాతో గుజరాత్‌పై హైదరాబాద్ ఓటమి చవిచూసింది. గుజరాత్ పేసర్ సిరాజ్ 17 పరుగులిచ్చి 4 వికెట్లు తీయడంతో ఆరెంజ్ ఆర్మీ టాపార్డర్ కుప్పకూలింది. నితీశ్‌కుమార్‌రెడ్డి ఆ1, కెప్టెన్ కమిన్స్ 27నాటౌట్‌లు పోరాడి కొంతమేర స్కోరు అందించారు.153 పరుగుల ఛేదనలో 16కే రెండు వికెట్లు పడినా గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్‌గిల్ 61 నాటౌట్ గా నిలిచి కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకర్షించాడు. ఆల్‌రౌండర్ వాషింగ్టన్‌సుందర్(40) మెరుపు బ్యాటింగ్‌తో జట్టు విజయానికి బాటలువేసాడు. ఇంపాక్ట్‌ప్లేయర్ షశ్రీర్వానే రూథర్‌ఫర్డ్ 35 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఏడువికెట్ల తేడాతో గెలిచిన గుజరాత్ పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో నిలిచింది. ఇక ఐపిఎల్‌సీజన్‌లోసన్‌రైజర్స్ పరాజయాల పరంపర కొనసాగిస్తోంది. సొంతమైదానంలోనైనా గెలస్తుందనుకుంటే సాధ్యంకాలేదు. స్వల్ప లక్ష్యం కాపాడుకునే క్రమంలో సన్‌రైజర్స్ బౌలర్లు పవర్‌ప్లేలో అదరగొట్టారు. ఓపెనర్ సాయిసుదర్శన్ ఐదును ఔట్‌చేసిన షమీ తొలివికెట్ అందించాడు. ఆ కాసేపటికేజోస్‌బట్లర్‌ను కమిన్స్ డకౌట్‌గా పంపించాడు. అయితే 16 పరుగులకే రెండు వికెట్లుపడినా వాషింగ్టన్‌సుందర్23పరుగులుచేసాడు. ఇదిలా ఉంటే సన్‌రైజర్స్ బాట్యర్లు మళ్లీ నిరాశనే మిగల్చడంతో ఫ్యాన్స్ నిరసనప్రకటించారు. సన్‌రైజర్స్‌జట్టులో నితీష్‌కుమార్‌రెడ్డి క్లాసిన్ మినహా మిగిలిన బ్యాటర్లుఎవ్వరూ పెద్దగా రాణించలేదు. నిర్ణీత 20 ఓ వర్లలోనే 8 వికెట్లు నష్టపోయి 158 పరుగులు మాత్రమేచేసింది. ఓపెనర్లు అభిషేక్‌శర్మ 18, ట్రావిస్ హెడ్8లను సిరాజ్ ఔట్‌చేసాడు. మిడిలార్డర్‌లో ఇషాన్‌కిషన్ 17, ఎన్‌కెఆర్ 31, క్లాసిన్ 27, అనికేత్‌వర్మ 17, కమిందు మెండిస్ ఒకే ఒక్కపరుగుచేసి తక్కువ పరుగులకే ఆలౌట్ అయ్యారు.

# సంతకాలనయినా తమిళంలో చేయండి

>> దేశానికే గర్వకారణంగా నిలిచే మూడు వంతెనలు నిర్వహించింది. ముందయిలో సముద్రవంతెన, జమ్ముకాశ్మీర్‌లో చీనాబ్ వంతెన, పాంబన్ వంతెనలు అద్భుతమైనవని అన్నారు.ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన వంతెనను చీనాబ్‌నదిపై నిర్మించామని, దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెనను ముంబయిలోను, దక్షిణాదిలో రామేశ్వరం వద్ద వర్టికల్‌రైల్వే వంతెనను నిర్మించామన్నారు. భారత రత్న అబ్దుల్‌కలాం పుట్టిన గడ్డ రామేశ్వరం. టెక్నాలజీ, ఆధ్యాత్మికత కలగలిసిన పుణ్యభూమి అని మోడీ అన్నారు. గత పదేళ్లలో భారత ఆర్థికవ్యవస్థ ఎంతో పురోగతి సాధించిందన్నారు.

**పంబన్ వంతెనను జాతికి అంకితంచేసిన ప్రధానిమోడీ**

దేశంలోనే అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించిన పంబన్ వంతెనను ప్రధానిమోడీ ఆదివారం జాతికి అంకితంచేసారు. దేశంలో మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెనగా పంబన్ వంతెన నిలిచింది. సముద్రంలో 2.08 కిలోమీటర్ల పొడవు ఉండే ఈ వంతెన దిగువన ఓడల రాకపోకలకు వీలుగా కీలకమైన వర్టికల్ లిఫ్ట్ ఉంటుంది. తమిళనాడులోని రామనాథపురంజిల్లాలో రూ.535 కోట్లతో నిర్మించారు. 2019 మార్చి 1న ప్రధానిమోడీ శంకుస్థాపనచేసిన ప్రాజెక్టు 2020లో రైల్ వికాస్ నిగమ్‌సంస్థ పనులుచేపట్టి నాలుగేళ్లలోపూర్తిచేసింది. ఈక్రమంలోనే రామేశ్వరం తాంబరంప్రత్యేకరైలును ప్రధానిమోడీప్రారంభించారు. కొత్త వంతెనమీదుగా పరుగులుతీసింది. రైలులో విద్యార్థులు, ఇతర ప్రయాణీకులు సందడిచేసారు. అలాగే వంతెన కిందుగా ప్రయాణించిన కోస్ట్‌గార్డ్ నౌకకూ పచ్చజెండా ఊపారు. రైల్వేశాఖ మంత్రి అశ్వినివైష్ణవ్, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్‌రవి, తమిళనాడు ఆర్థికమంత్రి తంగం తెన్నరసు తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత ప్రధానిమోడీ 8300కోట్ల విలువైన హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపన, పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలుచేసారు. రామేశ్వరం ఆలయాన్ని సందర్శించి జ్యోతిర్లింగాలవద్దప్రత్యేక పూజలునిర్వహించారు.

# ట్రంప్ సుంకాల నుంచి రొయ్యలను మినహాయించాలి

>> కుంటే ఈక్వెడార్‌కు భారతదేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20 శాతం ఉంటుంది.అమెరికా విధించిన కొత్త సుంకం ఏప్రిల్ 5, 2025 నుండి అమల్లోకి వచ్చింది.దీని కారణంగా అమెరికా దేశానికి వెళ్లే అన్ని ఎగుమతులపైనా ఈ భారం పడుతోందిగతంలో వచ్చిన ఆర్డర్‌లకు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేయబడి, కోల్డ్ స్టోరేజ్‌లు, పోర్టులలో ఉన్నాయి. కొత్త నిబంధనల వల్ల ఈ ఉత్పత్తులపై సుంకాల భారం పడుతుంది యూరోపియన్ యూనియన్‌లో భారతీయ ఎగుమతిదారులు 50 శాతం తనిఖీ రేట్లు, 4 - 7 శాతం దిగుమతి సుంకంతో సహా నాన్‌టారిఫ్ అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. కానీ వియత్నాం వంటి దేశాలు నిగేతో వారి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కింద జీరోడ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియాత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్‌ను సమర్థవంతంగా ఆక్రమిస్తున్నాయి. వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాల మార్కెట్లు భారతదేశం నుండి సీ ఫుడ్‌ను కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. అయితే నేడు తుది ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్సుల కారణంగా ఆ దేశాలు కూడా మనకు ఇచ్చిన ఆర్డర్లను రద్దు చేస్తున్నాయి.ఏపిలో శీతల గిడ్డంగులు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంట ఎక్కడ ఉంచాలో కూడా తెలియని గందరగోళ పరిస్థితిలో రైతాంగం ఉంది.మరోవైపు ఇంకా పంట సిద్ధంగా ఉంది. 27 శాతం సుంకాల కారణంగా రైతుల నుండి పంట సేకరిచడం ఎగుమతిదారులు నిలిపివేశారు.ఈ పరిణామాలు రాష్ట్ర ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. ఈ పరిణామాలతో ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు....ఇలా అందరికీ సమస్యలు వచ్చాయి.ఈ కారణంగా అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరిపి అమెరికా సుంకాల నుంచి రొయ్యలను మినహాయింపు జాబితాలో చేర్చడానికి అవసరమైన చర్చలు జరపాలి అని కోరుతున్నాసకాలంలో మీరు దీనిపై జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించడం వల్ల ఆక్వాపై ఆధారపడి బతుకుతున్న లక్షలాది మంది జీవనోపాధిని కాపాడవచ్చు.

# బిజినెస్ జిల్లా నిర్మాణం

>> కుదిరింది.

ఇరవై చదరపు కిలోమీటర్ల సీడ్ డెవలప్‌మెంట్ ప్రాంతంలో దశలవారీగా అభివృద్ధి చేస్తామని సింగపూర్ కన్సార్టియం స్పష్టం చేసింది. 1691 ఎకరాల సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో పెట్టుబడులు ఆహ్వానించడంతో పాటు ఆర్థిక లావాదేవీల కేంద్రంగా మార్చేందుకు 20 ఏళ్ల సమయం పడుతుందని సింగపూర్ కన్సార్టియం అంచనా వేసింది 2019లో అధికారం మారడంతో అమరావతిలో ఈ ప్రణాళికలన్నీ మూలన పడ్డాయి. జగన్ అధికారంలోకి వస్తూనే ఈ అంకుర ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టును రద్దు చేశారు. 1691 ఎకరాల్లో స్టార్టప్ ఏరియా అభివృద్ధి కోసం అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సింగపూర్ కన్సార్షియం మూలధన పెట్టుబడిని కూడా వెనక్కి తీసుకునేలా చేశారు. స్విస్ ఛాలెంజ్ విధానంలో మాస్టర్ డెవలపర్‌గా సింగపూర్ కన్సార్షియం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనీయకుండా వైఎస్సార్సీ ప్రభుత్వం ధ్వంసం చేసింది.

అమరావతి డెవలప్‌మెంట్ పార్ట్‌నర్స్ వాహక సంస్థలో సింగపూర్ కన్సార్టియంకు 58 శాతం, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు 42 శాతం వాటా ఉంది. మూలధన వాటాగా సింగపూర్ కన్సార్షియం రూ.306 కోట్లు, ఎడిసి రూ.222 కోట్లు పెట్టాల్సి ఉంది. అయితే రెండు సంస్థలూ రూ.78 కోట్లు, రూ.52 కోట్ల చొప్పున మాత్రమే మూలధన పెట్టుబడిగా ఉమ్మడి ఖాతాలో జమ చేశాయి. గత ప్రభుత్వ హయాంలో ఈ ఒప్పందం రద్దు కావడంతో ఆయా సంస్థలు తమ మూలధన పెట్టుబడిని వెనక్కి తీసుకున్నాయి.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ స్టార్టప్ ఏరియా ప్రాజెక్టు ప్రాజెక్టులన్నీ మళ్లీ ఊపందుకున్నాయి. సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించేలా స్టార్టప్ ఏరియాను పునరుద్ధరించనున్నట్టు సమాచారం. సింగపూర్ కన్సార్షియంతో చేసుకున్న ఒప్పందాన్ని ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించే అవకాశాలున్నాయి. ఇప్పటికే సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌తో సింగపూర్ ప్రతినిధులు సంప్రదింపులు జరిపారు.

07-04Pg3exHMNWJQEK.qxdO/P:07-04Pg3exHMNWJQEK.qxd 1/1/02 7:11 AM Page 1



# వృద్ధిరేటులో దేశంలోనే నంబర్ 2 ఏపి

## - ఇది సమష్టి విజయమన్న చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వృద్ధి రేటులో సంచలనం సృష్టించింది. జాతీయ స్థాయిలో ఇతర రాష్ట్రాలను దాటి ముందుకు తీసుకునిదూసుకెళ్తోంది. 2024 -2025 సంవత్సరానికి కాన్ స్టెంట్ ప్రైసెస్‌లో 8.21 శాతం వృద్ధితో దేశంలో రెండో స్థానంలో నిలిచింది. 9.69 శాతం గ్రోత్ రేట్‌తో తమిళనాడు దేశంలో మొదటి స్థానంలో ఉందని సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ నివేదిక ఇచ్చింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఏపీ ఈజ్ రైజింగ్ అంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజల సమష్టి విజయమంటూ వ్యాఖ్యానించారు.

వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో కేవలం 6.19 శాతం గ్రోత్ రేట్ వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏడాది కాలంలో 2.02 శాతం పెరిగి 8.21 శాతానికి పెరిగిందని తెలిపారు. కరెంట్ ప్రైసెస్ విభాగంలో ఆంధ్రప్రదేశ్

గ్రోత్ రేట్ 12.02 శాతం ఉందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో రాష్ట్రం గాడినపడడంతోపాటు విశ్వాసం పెంచేలా వృద్ధి రేటు సాధించామని సీఎం హర్షం వ్యక్తం చేశారు.



వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, ఇంధన రంగం సహా పలురంగాల్లో తీసుకొచ్చిన పాలసీలతో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రోత్ రేట్ వృద్ధి రాష్ట్ర ప్రజల సమిష్టి విజయమంటూ అభినందనలు తెలిపారు. బంగారు భవిష్యత్ కోసం కలిసి ప్రయాణాన్ని కొనసాగిద్దాం అంటూ ఏపీ ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇక 2024-25 ఆర్థిక సంవత్సరానికి జీఎస్టీతో పాటు వ్యాట్ వసూళ్ళ, వృత్తిపన్ను కలిపి 51,297 కోట్ల రూపాయల రెవెన్యూ వచ్చిందని తెలిపారు.. గత ఏడాదితో పోలిస్తే జీఎస్టీ వసూళ్లలో క్రమేణా వృద్ధి నమోదు అవుతోందని తెలిపారు. 2025 మార్చి నెలకు రూ. 3,116 కోట్ల జీఎస్టీ వసూలు అయ్యిందని ఆయన తెలియచేశారు. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 8.35 శాతం మేర అదనంగా జీఎస్టీ ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి 31 తేదీ వరకూ రూ.33,660 కోట్ల జీఎస్టీ ఆదాయం వచ్చిందన్నారు. 2025 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.44,825 కోట్ల గ్రాస్ జీఎస్టీ వసూళ్ల అయినట్టు వివరించారు. గత ఏడాది ఇదే సమయానికి రూ.44,298 కోట్ల గ్రాస్ జీఎస్టీ వసూళ్ల వచ్చాయన్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాదిలో 1.19 శాతం మేర జీఎస్టీ వసూళ్ల పెరిగాయని వెల్లడించారు.

2024 అక్టోబర్ లో రూ.2820 కోట్లు, 2024 నవంబరులో రూ.2843 కోట్లు జీఎస్టీ ఆదాయం వచ్చిందని అలాగే డిసెంబర్ లో రూ.2524 కోట్లు, 2025 జనవరిలో రూ.2904 కోట్లు, ఫిబ్రవరిలో రూ.2937 కోట్ల జీఎస్టీ వసూలు అయినట్టు స్పష్టం చేశారు. 2025 మార్చిలో రూ.3116 కోట్ల జీఎస్టీ ఆదాయం వచ్చినట్టు తెలిపారు. పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ వసూళ్లలో 5 శాతం మేర స్వల్పంగా తగ్గుదల నమోదు అయ్యిందని, 2024 25 ఆర్థిక సంవత్సరానికి రూ.16,176 కోట్లు వచ్చాయన్నారు.

# పేదకుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకురావడమే లక్ష్యం

## - తిరుమలలో హోంమంత్రి అనిత

**తిరుమల,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ముందుచూపుతో విజన్ 2047,పి 4 విధానంతో పేద కుటుంబాలను బంగారుకుటుంబాలుగా అభివృద్ధిలోకి తీసుకురావడమే లక్ష్యమని రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపథంలో ముందుండాలని అమె ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో రాష్ట్రప్రజలు బాగుండాలని వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. శ్రీరామనవమిరోజు తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎంతో భాగ్యమని అన్నారు. రాష్ట్రప్రజలందరికీ శ్రీరామనవమి శోభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి ఆమె ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. హోంమంత్రి వెంట తిరుపతి జిల్లా ఎస్పీ ,టిటిడి ఇన్‌ఛార్జి సివిఎస్ఓ హర్షవర్ధనరాజు, తిరుమల ఏఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్ ఉన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ఇంద్రకీలాద్రిపై ఆదివారం శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ప్రధాన అర్చకులు లింగంబొట్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు శ్రీ సీతారాములను వధూవరులుగా ముస్తాబు చేసి కళావేదికపై సిద్ధం చేసిన ఆసనంపై వేంచేపు చేశారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం జరిపించారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

- నగరవ్యాప్తంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవం:

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా విజయవాడ నగరవ్యాప్తంగా పలు ఆలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. పూర్ణానందంపేట శ్రీ దాసాంజనేయ కోదండ రామస్వామివార్ల ఆలయంలో అభిజిత్ లగ్నంలో అర్చకస్వాములు గోపీ కృష్ణమాచార్యులు, నారాయణ, బాబు ల నేతృత్వంలో కమనీయంగా కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

- నేడు పూర్ణాహుతి

దుర్గమ్మవారి ఆలయంలో ఉగాది పర్వదినాన ప్రారంభమైన వసంత నవరాత్రులకు సోమవారం పూర్ణాహుతి నిర్వస్తామని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు.

- నేడు శ్రీరామపట్టాభిషేకం:

దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు శ్రీ రాముల వారి పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తామన్నారు. పుష్పార్చన టికట్లు భక్తులు ఆన్‌లైన్లో, దేవస్థానం ఆర్జిత సేవా టికెట్ల కౌంటర్లో పొందవచ్చని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు.

- పుష్పార్చనలందుకుని అనుగ్రహిస్తున్న దుర్గమ్మవారు:



శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

యశోద, గరుడ గమన, తదితర కీర్తనలకనుగుణంగా పలు నృత్యరీతులతో శిషబృందం ఆహుతులను ఆకట్టుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.

- శాశ్వత అన్నదానంకు విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి కంకిపాడుకు చెందిన జి శ్రీరామ్ చరణ్ తేజ్ రు.1లక్షను విరాళంగా ఆదివారం ఆలయాధికారులకు అందించారు. దాతకు వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణోత్సవం

## రామనామ స్మరణతో హోరెత్తిన రామతీర్థం



**నెల్లిమర్ల,ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద ఆదివారంనాడు శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా దేవస్థానం వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వేదికపై వేలాది మంది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవాన్ని అర్చకులు ఖండవిల్లి సాయి రామాచార్యులు, కిరణ్‌కుమార్, పవన్‌కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు తదితర అర్చక బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. విశ్వ క్షేణపూజతో ప్రారంభించి తలంబ్రాలు వరకు సుమారు మూడున్నర గంటల పాటు అర్చకులు నిర్వహించిన కళ్యాణోత్సవాన్ని భక్తులు కనులార్పకుండా తిలకించి తరించారు. సుమారు 10.30 గంటల సమయంలో ప్రారంభమయిన కళ్యాణోత్సవం 1.15 గంటల వరకు కొనసాగింది. ప్రధానంగా జీలకర్ర బెల్లం, మంగళసూత్రధారణ, ముత్యాల తలంబ్రాలు చల్లుకునే ప్రక్రియలను చూసి భక్తులు ఆనంద పరవశులయ్యారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అర్చకులకు అందజేశారు. అలాగే ఎంఎల్‌సి బొత్స సత్యనారాయణ, ఝాన్సీలక్ష్మి దంపతులు పట్టువస్త్రాలను, ముత్యాలను వ్యక్తిగతంగా సమర్పించారు. అలాగే రాష్ట్ర సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి, శ్రవణ చైతన్య చిన్న స్వామి తదితరులు కూడా స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించారు. కళ్యాణోత్సవ ఘట్టాలను నంద్యాలకు చెందిన ప్రముఖ వేద పండితుడు డివి హయగ్రీవాచార్యులు అద్భుతంగా వివరించారు. కళ్యాణోత్సవానికి ముందు విజయనగరం అభినయ కళాక్షేత్రం చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి సుమారు 30 వేల మంది వరకు వచ్చారని అంచనా. వీరికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టెంట్ హౌస్ ఏర్పాట్లు చేశారు. టెంట్‌లో కుర్చీలు వేశారు. రామనామ స్మరణంతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ వేడుకలు దేవస్థానం ఇఒ వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగాయి. రామతీర్థంలో ఆదివారం జరిగిన శ్రీరామ నవమి వేడుకలతో పాటు సీతారాముల కళ్యాణోత్సవాలను తిలకించేందుకు ఆలయ ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజుతో పాటు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగర ం ఎంఎల్ఎ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఎంఎల్‌సి బొత్స సత్యనారాయణ, ఝాన్సీలక్ష్మి దంపతులు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) పాటు దేవాదాయ శాఖ మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ, నెల్లిమర్ల మాజీ ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, పార్టీ నాయకులు కొండపల్లి కొండలరావు, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, వైసిపి నాయకుడు అంబళ్ల శ్రీరాములునాయుడు హాజరయ్యారు. అలాగే దేవాదాయ శాఖ ఉత్తరాంధ్ర జిల్లాల డిప్యూటీ కమిషనర్ సుజాత, జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ శిరీష, విజయనగరం ఆర్‌డిఓ దాట్ల కీర్తి,, డిఎస్‌పి ఎం. శ్రీనివాసరావు, ఎంవీడీఓ రామకృష్ణరాజు, తహసీల్దార్ బి.సుదర్శనరావు, ఇఓపిఆర్‌డి శంకర్ జగన్నాథ్, నగర పంచాయితీ కమీషనర్ కె.అప్పలరాజు, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు తదితరులు పాల్గొన్నారు. రామతీర్థం సేవా పరిషత్ అధ్యక్షుడు వివిఎస్ఆర్ ప్రసాద్ (జ్యోతి ప్రసాద్), రామతీర్థం సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రేగాన గోవిందరావు, సుదర్శనం విజయ్‌కుమార్, ఆల్తి శ్రీనివాసరావు, ముంతా ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# పర్యాటక ప్రాజెక్టుల అధ్యయనానికి కమిటీ

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి వస్తున్న ప్రైవేటు పర్యాటక ప్రాజెక్టులను పరిశీలించి వాటి వల్ల ప్రయోజనం అంచనా వేయడం, వాటికి రాయితీలు ఇచ్చే అంశాల పరిశీలన కోసం రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ మేరకు పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజరు జైన్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పర్యాటక విధానాన్ని అనుసరించి వివిధ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు పలు ప్రైవేటు సంస్థలు ముందుకొస్తున్న నేపథ్యంలో వాటి వల్ల ప్రయోజనాలు అంచనా వేయడం కోసం, అదే విధంగా ఆయా ప్రాజెక్టులకు నూతన పాలసీ ప్రకారం రాయితీలు ఇచ్చే అంశాలను 9 మంది అధికారులతో కూడిన కమిటీ అంచనా వేస్తోంది. కమిటీకి ఛైర్మన్‌గా ఎపిటిఎ సిఇఒ వ్యవహరిస్తారు. సభ్యులుగా ఎపిటిడిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ ఇంజినీరు, ఎపిడిఎ చీఫ్ అకౌంట్స్ అధికారి, హెచ్ఒడి (ఐడిజి సెక్షన్), ఎపిటిడిసి జిఎం, ఎజిఎం, ఆర్థికశాఖ పిపిపి నిపుణులు, ఎపిటిఎ సిఇఒ నామినేట్ చేసిన ఒక అధికారి, డిప్యూటీ సిఇఒ, ఇడి (ఆపరేషన్స్) ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎంతగానో కృషి - బిజెపి ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎంతగానో కృషి చేస్తున్నారని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే సుజనా చౌదరి వ్యాఖ్యానించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. బీజేపీ జెండాను ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆవిష్కరించారు. ఈ వేడుకల కోసం భారీగా బీజేపీ కార్యకర్తలు, నాయకులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మీడియాతో మాట్లాడారు. 1980లో జనసంఘ్ నుంచి చాలా ఒడిదుడుకులను తట్టుకుని భారతీయ జనతా పార్టీ నిలబడిందని తెలిపారు. ప్రపంచంలో ఎక్కువ మంది కార్యకర్తలు కలిగిన పార్టీ బీజేపీ అని చెప్పారు. రెండు సీట్ల నుంచి ప్రారంభమై మూడు వందలకుపైగా సీట్లు కమలం పార్టీకి రావడం చాలా గొప్ప విశేషమని సుజనా చౌదరి అభివర్ణించారు. పదేళ్ల నుంచి భారతదేశం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చాలా కష్టపడుతున్నామని సుజనా చౌదరి తెలిపారు. దేశాన్ని నరేంద్ర మోదీ నాయకత్వంలో మరింత ముందుకు తీసుకెళ్తామని ఉద్ఘాటించారు. వాజ్ పాయ్, అద్వానీ లాంటి నేతల నుంచి నేడు నరేంద్రమోదీ, అమిత్ షా లాంటి సమర్థవంతమైన నాయకులు కలిగిన పార్టీ బీజేపీ అని చెప్పారు. నేడు దేశ వ్యాప్తంగా ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు జరగటం గొప్ప విషయమని తెలిపారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికి ఎమ్మెల్యే సుజనా చౌదరి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు- మాజీ సీఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీరామ నవమి పండుగ సందర్భంగా శ్రీ సీతారాముల దీవెనలతో రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని వైఎస్.జగన్ ఆకాంక్షిస్తూ .ఆదివారం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఒంటిమిట్ట, భద్రాద్రి ఆలయాలతో పాటు, రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇంటింటా శ్రీరామనవమి పర్వ దినాన్ని, రాములవారి కల్యాణాన్ని వేడుకగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ శ్రీ సీతారాముల అనుగ్రహం లభించాలని వైఎస్ జగన్ అభిలషించారు. సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు. రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదు. అబద్ధం ఆడలేదు. ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయం. ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులు తెలుగు ప్రజలందరిపై సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

# తిరుమల సమాచారం

## కోదండరామాలయంలో రామనవమి వేడుకలు



**తిరుమల,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం శ్రీరామనవమివేడుకలు ఘనంగా జరిపించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంలో మేల్కొలిపి అభిషేకాదులు, పూజలు చేశారు. ఉత్సవమూర్తులకు ఆలయంలో విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయంకు చేరుకున్నారు. భక్తులకు ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ అధికారులు, అర్చకులు సకల సౌకర్యాలు, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, మూలవిరాట్టు దర్శనం కల్పించారు. భక్తులకు వడపప్పు, పానకం టిటిడి అధికారులు పంపిణీ చేశారు. శ్రీరామనామంతో ఆలయం పులకించింది. సాయంత్రంస్వామివారు హనుమంతవాహనంపై మాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు.

## రామనవమిన శ్రీవారి దర్శనం ఆనందదాయకం

### - సుప్రీంకోర్టు సిజెఐ జస్టిస్ సంజీవ్‌ఖన్నా



**తిరుమల,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో పవిత్రమైన శ్రీరామనవమి పర్వదినాన కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ సంజీవ్‌ఖన్నా తెలిపారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం స్వామివారిని దర్శించుకోవడంతో మనసు సంతోషంగా ఉందని అన్నారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహాద్వారం వద్ద టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల ధ్వజస్తంభానికి మొక్కిన జస్టీస్ ఖన్నా దంపతులు అనంతరం సన్నిధిలో స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి శ్రీవారి తీర్థప్రసాదాలు, 2025 టిటిడి క్యాలండర్ బహుకరించారు.

## శ్రీవారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి : మంత్రి నాదెండ్ల



**తిరుమల,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రెండు రోజులు తిరుమల పర్యటనలో అమాంతం సామాన్యభక్తుడిలాగే గడిపారు. ఆదివారం ఉదయం కూడా ఆయన కుటుంబసభ్యులతో కలసి సాధారణంగానే ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీరామనవమిపర్వదినాన శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న సన్నిధిలో వేడుకగా శ్రీరామనవమి ఆస్థానం

**.తిరుమల,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోపల బంగారువాకిలిలో ఆదివారం రాత్రి ఆగమోక్తంగా శ్రీరామనవమి ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకున్న తరువాత సీతాలక్ష్మణ ఆంజనేయసమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లు ఆలయ మాఢవీధుల్లో ఊరేగారు. రాత్రి 9గంటలకు ఆలయంలోపలకు వేంచేసిన ఉత్సవర్లను ఆలయ అర్చకులు,వేదపండితులు బంగారువాకిలిలో కొలువుదీర్చి శాస్త్రోక్తంగా ఆస్థానం నిర్వహించారు. అనంతరం నైవేద్యం సమర్పించి వితరణ చేశారు. త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణ ఆధారాలతో శ్రీరామనవమి పర్వదినాన్ని ఆదివారం ఉదయం తిరుమల ఆలయంలో శాస్త్రోక్తంగా సీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం జరిపించారు. పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అభిషేకించారు. జీయరుస్వాములు ఈ వేదోక్తంలో తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను పఠించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి,అర్చకులు పాల్గొన్నారు. రామనవమి ఉత్సవాల్లో ఆదివారం సాయంత్రం ఉత్సవమూర్తులు హనుమంతవాహనంపై అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరాముడికి హనుమంతుడు అత్యంత విశ్వాసపాత్రుడు. ప్రియదాసభక్తుడైన ఆంజనేయుడిపై శ్రీరాముడుగా మలయప్ప ఊరేగి భక్తులను కటాక్షించారు. వాహనంముందు భక్తులు ఆదపమొక్కులవాడా....గోవిందా...తిరుమలవాసా గోవిందా నామస్మరణలతో తన్మయత్వం పొందారు. ఈ వాహనసేవలో టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి,అర్చకులు పాల్గొన్నారు.


**OFFICE OF THE DEPUTY COLLECTOR AND COMPETENT AUTHORITY (NSEL)**

3RD FLOOR, MPID BRANCH, Old Custom House, Mumbai 400 001

**NOTICE OF SALE**

Pursuant to the attachment by the Government of Maharashtra under the Maharashtra Protection of Interest of Depositors (in Financial Establishment) Act, 1999 (MPID Act) and the directions of the Hon'ble MPID Court the Competent Authority (hereinafter referred to as "CA") has engaged **Quikr Realty Pvt Ltd** (hereinafter referred to as "the Agency") which has been appointed by Government of Maharashtra to assist in the sale of the properties attached and made absolute through e-auction on **"as is where is and whatever there is basis".**

"CA" hereby invites bids from the intending bidders along with a bid deposit as mentioned in the table below as Earnest Money for each of the properties to be paid through NEFT/RTGS for sale of properties:

**Short description of the property:**

**Andhra Pradesh**

| S. No. | Location | Address | Area | EMD Deposit (in INR) | Last Date of submission of EMD | Date of Auction | Bid Increase Amount (In INR) | Reserve Price (in INR) |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Andhra Pradesh | Agricultural land at D no. 35/2, Marripalem, Unnava Village Panchayat, Prattipadu Sub Division, Guntur District, Andhra Pradesh – 522019 | 1.12 Acre | 4,35,000/- | 06th May 2025 up to 5:00pm | 08th May 2025, 11.00 am to 12.00 pm | 50,000/- | 43,50,000/- |

1.The interested bidders who require assistance may contact Quikr Realty Private Limited via e-mail ID: **auctions@quikrrealty.com** or contact no. **+91 9321575329.**

3.The sale shall be subject to the orders of MPID Court.

**Place: Mumbai**
**Date: 07th April 2025**

**Deputy Collector and Competent Authority (NSEL) Mumbai**

7 - 4pg6exHMNWJQE.qxd:7 - 4pg6exHMNWJQE.qxd 1/1/02 6:42 AM Page 1



# రాష్ట్రంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం నాడు ఘనంగా జరిగాయి. వేడుకల సందర్భంగా భక్తులు భారీగా ఆలయాలకు తరలి వచ్చారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. వేడుకల కోసం ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దారు. స్వాగత తోరణాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. సీతారాముల కల్యాణం కోసం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకువచ్చారు. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రోచ్చరణాల మధ్య ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణం జరిగింది. కృష్ణాజిల్లాలోని అపర భద్రాదిగా పేరుబడిన మోటూరులో శ్రీసీతారామ కల్యాణోత్సవాలు ఘనంగా జరిగాయి. గుడివాడ, మచిలీపట్టణం, గన్నవరం, తాడిగడప, కానూరుల్లోని శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి, విజయవాడలో దాదాపు ప్రతి డివిజన్‌లో ఉన్న రామాలయాల్లో, వైష్ణవాలయాల్లో నవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సత్యనారాయణపురం,, భావాజీపేట, కొత్తగుళ్ళు ప్రాంతంలో నవవి ఉత్సవాలు సాగాయి. ఒన్‌టౌన్(పాతబస్తీ)లో వీధి, వీధికి చలువ పందిళ్ళల్లో శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో కల్యాణ ఉత్సవాలు జరిగాయి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్వగ్రామమైన చౌటపాళెంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు జరిగాయి. రామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. వెంకయ్యనాయుడికి వేద బ్రాహ్మణులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం బ్రాహ్మణుల ఆశీస్సులను వెంకయ్యనాయుడు తీసుకున్నారు. కల్యాణం చూడటానికి భక్తులు భారీగా తరలి వచ్చారు.

కడపజిల్లా ఒంటిమిట్ట రామాలయంలో నవవి ఉత్సవాలు ఆరంభమయ్యాయి. శ్రీరామనవమి సందర్భంగా కీలకఘట్టమైన ధ్వజారోహణకార్య క్రమం ఈరోజు ఉదయం 9 గంటలకు జరిగింది. ఈనెల 15 వరకు ఒంటిమిట్టలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 11న సీతారాముల వారి కల్యాణోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. శ్రీరామనవమి రోజున కల్యాణంలేని ఏకైక ఆలయం ఒంటిమిట్ట కోదండ రామ స్వామి ఆలయమే. కాగా దేశవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో శోభాయాత్రకు పోలీసులు ఆంక్షలతో కూడిన అనుమతి ఇచ్చారు. శోభాయాత్రలో డీజేలు, డ్రోన్స్‌పై నిషేధం విధించా ప్రఖ్యాత పుణ్యక్షేత్రం రామతీర్థంలో శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరఫున విస్తృత ఏర్పాట్లు చేశారు. అభిజిత్ లగ్నమున స్వామి వారి కల్యాణం జరగనుంది. కల్యాణానికి భారీ ఏర్పాట్లు చేపట్టారు. సీతారామలక్ష్మణులను దర్శించుకోడానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. రామతీర్థం సీతారామస్వామిని ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు. ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతి దర్శించుకున్నారు. సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిసి అప్పలనాయుడు పట్టు వస్త్రాలు సమర్పించారు. అన్నవరం సత్యదేవుని సన్నిధిలో ఘనంగా సీతారాములు వారి కల్యాణ మహోత్సవం జరిగింది. శ్రీరాముని కల్యాణంలో పెళ్లి పెద్దలుగా సత్యనారాయణ స్వామి సత్యవతి అనంతలక్ష్మి అమ్మవారు కొలువు దీరారు. విశేష పూజలతో కల్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు, వేద పండితులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. నరసింహ నగర్‌లోని కోదండరామ స్వామి ఆలయంలో సీతారామ లక్ష్మణులు విగ్రహాలకు ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం మహోత్సవం చేస్తున్నారు. అధిక సంఖ్యలో భక్తులు కల్యాణంలో పాల్గొన్నారు. రామనామ స్మరణతో ఆలయాలు మార్మోగుతున్నాయి. ఏలూరులో సాహిత్య మండలి ఆధ్వర్యంలో శ్రీరామనవమి కల్యాణ మహోత్సవం వైభవంగా జరుగుతోంది. శ్రీరామనవమి వేడుకల్లో భక్తులు భారీగా పాల్గొన్నారు. భక్తుల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సీతారాముల దర్శనం కోసం క్యూలైన్లలో భారీగా భక్తులు వేచి ఉన్నారు. శ్రీరామ నవమిని పురస్కరించుకుని గుంటూరు బృందావనం గార్డెన్స్ నుంచి ఆరు అగ్రహారం నందు శ్రీరామ నామ క్షేత్రం వరకు శోభాయాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ యాత్రలో స్థానిక మహమ్మద్ నజీర్ అహ్మద్, గుంటూరు నగర ప్రజలు,

మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఎక్కడికి అక్కడ మజ్జిగ వాటర్ ఏర్పాటు చేశారు... బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద ప్రారంభమై పురవీధుల్లో ఊరేగించు కుంటు శోభయాత్ర బ్రాడీపేట, అరండల్ పేట, శంకర్ విలాస్, నాజ్ సెంటర్, జిన్నాటవర్, ఎన్టీఆర్ బస్టాండ్, లాలాపేట వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం మీదగా రామనామ క్షేత్రం వరకు శోభాయాత్రను కొనసాగించారు. ర్యాలీలో వస్తున్న వారికి మహమ్మద్ నజీర్ అహ్మద్, స్వయంగా మజ్జిగ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు... ఈ కార్యక్రమంలో శ్రీరామచంద్రుడు, ఆంజనేయస్వామి జెండాలను చేతపట్టుకొని జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు.

# రైతులు దేశానికి వరం.. రైతు కష్టిస్తేనే అందరికీ ఆహారం..

ఏప్రిల్ 6 ప్రభాత వాభ్తారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో గొప్పవి.. ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయి. ఇలాంటి ఘనమైన సంస్కృతి, సంప్రదాయాలను మన రైతులు ఆదరించి... ఆచరించడం పండుగ రోజు పొట్టేళ్ల పోటీలు, ఎడ్ల పోటీలు, ఎడ్ల బండ్ల ఫోటోలు లాంటి కార్యక్రమాలు నిర్వహించి వేడుకలు చేసుకోవడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని రాష్ట్ర వెనుకబడిన సంక్షేమ శాఖ, జౌళి, చేనేత శాఖ మంత్రి సవిత అన్నారు. ఆమె ఆదివారం జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యధావిధిగా గత ప్రభుత్వ వైఫల్యాలను గుర్తుచేశారు. గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచిందని, మోటార్లకు మీటర్లు అమర్చారని, బస్సు ఛార్జీలు పెంచారని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాక, రాష్ట్రం వేగంగా అభివృద్ధి బాట పట్టిందన్నారు.. ఇచ్చిన మాటకు కట్టుబడి వృద్ధుల, వితంతువుల పింఛన్ నెలకు రూ.4 వేలకు పెంచామని, తల్లికి వందనం పథకం త్వరలో అమలు అవుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. అభివృద్ధిలో భాగంగా పేద లు ధనికులుగా మారడానికి పి 4 పథకాన్ని అమలు లోకి తెచ్చారని అన్నారు. ఈ పథకాలలో దత్తత విధానంలో ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని భరోసా ఇచ్చారు. మాపై నమ్మకంతో ఓట్లు వేసి అధికారం ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని అన్నారు. ఏది ఏమైనా సుస్థిర అభివృద్ధిలో ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలని మంత్రి పిలుపునిచ్చారు. శ్రీరామనవమి పండుగల పురస్కరించుకొని ప్రతి ఏడాది నిర్వహించే ఎడ్లబండ్ల పోటీల్లో భాగంగా ఆదివారం జరిగిన పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు కర్ణాటక ప్రాంత 63 మంది రైతులు సైతం ఈ పోటీల్లో పాల్గొన్నారు. వేడుకలకు హాజరైన నేపథ్యంలో మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజేతలు వీళ్లే.... వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పోటీదారుల్లో మొదటి బహుమతి గోరంట్ల మండలం ఖాజాపురం గ్రామానికి చెందిన రైతు కుళ్లాయప్ప దక్కించుకోగా లక్ష ప్రోత్సాహక బహుమతి అందజేశారు.. అలాగే రెండవ



బహుమతి ని బుల్లెట్ షావుకారి అనే రైతు దక్కించుకోగా అతనికి రూ, 70 వేలు, మూడో బహుమతిని ఆంధ్ర కడంబ అనే రైతు దక్కించుకోగా అతనికి రూ, 50 వేలు, నాలుగవ బహుమతిగా రూ, 40 వేల ప్రోత్సాహక బహుమతులను మంత్రి సవితమ్మ, ఆలయ చైర్మన్ మరియు కార్యక్రమాల నిర్వాహకులు శంకర్ లాల్ నాయక్ ల చేతులు మీదుగా విజేతలకు అందజేశారు.

## వాడవాడలా శ్రీరాముని కల్యాణం

**విజయవాడ, ఏప్రిల్ 6:** ఎండలు మండుతుండగా హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చలువ పందిళ్ళతో పాటు మంచినీటి సదుపాయం, గాలివీచే లా ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చే దారిలో చక్కటి ఏర్పాట్లు చేశారు. కళ్యాణ వేదికను చక్కగా అలంకరించారు. సంద్రాయాల్ని ఉట్టిపడేటట్లు రూపకల్పన చేశారు. వేద పండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ప్రత్యేక వ్యాఖ్యాత సీతారాముల కళ్యాణానికి సంబంధించి భక్తులకు



వివరిస్తుండగా భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. సంప్రదాయ పద్దతిలో వివాహాల తంతును నేటి తరం కూడా చూశారు. మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ మధ్యాహ్నం 12గంటల సమయంలో అభిజిత్ ముహూర్తంలో స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య నూతనవధూవరులుగా ఉన్న సీతారాములపై ముత్యాలతలంబ్రాలు పోస్తూ వేడుకగా నిర్వహించారు. రెండేళ్ల తరువాత భక్తుల భాగస్వామ్యంతంతో నిర్వహించిన ఉత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. కళ్యాణ వేదికపై ఇఓ డి.బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులు ఆశీనులు కాగా సంప్రదాయబద్ధంగా జరిగిన వివాహానికి విశేషంగా భక్తులుహాజరయ్యారు. అనంతరం స్వామి అమ్మవార్ల తలంబ్రాలు, తీర్థ ప్రసాదాలు భక్తులకు వితరణ గావించారు. ఈ సందర్భంగా ఇఓ టి.బాపిరెడ్డి మాట్లాడుతూ అనుబంధ ఆలయాల్లో జరిగే ఉత్సవాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కళ్యాణోత్సవానికి విచ్చేసిన భక్తులకు పసుపుకుంకుమ, పసుపుదారాలను అందించడంతో పాటు తీర్థప్రసాదాలను అందించారు. శ్రీకాళహస్తి అభివీద్ధి చెందుతున్న ప్రాంతం అని ఇక్కడ ఆలయం పరిపాలనతో ముడిపడి ఉందన్నారు. పట్టణం అభివృద్ధి ఓ వైపు కాగా ఆలయం స్పందన ఎంతో ఉండాల్సి ఉందన్నారు. ప్రతి ఉత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమాల్లో బిజెపి ఎంఎల్‌సి జాతీయ కార్యవర్గ సభ్యులు సోమువీర్రాజు, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ కోలా ఆనంద్‌కుమార్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట, చంద్ర కోటలు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల మాటకు విలువనిచ్చిన పాలనతో ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను తెలియజేసాడు శ్రీ రామచంద్రుడని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. పాలకుడు ఎప్పుడూ ప్రజలకు ఆదర్శనీయుడుగా ఉండాలని తన పాలన ద్వారా తెలియజేసిన సుగుణాభిరాముని చరిత్రను ఈ సందర్భంగా మననం చేసుకుందామని పిలుపునిచ్చారు. వాడవాడలా జరిగే నవమి వేడుకలు గ్రామాల్లో కొత్త శోభను ఆవిష్కరించాలని కోరుకుంటునన్నారు. ఆ సీతారాముల దయతో ఇంటిల్లిపాది ఆనంద ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

## హాథీరాంజీమఠంలో రామనవమిపూజలు



**తిరుమల,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామితో పాచికలు ఆడిన హాథీరాంబావాజీ మఠంలో ఆదివారం ఉదయం శ్రీరామనవమి వేడుకలు విశేషంగా జరిగాయి. మఠం మహంతు ఓంప్రకాశ్‌దాస్, కృష్ణదాస్‌లు మఠంలోని సీతాలక్ష్మణ ఆంజనేయ శ్రీరామచంద్రమూర్తి విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించి ప్రసాద వితరణ గావించారు. భక్తులు భజనలతో జైశ్రీరామ్ నినాదంతో మఠం మార్మోగింది.

## సీమ మీదుగా చర్లపల్లి-తిరుపతి మధ్య బై వీక్లీ ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 6,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ చర్లపల్లి-తిరుపతిల మధ్య ప్రత్యేకంగా బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07017ప్రత్యేక బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6నుంచి మే 30వరకు ప్రతి శుక్ర, ఆదివారాల్లో రాత్రి 9.15గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి శని, సోమవారాల్లో ఉదయం 10.10గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07018ప్రత్యేక బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7నుంచి మే 31వరకు ప్రతి శని, సోమవారాల్లో సాయంత్రం 4.40గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి ఆది, మంగళవారాల్లో ఉదయం 7.10గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో మల్కాజిగిరి, కాచిగూడ, ఉందానగర్, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి, గద్వాల, కర్నూలు సిటీ, డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, ఒంటిమిట్ట, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి.

## ఎపిలో మే నెలలో ఉపాధ్యాయుల బదిలీలు

**విజయవాడ ఏప్రిల్ 06 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఉపాధ్యాయులకు వచ్చే మే నెలలో బదిలీలు చేపట్టేందుకు పాఠశాల విద్యాశాఖ చర్యలు ప్రారంభించింది వారి బదిలీలకు సంబంధించి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకొచ్చింది. మొదటిసారి ఈ చట్ట ప్రకారం బదిలీలు చేయబోతున్నారు. జీఓ-117 ను రద్దు చేసి, ప్రత్యామ్నాయంగా తీసుకునే చర్యలపై ఇప్పటికే క్షేత్రస్థాయిలో అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈసారి ఆదర్శ ప్రాథమిక పాఠశాలల విధానం తీసుకురాబోతున్నారు. అందుకు అనుగుణంగా ఉపాధ్యాయుడల సర్దుబాటు చేపట్టనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1-5 తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయుల చొప్పున కేటాయిస్తూ ఈ విధానాన్ని తీసుకొస్తున్నారు. ఇప్పటివరకు ఈ ప్రక్రియ 95% పూర్తయింది. 430 బడులకు సంబంధించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. 7500 పైగా ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటయ్యే అవకాశం కనిపిస్తోంది. వార్డు గ్రామ పంచాయతీకో బడి ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రక్రియ మొత్తం ఈ నెల 30 నాటికి ముగిసే అవకాశం ఉంది. ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలను ఈ నెల 20 నాటికి పూర్తి చేయనున్నారు. ఇప్పటికే పలుమార్లు వాటిని విడుదల చేసి, అభ్యంతరాలు స్వీకరించారు. మరోసారి సరిచూసుకొని, తుది జాబితాలను విడుదల చేస్తారు. మరోపక్క ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు , ఉపాధ్యాయ పోస్టుల హేతబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఆదర్శ పాఠశాలలకు పోస్టుల సర్దుబాటు విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమయ్యే బడులకు పోస్టులను మార్పు చేస్తారు. దీనికి ఆర్థిక శాఖ అనుమతి తీసుకున్న అనంతరం పాఠశాలల్లో పోస్టులపై స్పష్టత వస్తుంది. దీనిప్రకారం బదిలీలు చేపడతారు.

## కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం - హాజరైన భక్తజనం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పట్టాబి రామమందిరంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం 'సీతారాముల కళ్యాణం' అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏర్పాట్లును స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో మూడు రోజుల పాటు ఇఓ డి.బాపిరెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. ఆలయానికి అనుబంధంగా నెహ్రూవీధిలోని పట్టాబిరామాలయ ఆలయ ఆవరణలో చక్కగా చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు. విశేషంగా ప్రచారం నిర్వహించారు. ఇఓ టి.బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులచే సంకల్పం నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

## రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ.ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీరామనవమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలకు సకల శుభాలు కలగాలని, ధర్మ మార్గంలో నడవగల ఆత్మబలం లభించాలని ప్రార్థించారు. పవిత్ర శ్రీరామ నామాన్ని నిత్యం జపిస్తూ జీవితాన్ని ధర్మ మార్గంలో నడిపించుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ శ్రీరాముడి బాటలో నడవాలని సూచించారు. రాముడు చూపించిన ధర్మ మార్గాన్ని అనుసరిస్తే అందరి జీవితాల్లో శాంతి, ఆనందం, విజయాలు వెల్లివిరుస్తాయని పేర్కొన్నారు. శ్రీరామచంద్రుడు తన భక్తులకు ఎల్లప్పుడు రక్షణ కల్పిస్తాడని, ఆయన ఆశీస్సులతో ప్రజలు జీవితాంతం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ భగవంతుడిని కోరుకున్నారు.

## పంట పొలాల్లో భారీగా భాస్వరం

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** తెలంగాణలో వ్యవసాయ పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకం ఏటా భారీగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పైర్లు పచ్చగా, ఏపుగా పెరిగి అధిక దిగుబడులు సాధించాలన్న ఉద్దేశ్యంతో రైతులు అధిక శాతం విష రసాయనాలను విచ్చలవిడిగా వాడుతున్నారు. దీంతో పంట పొలాల్లో భాస్వరం నిల్వలు భారీగా పేరుకుపోయినట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణలో ప్రతీ ఏటా వానాకాలం, యాసంగి వ్యవసాయ సీజన్లలో ఒక్క యూరియానే 20 లక్షల టన్నులకు పైగా వినియోగిస్తున్నారని అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రసాయనిక ఎరువులు, క్రిమి సంహారిక పురుగు మందుల వినియోగం అధికంగా ఉంది. రాష్ట్రంలో మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడుతున్నట్లు ఒక అధ్యయనంలో వెల్లడైంది. కొన్ని జిల్లాల్లో భాస్వరం, నత్రజని, పొటాష్ ఎక్కువగా ఉన్నా మళ్లీ రసాయనిక ఎరువులు వినియోగిస్తున్నారు. ఏడేళ్ల కాలంలో తెలంగాణలో ఏకంగా 38 శాతం డై అమ్మోనియం ఫాస్ఫేట్ వినియోగం పెరిగింది. ప్రధాన వాణిజ్య పంట పత్తితో సహా పసుపు, వేరుశెనగ తదితర పంటలు, కూరగాయలు, పండ్ల తోటలు అధికంగా సాగు చేసే ప్రాంతాల్లో భూసార పరీక్షలు నిర్వహిస్తే అందులో అవసరానికి మించి భాస్వరం ఉన్నట్లు తేలింది. అయినా రాష్ట్రంలో వానాకాలం, యాసంగి సీజన్లలో ప్రతీ ఏటా 5 లక్షల టన్నులకు పైగా డై అమ్మోనియం ఫాస్ఫేట్‌ను పొలాల్లో చల్లుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో సాగునీరు, నేల మాత్రమే కాకుండా పర్యావరణంలోకి సైతం కాలుష్యం విడుదలై పలు సమస్యలు ఉత్పత్తన్నమవుతున్నాయని అధికారులు గుర్తించారు.

## బడ్జెట్ మార్గదర్శకాలు విడుదల చేసిన ఎపిఆర్థిక శాఖ

**విజయవాడ ఏప్రిల్ 06 ప్రభాతవార్త ప్రతినిధి:** కొత్త ఆర్థిక సంవత్సరం 2025-26 బడ్జెట్ మార్గదర్శకాలు విడుదలయ్యాయి. ప్రతి హెడ్ ఆఫ్ ఎకౌంట్ కింద నాలుగు త్రైమాసికాల్లో విడుదల చేసే నిధులు మొత్తం బడ్జెట్ కేటాయింపులకు మించి ఉండకూడదు. తొలి త్రైమాసికంలో మొత్తం కేటాయింపుల్లో 35% మించ బడ్జెట్ నిధులు విడుదల చేయకూడదు. రెండో త్రైమాసికం పూర్తయ్యేసరికి 55% మించి బడ్జెట్ నిధులు విడుదల చేయకూడదు. మూడో త్రైమాసికం పూర్తయ్యేసరికి 75% మించి నిధులు విడుదల చేసేలా బడ్జెట్ విడుదల ఉత్తర్వులు ఇవ్వకూడదు. ఒక వేళ ఈ పరిమితిని దాటాల్సి వస్తే ఆర్థికశాఖ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఆయా ప్రభుత్వశాఖ నుంచి స్పష్టమైన ప్రతిపాదనలు పని ప్రణాళికతో కూడిన సమగ్ర వివరాలు సమర్పించిన తర్వాత మాత్రమే ఉత్తర్వులు ఇస్తారు. ఈ మేరకు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్ శనివారం రాత్రి ఉత్తర్వులు ఇచ్చారు.

### ఏపిలో దళిత క్రైస్తవులకు రక్షణ కరువు

విజయవాడ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో దళిత క్రైస్తవులకు రక్షణ లేకుండా పోయిందని డిబిసి జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ అన్నారు. పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందారని, యాక్సిడెంట్ కాదంటూ వ్యాఖ్యానించారు. ఎన్డీయే పాలనలో ఆర్టికల్ 21 హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు ఈ కేసును సుమోటో గా స్వీకరించి విచారణ చేసి న్యాయం చేయాలన్నారు. దళిత జాతుల రక్షణకు తమ గళం పెద్ద ఎత్తున వినిపించకుంటే బానిసత్వం తప్పదని హెచ్చరించారు.

## వక్ఫ్ పేరుతో జరిగిన మోసాలకు చెక్ బిల్లు ఆమోదం దేశ చరిత్రలో కీలక ఘట్టం జెపిసి సభ్యురాలు, ఎంపి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** వక్ఫ్ పేరుతో జరిగిన మోసాలకు ఈ చట్టంతో చెక్ పడిందని, దేశ చరిత్రలో మరో కీలక ఘట్టం, కీలక అధ్యాయం లిఖితమైందని, వక్ఫ్ సవరణ బిల్లుకు శ్రీరామ నవమి రోజునే చట్టబద్దత కల్పించడం శుభతరుణం అని వక్ఫ్ సవర్ణ బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలు, ఎంపీ డీకే అరుణ అన్నారు. మహబూబ్‌నగర్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. దేశంలోని వేలాది మంది వక్ఫ్ బాధితులకు న్యాయం జరగబోతోందని, దేశంలో వక్ఫ్ పేరుతో లిటిగేషన్ లో ఉన్న వేల ఎకరాల భూములుకు రిలీఫ్ రాబోతోందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింల ఆస్తులు, మసీదులు, కబరస్తాన్‌లు తీసుకుంటారు, గుంజుకురాని జరిగిన ప్రచారం అవాస్తవం అని, ఇలాంటివేమీ లేవని ఇప్పటికైనా ముస్లిం సోదరులు, ప్రజలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. అందరికీ న్యాయం చేసేందుకే.. వక్ఫ్ బోర్డు ఏర్పాటు ఉద్దేశ్యం ఇన్నాళ్ల నెరవేరలేదని, ఇకపై అసలైన ముస్లిం మహిళలు, వితంతువులకు న్యాయం జరగనుందన్నారు. వక్ఫ్ పేరుతో ఇన్నాళ్లు కొందరు చేసిన అక్ర మాలకు చెక్ పడిందని, ఈ బిల్లు చట్టరూపం దాల్చిన సందర్భంగా దేశ ప్రజలందరికీ ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును పార్లమెంట్ ఆమోదం తర్వాత ఇవాళ దేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదం తెలపడం హర్షనీయం, అభినందనీయమన్నారు. వక్ఫ్ బిల్లుకు చట్టం రూపం ఇస్తూ ఉత్తర్వు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వక్ఫ్ బిల్లు చట్టం రూపంలో తీసుకురావడంలో ప్రత్యేక కృషి చేసిన ప్రధాని నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్‌షా, మైనారిటీ శాఖ మంత్రి కిరన్ రిజిజుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు.

## శ్రీరాముడు, సీతాదేవి సమాజానికి మార్గదర్శకులు: కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఏప్రిల్ 6:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు, సీతాదేవి సమాజానికి మార్గదర్శకులుగా నిలిచారన్నారు. తెలంగాణ ప్రజలకు శ్రీరాముడి ఆశీస్సులు ఉండాలని, శాంతి, సంతోషాలు, సామరస్యాలు, సౌభాగ్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. శ్రీరాముడి త్యాగాలను కొనియాడారు. శ్రీరాముడు ఎంతో పవిత్రమైన జీవితాన్ని గడిపారని, భారతీయ కుటుంబ వ్యవస్థకు మూలస్తంభాలుగా నిలిచారని తెలిపారు. వైవాహిక విలువలను నిలబెట్టడంలో, సమాజ శ్రేయస్సు కోసం త్యాగం చేయడంలో ఈ జంటను ఆదర్శప్రాయమన్నారు.

# బిసి రిజర్వేషన్ చట్టబద్ధత కోసం ప్రధాని మోడీతో ఒప్పించాలి

### నోటికి వచ్చినట్లు మాట్లాడకు.. ఖబడ్దార్! బండి సంజయ్
### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఘాటు స్పందన

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** కేంద్రమంత్రి బండి సంజయ్‌కి దమ్ముంటే బిసి 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో చేర్చేలా చట్టబద్ధత కోసం ప్రధానిని ఒప్పించాలి, ఆయనకు దమ్ముందా అని పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బిజెపి నేతలు బిసి నేతల ధర్నాకు మొహం చాటేశారని కేంద్రమంత్రి సంజయ్‌కు టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఘాటు కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఢిల్లీ పెద్దలకు గులాంగిరి చేసిన పనులు మర్చిపోయావా బండి సంజయ్ అని ఎద్దేవా చేశారు. నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని, బండి సంజయ్ ఖబర్దార్ అని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ ఏదైనా సమష్టి నిర్ణయాలు ఉంటాయని ఆయన వివరించారు.

అసెంబ్లీ పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల వలె స్థానిక



సంస్థలు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం చేసుకొన్నాయని ఆరోపించారు. ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేకనే రహస్య మిత్రులు బిఆర్ఎస్ తో చీకటి ఒప్పందం చేసుకున్నారని అన్నారు.

బండి సంజయ్‌లో రోజురోజుకు అభద్రత భావం పెరిగిపోతుందని అన్నారు. బండి సంజయ్ మోడీ, అమిత్ షా అనుమతి లేకుండా కనీసం టిఫిన్ కూడా చెయ్యడని అపహాస్యం చేశారు. సొంత పార్టీ కార్యకర్తలే బండి సంజయ్ వైఖరిపై గుర్రుగా ఉన్నారని చెప్పారు. అధ్యక్ష పదవి రాదని తెలిసి బండి సంజయ్ ఆగమాగం అయితుండని విమర్శించారు.

గుర్తింపు కోసమే తాను కేంద్రమంత్రిని అని మర్చిపోయి దిగజారి బండి సంజయ్ మాట్లాడుతుండని అన్నారు. బీజేపీలో ఉనికి కోసం బండి సంజయ్ ఆరాటపడుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి బండి సంజయ్‌కి కనిపించకపోవడం విడ్డూరం అని ఆవేదన చెందారు. సుదీర్ఘ కాలం అయినా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నియామకం చేసుకోలేని బిజెపి కాంగ్రెస్ హై కమాండ్ గురించి మాట్లాడే హక్కే లేదని అన్నారు. తెలంగాణపై రేవంత్‌రెడ్డి పూర్తి పట్టు సాధించి బట్టే రిజర్వేషన్లు, వర్గీకరణ బిల్లులకు ఆమోదం లభిం చిందని అన్నారు. అవగాహన లేకుండా బండి మాటాడుతున్నారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అంశం ఉన్నత న్యాయ స్థాన పరిదిలో ఉంది. ప్రభుత్వం కమిట్ వేసింది. రాజకీయ అవసరాల కోసం బండి సంజయ్ మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. మైనార్టీ హక్కుల కోసం నిలబడి కాంగ్రెస్ వక్ఫ్ బోర్డు బిల్లు పై నిర్ణయం తీసుకుంది. కార్పొరేట్ సంస్థలను నయన భయానా బెదిరించి నిధులు రాబట్టుకున్న బీజేపీ నంబర్ వన్ గా నిలిచిందని స్తోత్కర్షలు చెప్పుకొన్నారు. సన్న బియ్యం బిజెపి ఇస్తుంటే దేశం మొత్తం ఇవ్వచ్చు కదా అని ఆయన ప్రశ్నించారు. సన్న బియ్యంతో తెలంగాణలో నిరుపేదలకు అసలైన పండుగను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని మహేష్‌కుమార్ అభివర్ణిం చారు దేశ చరిత్రలో నిలిచిపోయే కుల గణన, బిసి బిల్లు, ఎస్సీ వర్గీకరణ సన్నబియ్యాన్ని కాంగ్రెస్ హయంలో అమలు అయ్యాయని ఆయన అన్నారు.

## వైభవంగా సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం

### పాల్గొన్న జికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్

**దేవరకద్ర, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద ఆదివారం సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. కల్యాణోత్సవంలో రాష్ట్ర మేదరి సంఘం ప్రధాన కార్యదర్శి, జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ పాల్గొన్నారు.

కనీవినీ ఎరుగని రీతిలో ఆంజ నేయస్వామి టెంపుల్ ఆవరణలో ఆలయ అర్చకులు గ్రామస్తుల సహకారంతో కల్యాణఉత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశారు. సీతారాములకు నూతన వస్త్రాలతో కళ్యాణం జరిపించారు. ఎక్కడ చూసినా రామ రామ జపంతో ఆలయం పరిసరాలు మార్మోగాయి. అర్చకులు హోమముతో సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

7-4Pg5.qxd:7-4Pg5.qxd 1/1/02 5:46 AM Page 1



# ట్రంప్ నిర్ణయాలపై అమెరికాలో నిరసనలు



**వాషింగ్టన్, ఏప్రిల్ 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనాలోచిత నిర్ణయాలపై ఆ దేశంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాల కోత, ఆర్థిక వ్యవస్థపై పడుతున్న ప్రభావం, మానవ హక్కులు, ఇతర అంశాలపై ట్రంప్‌తోపాటు బిలియనీర్ మస్క్ చర్యలపై అమెరికన్లు మండిపడుతున్నారు. ట్రంప్ తీరును వ్యతిరేకిస్తూ శనివారం వేల మంది నిరసనకారులు నార్త్‌కరోలినాలోని షైలెట్, మస్సాచుసెట్స్‌లోని బోస్టన్, వాషింగ్టన్ డిసి సహా పలు చోట్ల భారీ నిరసనలు చేపట్టారు. 'హ్యాండ్ ఆఫ్' పేరిట నిర్వహించిన ఈ నిరసనల్లో 150కిపైగా గ్రూపులుగా 1200 మంది పాల్గొన్నారు. ఆందోళనకారుల్లో పౌరహక్కుల సంస్థల ప్రతినిధులు, కార్మిక సంఘాలు, ట్రాన్స్‌జెండర్లు, న్యాయవాదులు, దివ్యాంగులు, నిపుణులు ఉన్నారు. ట్రంప్ సర్కారు నిర్ణయాలు సరిగా లేవని, ప్రజల అవసరాలతో పనిలేకుండా వ్యవహరిస్తోందని నిరసనకారులు మండిపడ్డారు. ట్రంప్ ప్రభుత్వం సరైన దిశలో నడవట్లేదని, భారీగా ఉద్యోగాల కోత వల్ల అమెరికాలో సేవలు, వనరులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య, సామాజిక భద్రత, మెడికే ఎయిడ్, మెడికేర్, మాజీ సైనికుల హక్కులు, ఎల్‌జిబిటిక్యూ సమాజం ఇలా ప్రతికూలిత సమస్యల లేవని మండిపడ్డారు. ఈ నిరసనలపై శ్వేతసౌధం స్పందించింది. సామాజిక భద్రత, మెడికే ఎయిడ్‌ను ట్రంప్ ఎల్లప్పుడూ రక్షిస్తారని ఒక ప్రకటనలో తెలిపింది. మరోవైపు ట్రంప్ పరస్పర టారిఫ్‌ల నిర్ణయం వేళ ప్రపంచ కుబేరుడు, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్ కీలక విషయాలను వెల్లడించారు. భవిష్యత్తులో అమెరికా, ఐరోపా చాలా సన్నిహితమైన, బలమైన భాగస్వామ్యాన్ని సృష్టించగలవని పేర్కొన్నారు. ఎలాంటి పరస్పర పన్నులు లేని జీరో టారిఫ్ జోన్‌ను చేరుకోగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటలీ లీగ్ పార్టీ ప్రతినిధులను ఉద్దేశించి ఓ వీడియో లింక్ ద్వారా మాట్లాడిన మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు అమెరికాలో ఉద్యోగాల కుదింపు కొనసాగుతోంది. తాజాగా ఇంటర్నల్ రెవెన్యూ సర్వీసెస్ (ఐఆర్‌ఎస్) చెందిన 20,000 మంది ఉద్యోగులను తొలగించాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇది దాదాపు 25 శాతంతో సమానం. శుక్రవారం నుంచే పౌర హక్కుల కార్యాలయం నుంచి ఈ తొలగింపును అధికారులు ప్రారంభించారు. ఆ కార్యాలయాన్ని మూసివేసి అక్కడి ఉద్యోగులను చీఫ్ కౌన్సిల్ కార్యాలయానికి బదిలీ చేయాలని నిర్ణయించారు. గత ఫిబ్రవరి లో కూడా 7,000 మంది తాత్కాలిక ఉద్యోగులను ఈ విభాగం నుంచి తొలగించారు.

# ఆమరణ నిరాహార దీక్ష విరమించిన జగ్జీత్‌సింగ్ దల్లేవాల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దేశంలోని రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రైతు నేత జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను ఆదివారం విరమించారు. పంటలకు కనీస మద్దతు ధరపై చట్టబద్ధమైన హామీతో పాటు పలు డిమాండ్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు గతేడాది నవంబరు 26న ఆయన ఈ దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. దానిని విరమించుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రైల్వే శాఖ సహాయమంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టు విజ్ఞప్తి చేసిన మరుసటి రోజు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలోని సిర్హింద్‌లో నిర్వహించిన 'కిసాన్ మహా పంచాయత్'లో నిరవధిక నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు దల్లేవాల్ ప్రకటించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 'ఆమరణ నిరాహార దీక్ష విరమించాలని మీరంతా నన్ను కోరారు. ఈ ఉద్యమాన్ని జాగ్రత్తగా నడిపించినందుకు మీకు రుణపడి ఉంటాను. మీ సెంటిమెంట్లను నేను గౌరవిస్తూ ఆ దేశాలను పాటిస్తున్నా' అని వ్యాఖ్యానించారు. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం)కలిసి ఏర్పాటు చేసిన వేదికలో కీలక నేతగా ఉన్న జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ కేంద్రం తమ డిమాండ్లను అంగీకరించాలని కోరుతూ గతేడాది నవంబరు 26న నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం జనవరిలో రైతులను చర్చలకు ఆహ్వానించడంతో దీక్ష చేపట్టిన స్థలంలోనే వైద్యసాయం తీసుకొనేందుకు ఆయన అంగీకరించారు. కానీ, తన నిరాహార దీక్షను మాత్రం కొనసాగిస్తూ వచ్చారు. ఈ క్రమంలోనే శనివారం కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ట్వీట్ చేశారు. కేంద్రంతో రైతు సంఘాల ప్రతినిధుల చర్చలు కొనసాగుతున్నాయని మే 4న ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. దల్లేవాల్ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# అత్యాధునిక పంబన్ వంతెన ప్రారంభించిన ప్రధాని మోడీ

## కార్యక్రమానికి సీఎం స్టాలిన్ గైర్హాజర్



**చెన్నై, ఏప్రిల్ 6:** తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో రూ.535కోట్లతో ఆధునిక సాంకేతికతతో నిర్మించిన పంబన్ వంతనెను ప్రధానిమోడీ ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి సీఎం ఎంకె స్టాలిన్ గైర్హాజరయ్యారు. లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించి కేంద్రానికి తమిళనాడుప్రభుత్వానికి మధ్య వివాదంజరుగుతున్న క్రమంలో ప్రధాని కార్యక్రమానికి సీఎం హాజరుకాకపోవడం విశేషం. తమిళనాడులోని రామేశ్వరంలో కొత్త పంబన్ వంతెనను ప్రధాని మోడీ ప్రారంభించిన సమయంలోనే మరోచోట ఒక కార్యక్రమంలో పాల్గొన్న స్టాలిన్ ప్రసంగించారు. పార్లమెంటులో రాజ్యాంగసవరణతో న్యాయమైన పునర్విభజన అమలుచేయాలని డిమాండ్‌చేసారు. ఈ ప్రక్రియలో రాష్ట్రప్రజలకు ఉన్న భయాలను తొలగిస్తానని ప్రధాని హామీ ఇవ్వాలని కోరారు. పార్లమెంటరీ సీట్లలో తమ రాష్ట్రవాటాశాతంలో మార్పులేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2001లో అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పేయి పాటించిన నిబద్ధతను నిలబెట్టుకోవాలని కేంద్రానికి సూచించారు. 2026 జనాభా లెక్కలప్రకారం డీలిమిటేషన్ చేస్తే తమిళ నాడు ఇతర దక్షిణాదిరాష్ట్రాలు పార్లమెంటులో న్యాయమైన ప్రాతినిధ్యం కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేసారు. లోక్‌సభ నియోజ కవర్గాల పునర్విబభజన 2026లో జరగనుంది. ఇందుకు అనుసరించే విధివిధానాలవల్ల దక్షిణాది రాష్ట్రాలక నష్టం వాటిల్లుతుందన్న ఆందోళన రేగుతోంది. ఇటీవలే డిఎంకె నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాదిరాష్ట్రాలకు చట్టాల తయారీలోప్రాతినిధ్యం తగ్గుతుందని స్టాలిన్ ఆరోపించారు. సొంతదేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతా మన్నారు. ఈ సందర్భంగా తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకం కాదని న్యాయబద్ధంగా పారదర్శకంగా డీలిమిటేషన్‌చేయాలని తాము డిమాండ్‌చేస్తున్నట్లు తెలిపారు. భారత ప్రధాన భూభాగాన్ని రామేశ్వరంతో కలుపుతూ ఆధునిక సాంకేతికతతో నిర్మించిన పాంబన్ వంతెనను నేడు ప్రధాని మోడీ జాతికి అంకితంచేసారు. ఈ క్రమంలోనే రామేశ్వరం తాంబరం ప్రత్యేకరైలును ప్రారంభించగా అది కొత్త వంతెనపై పరుగులు తీసింది.

## దేశప్రజలకు ప్రధాని శ్రీరామనవమి శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశప్రజలకు శ్రీరామనవమిశుభాకాంక్షలు తెలియజేసారు. శ్రీరాముడి ఆశీస్సులు దేశప్రజలకు అన్ని ప్రయత్నాల్లో మార్గనిర్దేశనం చేస్తూనే ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. ఆదివారం ఆయన తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్‌ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు. ప్రభు శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడూ మనపై ఉంటాయి. మన అన్ని ప్రయత్నాల్లో ఆస్వామి మనకు మార్గనిర్దేశనం చేస్తుంటారు అని ప్రధాని పోస్టుచేసారు. కాగా ప్రధాని మోడీ ఆదివారం రామనాథ స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పిఎంఒ ప్రకటించింది.



# కెనడా పార్లమెంటు తాత్కాలిక మూసివేత



**ఒట్టావా, ఏప్రిల్ 6:** కెనడా పార్లమెంటు భవనాన్ని తాత్కాలికంగామూసివేసినట్లు ఒట్టావా పోలీసులు వెల్లడించారు. ఆభవనంలోకి ముందురోజు గుర్తుతెలియని దుండుగుడు ప్రవేశించడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా పార్లమెంట్ హిల్‌లోని తూర్పుబ్లాక్‌లోకి ప్రవేశించిన ఒక వ్యక్తి రాత్రంతా లోపలే ఉన్నాడన్నారు. అయితే ఆతడివద్ద ఆయుధాలు ఉన్నాయా లేదా అనే విషయంపై స్పష్టతలేదు. ముందురోజు రాత్రి ఒక వ్యక్తి పార్లమెంట్ భవనంలోకి చొరబటం గుర్తించిన అధికారులు అప్రమత్తం అయ్యారు. భవనం చుట్టూ పోలీసులను మోహరించారు. తూర్పుబ్లాక్‌లో ఉన్న సిబ్బంది మొత్తం ఒకే గదిలోకి చేరుకుని తాళాలు వేసుకోవాలని సూచించారు. భవనంలోని పలు ప్రదేశాలపై లాక్‌డౌన్ విధించారు. పార్లమెంటుకు సమీపంలోని రోడ్లని మూసివేస్తున్నామని ప్రజలెవరూ అటువైపు రావద్దని అధికారులు ఆదేశాలు జారీ చేసారు. ఆదివారం ఉదయం దుండగుడిని అరెస్టు చేసామని దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. ఏప్రిల్ 28న జరగనున్న ముందస్తు ఎన్నికల నేపథ్యంలో కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ మార్చి 23న పార్లమెంటును రద్దు చేసారు. అక్టోబరు 27న జరగాల్సిన ఎన్నికలను దాదాపు ఆరునెలలకు ముందుగానే నిర్వహిస్తున్నారు. ఇవి సమీపిస్తున్నవేళ పార్లమెంట్ భవనంలోకి దుండగుడు ప్రవేశించడంపై అధికారులు పలుఅనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దేశానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని అపహరించడానికి దుండగుడు యత్నించి ఉంటాడా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# అయోధ్య బాలరాముడికి 'సూర్యతిలకం'



**అయోధ్య, ఏప్రిల్ 6:** రాష్ట్రంలోని అయోధ్య ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట జరిగిన తర్వాత వచ్చిన రెండో శ్రీరామనవమి ఇది. స్వామి దర్శనంకోసం దేశవిదేశాలనుంచి భక్తులు పోటెత్తారు. ఈ ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదుటిపై సూర్యతిలకం చూసి భక్తులుపరవశించారు. అయోధ్య ఆలయంలో గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదిటిపై సూర్య కరిణాలు పడేందుకు మూడో అంతస్తులో ప్రత్యేక ఏర్పాట్లుచేసారు. పరిమిత సంఖ్యలో పైపుల కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయశిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటుచేసారు. అక్కడినుంచి పైపు లోపలికి కాంతిప్రసరించి తిలకంవలే కనిపిస్తోంది బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు దీనిని నిర్మించారు. ప్రతి శ్రీరామనవమిరోజున బాలరాముడి నుదిటిపై ఈతిలకం దిద్దేలా ఏర్పాట్లుచేసారు. అందుకోసం గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించేపరిజ్ఞానం తరహాలో గేర్‌టీత్ మెకానిజం వినియోగించారు. సూర్య కాంతిని గ్రహించే పరికరం వద్దనే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ శ్రీరామనవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని అత్యంత కచ్చితత్వంతో గణించారు.

# మోడీ చర్చలతో శ్రీలంక నిర్బంధంలో ఉన్న జాలర్ల విడుదల



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** మత్స్యకారుల విషయంలో భారత్, శ్రీలంకలమధ్య తరచూ వివాదాలు తలెత్తుతుంటాయి. పరస్పరం తమజలాల్లో వేట సాగిస్తున్నారంటూ జాలర్లను అదుపులోకి తీసుకోవడం జరుగుతూ వస్తోంది. తమ జలాల్లో వేటసాగిస్తున్నారని భారత జాలర్లను కొలంబో నౌకాదళ సిబ్బంది అదుపులోకి తీసుకున్న సందర్భాలు అనేకం. ఈక్రమంలోనే ప్రధానిమోడీ తన శ్రీలంక పర్యటనలోభాగంగా రెండు దేశాల మధ్య మత్స్యకారుల వివాదాలకు మానవతా దృక్పథంతో పరిష్కారం చూపించాల్సిన అవసరం ఉందని చాటిచెప్పిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలనడుమ సుహృద్భావ చర్యగా భారత్‌కు చెందిన 11 మంది జాలర్లను శ్రీలంక విడుదలచేసింది. శ్రీలంకపర్యటనలో ఆదేశ అధ్యక్షుడు కుమార దిసనాయకేతో ప్రధానిమోడీ భేటీ అయ్యారు. యుఎఇతో కలిసి ట్రింకోమలిని ఇంధనకేంద్రంగా అభివృద్ధి చేయడం, పవర్‌గ్రిడ్ ద్వారా అనుసంధానత వంటి ఒప్పందాలు చేసుకున్నారు. శ్రీలంక నిర్బంధంలో ఉన్న భారత మత్స్యకారులని వారి పడవల్ని వెంటనే విడుదల చేయాలని ప్రధాని కోరారు. నేడు దిసనాయకేతో కలిసి అనురాధ పురంలోని జయశ్రీ మహాబోధిని సందర్శించారు. అనంతరం మహో–ఒమన్ తాయ్‌లమధ్య అప్‌గ్రేడ్‌చేసిన రైల్వేలైన్ దిసనాయకేతో కలిసిప్రారంభించారు. ఆ తర్వాత భారత్‌కు బయలుదేరారు. తన పర్యటన రెండుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు ఊతం ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేసారు. శ్రీలంకనుంచి తిరుగుప్రయాణంలోభాగంగా ప్రధానిమోడీ విమానంనుంచి రామసేతును సందర్శించారు. ఎక్స్‌వేదికగా సంబంధిత విడియోను పోస్టుచేసారు. శ్రీలంకనుంచి తిరిగివస్తుండగా రామసేతును దర్శించే భాగ్యం కలిగింది. అయోధ్యలో బాలరాముడికి సూర్యతిలకం సమయంలోనే ఇది జరగడం విశేషం. ఈ రెండింటిని చూసిన అదృష్టం నాకు దక్కింది.


# బిజెపికి సుపరిపాలన ఒక్కటే అజెండా

## పార్టీ వ్యవస్థాపక దినోత్సవం రోజున మోడీ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దేశప్రజలంతా బిజెపి సుపరిపాలనను చూస్తున్నారని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఇటీవలి సంవత్సరాల్లో పార్టీ సాధించిన అనేక చరిత్రాత్మక విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. బిజెపి 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దేశపురోగతికి వికసిత్‌భారత్ స్వప్నాన్ని సాకారంచేసుకునేందుకు తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నామని చెప్పారు. కార్యకర్తలే మా పార్టీకి వెన్నెముక. వారిశక్తి ఉత్సాహం ప్రేరణదాయకం. కొన్ని దశాబ్దాలుగా పార్టీ బలోపేతంకోసం తమ జీవితాలను అంకితంచేసిన కార్యకర్తల సేవలు మరువలేనివి. దేశప్రజలు మా పార్టీ సుపరిపాలన అజెండానుచూస్తున్నారని మోడీ అన్నారు. ఇటీవలికాలంలో మేం సాధించిన విజయాల్లోనే ఇది ప్రతిబింబిస్తోందన్నారు. అవి లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థల ఎన్నికలైనా సరే. సమాజసర్వతోముఖాభివృద్ధి దిశగా మా ప్రభుత్వాలు సేవచేస్తూనే ఉంటాయని ప్రధాని మోడీ ట్వీట్ చేసారు. బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రి అమిత్‌షాలుసైతం పార్టీశ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. 1980లో బిజెపిని స్థాపించారు. 1984లో జరిగిన జాతీయ ఎన్నికల్లో కేవలం రెండు లోక్‌సభ స్థానాలు మాత్రమే గెలిచింది. అయితే అటల్ బిహారీ వాజ్‌పేయి ఎల్కే అద్వానీల నాయకత్వంలో అంచలంచెలుగా ఎదిగిన ఆపార్టీ 90ల్లో మిత్రపక్షాలతో కలిసి అధికారంలోకి వచ్చింది. అనంతరం 2014నుంచి ప్రధానిమోడీ నాయకత్వంలో వరుసగా మూడోసారి కేంద్రంలో కొలువుదీరింది.

# ఇంటి అద్దెల భారంపై స్పెయిన్‌లో నిరసనలు


## 50 శాతం తగ్గించాలని డిమాండ్



**మాడ్రిడ్, ఏప్రిల్ 6:** స్పెయిన్‌లో గృహ సంక్షోభం నేపథ్యంలో వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. స్పెయిన్‌లో ఇళ్ల అద్దెలు భరించలేనంతగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో అద్దెలను 50 శాతం తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. మాడ్రిడ్‌లో జరిగిన నిరసనల్లో దాదాపు 1.5 లక్షల మంది పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే, దేశవ్యాప్తంగా 40 నగరాల్లోనూ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. 'హౌసింగ్ రాకెట్'ను అంతమొందించాలని, ఇంటి యజమానులే దోషులని, ప్రభుత్వమే ఇందుకు బాధ్యత వహించాలని నిరసనకారులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాడ్రిడ్ అద్దెదారుల సంఘం ప్రతినిధి వలేరియారాకు మాట్లాడుతూ కాటలాన్ తీర ప్రాంత పట్టణాల్లో పెరిగిపోతున్న అద్దెలపై సమ్మె చేయాలని పిలుపునిచ్చారు. 'ఇంటి వ్యాపారం ముగింపునకు ఇది నాంది' అని పేర్కొన్నారు. మన జీవితాలను, మన వనరులను మింగివేసే ఈ పరాన్న జీవి వ్యవస్థ లేకుండా మెరుగైన సమాజానికి ఇది నాంది కావాలని ఆకాక్షించారు. 1.4 మిలియన్ల స్పానిష్ కుటుంబాలు తమ ఆదాయంలో 30 శాతనికిపైగా ఇంటి అద్దెలకు చెల్లిస్తున్నారు. స్పెయిన్‌లో ఇటీవల గృహ సంక్షోభం అతిపెద్ద సామాజిక సమస్యగా మారింది. ఆస్తి ఊహాగానాలు (మూలధన లాభాలను పొందాలనే ఆశతో ఆస్తిని అమ్మడం, లేదా కొనడం), పర్యాటక అపార్ట్‌మెంట్ల అద్దెలు పెరగడమే ఇందుకు కారణం.

ప్రభుత్వ గణాంకాల ప్రకారం మాడ్రిడ్‌లో కనీసం 15 వేల టూరిస్టు అపార్ట్‌మెంట్లు అనధికారికంగా నడుస్తున్నాయి. స్పెయిన్‌లో ఇళ్ల అద్దెలు విపరీతంగా పెరిగిపోవడంతో 30 యేళ్లలోపు ఉన్న 85 శాతం మంది యువత ఇప్పటికీ తమ తల్లిదండ్రులతోనే నివసిస్తున్నారు. బార్సెలోనాలో జరిగిన ఆందోళనల్లో ఇంటి అద్దెలను 50 శాతం తగ్గించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. అలాగే, నిరవధిక లీజులు ఇవ్వాలని, ఆస్తి ఊహాగానాలకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.

# ఆఫ్రికాదేశాలకు వీసాలు రద్దుచేస్తున్న అమెరికా..



**వాషింగ్టన్, ఏప్రిల్ 6:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటినుంచి డొనాల్డ్‌ట్రంప్ అక్రమ వలసదారుల కట్టడికి కఠిన చర్యలుచేపట్టారు. సరైన పత్రాలు లేకుండా అక్రమంగా తమ దేశంలో ఉంటున్నవారిని స్వదేశాలకు పంపించి వేస్తున్నారు. అక్రమంగా అమెరికాకు వచ్చిన ఆఫ్రికా పౌరులను ఇటీవలే తమ దేశాలకు తిరిగి పంపించారు. అయితే వారిని స్వీకరించడానికి పలు ఆఫ్రికా దేశాలు నిరాకరించాయి. దీనితో ట్రంప్ కన్నెర్ర చేసారు. యుఎస్‌కు వెళ్లిన ఆయా దేశాలపౌరులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వారి వీసాలను ట్రంప్ యంత్రాంగంరద్దుచేస్తోంది. ఇమ్మిగ్రేషన్ చట్టాల అమలును వేగవంతంచేసే ప్రయత్నాలలో భాగంగా ఈచర్యలు తీసుకుంటున్నట్లు యుఎస్ విదేశాంగ కార్యదర్శి మార్కోరుబియో అన్నారు. డిపోర్టేషన్ పరంగా తన ప్రవర్తన మార్చుకుని సమస్యను పరిష్కరించేవరకూ దక్షిణ సూడాన్‌కు చెందిన వారి వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేసామని కొత్త వీసాల జారీ ప్రక్రియను నిలిపి వేస్తున్నా మని మార్కో రుబియోప్రకటించారు. దక్షిణ సూడాన్ పాస్‌పోర్టు దారులకు అమెరికాలో ఉన్న అన్ని వీసాలకు కూడా విలువలేదు. ఇది తక్షణమే అమలులోకి వస్తుంది. వారు అమెరి కాలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దాదాపు ఎనిమిదివేలమంది అక్రమ వలసదారులను అరెస్టుచేసినట్లు వైట్‌హౌస్ తెలిపింది. వీరిలో కొందరిని వెనక్కి పంపించగా మరికొందరు జైళ్లలో ఇంకొందరు నిర్బంధ కేంద్రాల్లో ఉన్నట్లు తెలిపింది. కొందరు విదేశీ విద్యార్థులు జాతి వ్యతిరేక ప్రచారానికి పాల్పడుతున్నట్లు గుర్తించి స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ విదేశాంగశాఖ వారికి మెయిల్స్ పంపింది. కేవలం ఆందోళనల్లో పాల్గొన్నవారికే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లోషేర్‌చేసిన విదానయర్థులను కూడా ఈ హెచ్చరిక సందేశాలు పంపినట్లు తెలుస్తోంది. యునైటెడ్ స్టేట్స్ ఇమ్మిగ్రేషన్ అమెరికా జాతీయ చట్టంలోని సెక్షన్ 221(ఐ)ప్రకారం వారి వీసాలు రద్దుచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది.

# చీతాలకు నీళ్లు పట్టించాడని ఉద్యోగం నుంచి డిస్మస్..

## కునో నేషనల్‌పార్క్ అటవీ అధికారుల వింతచర్య



**భోపాల్, ఏప్రిల్ 6:** మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్‌పార్క్‌లో చీతాలకు నీరు అందించి నందుకు ఒక డ్రైవర్ తన ఉద్యోగం కోల్పో యాడు. రాష్ట్ర అటవీశాఖకు చెందిన ఒక డ్రైవర్ కునో జాతీయ పార్కులోని చీతాలకు నీరు అం దించాడు. ఓచెట్టుకింద సేద తీరుతున్న జ్వాల అనే పేరున్న చీతా దాని నాలుగు పిల్లలను గమనించిన ఆతడు ఓ క్యాన్‌లో నీరుతెచ్చాడు. ఓపాత్రలో నీటిని నింపి వాటిని తాగమంటూ పిలిచాడు. దాహంతో ఉన్న ఆ వన్యప్రాణులు వాటిని తాగాయి. ఇందుకు సం బంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యా యి. నిజంగా గొప్పపని చేసాడని, మను షులు, వన్యప్రాణులమధ్య ఇలాంటి స్నేహపూ ర్వక బంధం ఉండాలని ఈదృశ్యం ముచ్చటగా ఉందంటూ కామెంట్లుకూడా వెల్లువెత్తాయి. అయితే ఆ డ్రైవర్‌పై ఉన్నతాధికారులు మాత్రం ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆతడిని ఉద్యోగంనుంచి సస్పెండ్‌చేసారు. చీతాలకు నీరు అందించాలని గ్రామస్తులు అనుకుంటున్నారు. ఈ జీవాలు సహజంగానే ముప్పుకలిగించేవి కావని తెలుసుకుంటున్నారు. కానీ ఈ ప్రాంతం సహజ పర్యావరణ వ్యవస్థలో భాగమని వారంతా గ్రహించారు. వన్యప్రాణులతో స్నేహపూర్వకంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఇది ఏమాత్రం పద్ధతికాదని అటవీశాఖ అధికారులు తెలిపారు. ఇటీవలే జ్వాల దానిపిల్లలు ఓ జంతువును వెంబడిస్తూ గ్రామంలోకి వచ్చేసాయి. పొలంలోని కొందరు వాటినిచూసి ఆందోళన చెందారు. గ్రామస్తులు చీతాలపై రాళ్లదాడికి తెగబడ్డారు. దీనితో అవి అక్కడినుంచి పారిపోయాయి. ఈక్రమంలోనే వాటికి నీటిని అందిస్తున్న విడియో బయటికొచ్చింది.

# ఢిల్లీలో ఉద్యోగులు అధిక సమయం ఆఫీసుల్లోనే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** భారత్‌లో ఎక్కడా లేని విధంగా ఢిల్లీలో ప్రజలు అత్యధిక సమయం ఉద్యోగ కార్యకలాపాలకోసం వెచ్చిస్తున్నట్లు ఒక అధ్యయనంలో తేలింది. భారత్‌లో సగటున ఉద్యోగి రోజుకు 455 నిమిషాలు అంటే 7.5 గంటలు ఉద్యోగవిధుల్లో గడుపుతుండగా ఢిల్లీలో మాత్రం రోజుకు 571 నిమిషాలు అంటే 9.5 గంటలు పనిచేస్తున్నట్లు కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలుశాఖ విడుదలచేసిన నివేదికలో స్పష్టం అయింది. ఈ పనిగంటల్లో ఇంటినుంచి కార్యాలయానికి వెళ్లిరావడానికి ఖర్చవుతున్న సమయాన్ని కూడా కలిపినట్లు టైమ్స్‌యూజ్ సర్వే నివేదిక తెలిపింది. యుపిలో పురుష ఉద్యోగులతో పోలిస్తే మహిళలు 72శాతం తక్కువ సమయం పనిచేస్తున్నారు. బీహార్‌లో ఇది కేవలం 71.6శాతంగా ఉంది. ఢిల్లీ, కేరళల్లో ఈ తేడా కేవలం 22శాతం, గోవాలో ఈతేడా 8శాతంగా ఉంది. గ్రామాల్లో 15–59 సంవత్సరాల వయస్కులు రోజుకు ఉపాధికోసం వెచ్చిస్తున్న సమయం సుమారు 424 నిమిషాలని తేలింది. పట్టణాల్లో 15–59 సంవత్సరాలవ వయసువరకూ ఉపాధికోసంరోజులో కనీసం 494 నిమిషాలు వెచ్చిస్తున్నారు. ఢిల్లీలో 9.5గం టలు, హర్యానాలో 8.2గంటలు, తమిళనాడులో 8 గంటలు, ఒడిశా, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లలో7గంటలు వెచ్చిస్తున్నట్లు సర్వేలో తేలింది.

# మధ్యప్రదేశ్‌లో శంకర్‌దాదా ఎంబిబిఎస్: ఏడుగురు మృతి

**భోపాల్, ఏప్రిల్ 6:** నకలీ వైద్యుడు శంకర్‌దాదా ఎంబిబిఎస్ నిర్వాకంతో నెలరోజుల్లోనే ఏడుగురు వ్యక్తులు మృతిచెందిన సంఘటన మధ్యప్రదేశ్‌లో జరిగింది. ఎన్.జాన్‌కెమ్ పేరుతో దమోహ్ పట్టణంలోని క్రిస్టియన్‌మిషనరీ ఆసుపత్రిలో ఓ వ్యక్తి గుండెవైద్యనిపుణుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతడి ఇంటివద్ద శస్త్రచికిత్సలు చేయించుకన్న ఏడుగురు రోగులు నెలరోజుల వ్యవధిలో మరణించినట్లు ఫిర్యాదులు రావడంతో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తం అయ్యారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేయగా అసలు వైద్యుడేకాదని బయట పడింది. ఎన్.జాన్‌కెమ్ అనే ప్రసిద్ధి బ్రిటిష్ వైద్యుడి పేరు వాడుకుని నకిలీపత్రాలతో కార్డియాలజిస్టు అవతారం ఎత్తాడు. నిందితుడి అస లుపేరు నరేంద్ర విక్రమాదిత్య యాదవ్. ఆతడుచేసిన ఆపరేషన్లకు ఆసుపత్రికి ఆయుష్మాన్ భారత్ నిధులు అందాయి. హైదరాబాద్‌లోనూ ఈతడిపై అనేక కేసులు నమోదయినట్లు గుర్తించామని, ఎన్‌హెచ్ ఆర్‌సీసభ్యుడు ప్రియాంక్ కనుంగో తెలిపారు.

# టార్గెట్ సాధించలేదని కుక్కలా నడిపించారు..



**తిరువనంతపురం, ఏప్రిల్ 6:** మార్కెట్ టార్గెట్లు రీచ్‌కానందుకు ఉద్యోగులను ఒక సంస్థ కఠినంగా శిక్షించింది. ఇందులోభాగంగా ఒక ఉద్యోగి మెడకు బెల్ట్ తగిలించి కుక్కమాదిరిగా నడిపించారు. కలకం రేపిన ఈ ఘటనపై అధికారులు దర్యాప్తునకు ఆదేశించారు. కేరళలోని కొచ్చినలో ఈ సంఘటన జరిగింది. ఒక ప్రైవేటు మార్కెటింగ్ సంస్థలో పనిచేసే ఉద్యోగులు తమ లక్ష్యాలను చేరుకోనందుకు పలు విధాలుగా శిక్షించారు. ఒక ఉద్యోగిని కుక్కమాదిరిగా మోకాళ్లపై నడిపించారు. నేలపై నాణేలను వేసి నాలుకతో పైకి తీయించారు. మరో ఉద్యోగి ప్యాంటును బలవంతంగా విప్పించారు. ఈ విడియోక్లిప్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది. దీనితో అధికారులు స్పందించారు. రాష్ట్ర కార్మికశాఖ దీనిపై దర్యాప్తునకు ఆదేశించింది. హైకోర్టు న్యాయవాది కలత్తూరుజైసింగ్ ఫిర్యాదుమేరకు రాష్ట్ర మానవహక్కుల కమిషన్‌కూడా ఈ ఘటనపై కేసునమోదుచేసింది. మరోవైపు ఆ కంపెనీ యజమానితో విభేదాలున్న మాజీ మేనేజర్ ట్రైనీ ఉద్యోగులతో ఈ విడియో రికార్డుచేయించడాని బాధిత ఉద్యోగి పోలీసులకు తెలిపాడు. నాలుగు నెలలకిందట తీసిన విడియో అని చెప్పాడు. ఆ మేనేజర్‌ను కంపెనీ తొలగించడంతో యజమానిపై ప్రతీకారం కోసం పాత విడియోను వైరల్‌చేస్తున్నారని ఆరోపించాడు. తాను ఇప్పటికీ ఆసంస్థలో పని చేస్తున్నానని అన్నాడు. అయితే ఆ ఉద్యోగితో బలవంతంగా ఆ కంపెనీ ఇలా వివరణ ఇప్పించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనితో వాస్తవం ఏమిటన్నది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కేరళ కార్మిక మంత్రి వి.శివన్‌కుట్టి సంబంధిత కంపెనీపై విచారణ జరిపి వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

## రాంకీ సీఈటీ ప్లాంట్లో విష వాయువు పీల్చి

# కాంట్రాక్టు కార్మికుడు దుర్మరణం

(7వ పేజీ నుంచి తరువాయి)

కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. నైట్ షిఫ్టో భాగంగా అప్పలనాయుడు అక్కడి మ్యాన్ హెరీల్ తెరిచి పని చేస్తున్న సమయంలో విష వాయువు లీక్ అయినట్టుగా తెల్సింది. జవహర్ లాల్ నెహ్రూ ఫార్మాసిటీ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ లో అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదంలో శ్యాంపిల్స్ సేకరిస్తుండగా అప్పలనాయుడు స్పృహ కోల్పోయాడని సహచర కార్మికులు చెబుతున్నారు. దీంతో రాంకీ యాజమాన్యం అప్పలనాయుడ్ని హుటాహుటిన కేజీహెచ్కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో అప్పల నాయుడు కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. పరవాడ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# శ్రీరాముని కళ్యాణం ఉత్సవంలో పాల్గొన్న వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్

విశాఖపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

శ్రీ రామ నవమి వేడుకల్లో వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ పాల్గొన్నారు. ఆదివారం శ్రీ రామ నవమి సందర్భంగా వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన పూజాది కార్యక్రమాలు, శ్రీ సీతా రాముడు కల్యాణం లో పాల్గొని పూజలు చేశారు. ముందుగా మధురవాడ రెవెన్యూ లే అవుట్ సమీపంలో ఐటీ సెజ్ రోడ్ లో ది అడ్రస్ గేటెడ్ కమ్యూనిటీ లో జరిగిన శ్రీ రామ నవమి వేడుకలో పాల్గొన్నారు. ది అడ్రస్ గేటెడ్ కమ్యూనిటీ కమిటీ సభ్యులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. పాత వెంకోజీపాలెం దరి శ్రీ సీతా రామ సేవా సంఘం ఆధ్వర్యంలో సీత రాముని ఆలయంలో జరిగిన శ్రీ సీతా రాముని కల్యాణం లో పాల్గొన్నారు. ఏలియన్స్ హెూటల్ మేనేజ్మెంట్ కళాశాల ఆవరణలో జరిగిన కళ్యాణం లో పాల్గొన్నారు. కళాశాల యాజమాన్య సభ్యులు శ్రీ సతీష్ గారు, విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం 80 అగుడుల రోడ్ లో టీడీపీ నాయకులు,అక్కయ్యపాలెం లారీ యాజమానుల సంఘం ప్రతినిధి గారపాటి సతీష్ ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి సందర్భంగా ఏర్పాటు చేసిన పానకం, వడపప్పు, ప్రసాదం పంపిణీ లో స్థానిక ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు తో కలిసి పాల్గొన్నారు. వెస్ట్ నియోజక వర్గం కంచరపాలెం ప్రధాన రహదారిలో ఉన్న రామాలయంలో జరిగిన శ్రీ రామ నవమి పూజల్లో పాల్గొన్నారు. మాదవధార గాంధీ నగర్ లోని సీతా రామాంజనేయ ఆలయంలో జరిగిన సీత రాముని కళ్యాణంలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాతినేని శ్రీనివాసరావు గారు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కూర్మన్నపాలెం ఫేజ్ 7లో

# రాములవారి కల్యాణ వేడుకలు



విశాఖపట్నం , ఏప్రిల్ 6 ప్రభాత వార్త

శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కూర్మన్నపాలెం ఫేజ్ 7 లో జరిగిన శ్రీరాములవారి కల్యాణ వేడుకలను ద్వారకాపురి నిర్వాహణ కమిటీ ఘనంగా నిర్వహించింది. విశిష్ట అతిథులుగా ఏపీ రాష్ట్ర బీజేపీ మీడియా కోర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి ,జనసేన 86 వ వార్డు అధ్యక్షులు కాద శ్రీను పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా సీతారాముల కళ్యాణమహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ద్వారకాపురి కుటుంబ సభ్యులందరూ సామూహిక పూజలు చేసి స్వామి వారి దీవెనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరాజు, సంద్రాన రామకృష్ణ,విజ్జపురెడ్డి పట్టాభిరామయ్య,మోటూరి వెంకట్రావు ,పట్నాయిక్, గోపీ ,నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాదెండ్ల మనోహర్

# జన్మదిన వేడుకలు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ,జనసేన పార్టీ రాష్ట్ర వ్యవహారాల కమిటీ చైర్మన్ ,మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ పుట్టినరోజు వేడుకలను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్ ఆధ్వర్యంలో నక్కపల్లి పార్టీ కార్యాలయంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు కేకును టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో ఉండాల్సిన వ్యక్తి నాదెండ్ల మనోహర్ అని, అటువంటి వ్యక్తి జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం మంచి పరిణామం అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఒక త్రాటి మీద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అన్ని విధాలుగా సమన్వయం పరుస్తూ నడిపిస్తున్న వ్యక్తి మనోహర్ అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఇటీవల పర్యటించినప్పుడు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత లను కలిసినప్పుడు ఆయన మాట్లాడిన విషయాలు ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. బోడపాటి శివ దత్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో మంత్రి నాదెండ్ల మనోహర్ నాయకత్వంలో పనిచేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సేనాపతి బాబూరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి కురుందాసు అప్పలరాజు, సామ గణేశ్వరరావు, పిక్కి స్వామి, ఎలమంచిలి చంద్రరావు, నక్కపల్లి రాజు, ఆర్యవైశ్య సంఘం పెద్దలు మామిడి తాతాజీ, కొత్త శ్రీనివాసరావు ,జనసేన నాయకులు కోసూరు నాని లతోపాటు పలువురు జనసేన సైనికులు ఉన్నారు.

## భారీ గాలికి రోడ్డుకి అడ్డంగా కూలిన చెట్టు

గొలుగొండ ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ఆదివారం సాయంత్రం పురుషుల వర్షంతో పాటు భారీగాలు తోడై కృష్ణా దేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ప్రధాన రహదారిపై భారీ వృక్షం కూలిపోయింది. దీంతో కృష్ణ దేవి పేట నుంచి నర్సీపట్నం వచ్చే రహదారిలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. తక్షణ చెట్టు తొలగింపు కార్యక్రమాన్ని ఎస్ఐ తారకేశ్వరరావు జెసిబి సాయంతో చేపట్టారు ఏకైనటి చరిత్ర కలిగిన భారీ వృక్షం కావడంతో తొలగింపు కు కొంత సమయం పట్టింది. దీంతో వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్తు లైన్లు తెగిపడటంతో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. పోలీసులు దగ్గరుండి చెట్టును తొలగించి రాకపోకల కొనసాగేలా రహదారిని పునరుద్ధరించారు.

## బూరెలు తయారుచేస్తున్న

# స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి

విశాఖపట్నం, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)

శ్రీరాముని కళ్యాణ మహోత్సవంలో తమ వంతు సేవా కార్యక్రమంలో స్వామివారి కళ్యాణ ప్రసాదం కోసం చింతకాయల పద్మావతి బూరెలు వంటకాలు నిర్వహించారు. నర్సీపట్నం పట్టణంలోని 26వ వార్డు గచ్చపు వీధి రామాలయం వద్ద శనివారం జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి పాల్గొన్నారు. తాను స్వయంగా వంటలలో పాల్గొని భక్తులకు పంపిణీ చేయనున్న బూరెలు తయారు చేయడంలో ఆమె చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న మహిళలు, స్వయంసేవకులు ఆమె సేవా మనోభావాన్ని అభినందించారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

(7వ పేజీ నుంచి తరువాయి)

సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు నుండి ఈనెల 14వ తేదీ వరకు అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంత్యోదయ స్ఫూర్తితో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజల యొక్క జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎం ఎన్ ఎన్ పరశురామ రాజు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కొరకు పార్టీ చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి ఎం. నాగేంద్ర, బీజేపీ పార్వతీపురం జిల్లా ఇంచార్జి ఎస్ వి ఎస్ ప్రకాష్ రెడ్డి, బీజేపీ శ్రీకాకుళం జిల్లా ఇంచార్జి ఎన్. విజయానంద రెడ్డి, బీజేపీ ఏలూరు జిల్లా ఇంచార్జి బొండాడ నరేంద్ర ప్రకాష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.కె సుహాసిని ఆనంద్, బుద్ధ లక్ష్మీనారాయణ, బీజేపీ రాష్ట్ర ఆర్థిక సెల్ కన్వీనర్ వెంగమాంబ శ్రీనివాస బాబు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె దామోదర్ యాదవ్, పోలిమేర శ్రీనివాసరావు, ఎస్ వి ఎస్ దిలీప్ వర్మ, శ్రీరంగం ధనేశ్వర రావు, జిల్లా పదాధికారులు, మోర్చా అధ్యక్షులు, అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

## అంబికా బాగ్ లో వైభవోపేతంగా సీతారాముల కళ్యాణం

### విస్తృత ఏర్పాట్లు చేసిన దేవస్థానం ఉప కమిషనర్ కె.శోభారాణి

విశాఖపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబికా బాగ్ లో శ్రీ సీతారామ కళ్యాణం మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఈ మహోత్సవం కనుల పండుగగా సాగింది . ఆలయ వెనుక భాగంలో స్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను కళ్యాణ వేదికపై ఏర్పాటు చేసి అనంతరం కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి అక్షతలు తీర్థ ప్రసాదాలు భక్తులకు పంచిపెట్టారు. వెలుపల పానకం వడపప్పు అందజేశారు. మధ్యాహ్నం నారాయణ సేవ లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామివారి దర్శనంతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కె శోభారాణి మాట్లాడుతూ నిర్వహించారు. శ్రీరామనవమిసందర్భంగా నగరం నలుమూలల నుంచి సుమారు 5వేల మంది భక్తులు విచ్చేయనున్నారని ఆమె అన్నారు. దానికి తగ్గ విధంగా దేవస్థానం వద్ద ఏర్పాట్లు కూడా ముమ్మరంగా చేస్తున్నామని తెలిపారు. భక్తుల కోసం చలువ పందిళ్ళు, మంచినీటి సరఫరా ప్రసాద వితరణ తదితర కార్యక్రమాల నిర్వహణ లో ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేవస్థానం అర్చకులు బాలు మాట్లాడుతూ ఆరో తేదీ ఆదివారం ఉదయం 5గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఉత్సవ మూర్తులకు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం నిర్వహిస్తామన్నారు. అనంతరం ఉదయం 10గంటలకు శ్రీస్వామి వారి కళ్యాణం ప్రారంభిస్తామన్నారు. మరుసటి రోజు 7న శ్రీస్వామి వారి కి పట్టాభిషేకం ఘనంగా నిర్వహించనున్నామన్నారు. కళ్యాణంచుకుని శ్రీ స్వామి కళ్యాణ మహోత్సవం చేయించుకునే ఉభయ దాతలకు స్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదం అందజేస్తామన్నారు. సుమారు గా 5వేల మంది భక్తులకు అన్నదానం చేస్తామన్నారు. దేవాదాయ శాఖ ఈఈ రమణ, అధికారులు, దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ తిరుపతిరావు, శ్రీనివాసులు దగ్గరుండి ఎవరికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పర్యవేక్షించారు.

## అరకులోయలో ఘనంగా శ్రీరామ నవమి వేడుక

### భక్తులతో పోటెత్తిన రామాలయాలు

### కొత్తవలస కోదండ రామాలయం వద్ద భారీ అన్న సమారాధన



అరకులోయ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :-



అరకులోయ మండలం లో ఆదివారం శ్రీ రామ నవమి వేడుక వైభవంగా జరిగింది. దీనిలో భాగంగా మండలంలోని కొత్తవలస కోదండ రామాలయం , పప్పుడువలస, పానిరంగిని గ్రామాల్లో వెలసిన రామాలయాల్లో ఆయా ఆలయాల కమిటీలు శ్రీ రామనవమి వేడుక అంగరంగ వైభవంగా జరిపారు. సీతారాముల కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని ఘనంగా జరిపారు. వేద పండితుల మంత్రాల న ల మధ్య జరిగిన సీతారాముల కళ్యాణం పట్టాభిషేకంలో అధిక సంఖ్యలో జంటలు పాల్గొని కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. కాగా అరకులోయ మండలంలోని కొత్తవలస కోదండ రామాలయం వద్ద 3000 మంది భక్తులకు ఆలయ కమిటీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. అదేవిధంగా అన్న సమారాధన ప్రాంగణం మధ్య ఏర్పాటు చేసిన కోలాటం, డింస్సా కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# యథావిధిగా అమ్మవారి అన్న ప్రసారం

### 9న పందిరిరాట కార్యక్రమానికి ప్రజలు హాజరు కావాలి:



పాడేరు,ఏప్రిల్6,ప్రభాతవార్త:

పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటిబాబు నాయుడు ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం ఆదివారం యథావిధిగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ ప్రధాన ప్రధాన కార్యదర్శులు కేజీయ రాజే, కూడా సురేష్ కుమార్, కొణతాల ప్రశాంత్,కోశాధికారి చల్ల రామకృష్ణ ,ఉత్సవ కమిటీ సభ్యులు జంపరంగి నర్సింగ్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ దంపతులు కిల్లు చంద్రమోహన్, కారం దేవుడు, పలాసి రమణమ్మ, సామర్ల, గోపాల్, దిలీప్, ఆలయ కమిటీ సేవకులు రాము, ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్యా ప్రకాష్, ఏ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మే నెలలో జరిగే రాష్ట్రస్థాయి శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి గిరిజన జాతర పండగను పురస్కరించుకొని ఈ నెల 9 వ తేదీ బుధవారం ఉదయం ఎనిమిదిన్నర గంటలకు పాడేరు మెయిన్ బజార్ శకటం పట్టు వద్ద ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో పందిరి రాట వేయనున్నామని కావునా పాడేరు పంచాయితీ పుర ప్రజలు, మహిళా భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు ఉత్సవ కమిటీ ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులతో వచ్చి ఈ మొదటి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆలయ ప్రధాన కార్యదర్శి కోటిబాబుకోరారు.



## అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరాముని కళ్యాణం

విశాఖపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

విశాఖ లారీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలు జ్ఞానాపురంలో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు పెదిరెడ్డి లక్ష్మీనారాయణ, కార్యదర్శి అర్జున్ రావు కోశాధికారి కనిరెడ్డి కాశీ విశ్వనాథం లారీ యాజమాన్యులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో సెల్ఫోన్ దొంగలు...



భీమునిపట్నం ఏప్రిల్ 6 ప్రభాత వార్త

భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో తగరపువలస లో కె.వి.ఆర్ లేడీస్ హాస్టల్ లో ఈనెల ఒకటవ తారీఖు రాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో మరియు రెండవ తారీకు తెల్లవారుజామున ఎవరో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి 13 ఫోన్లు దొంగతనం చేశారని స్థానిక లేడీస్ హాస్టల్లో ఉంటున్న రేవల్ల.అనురాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమిలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. ఫిర్యాదు స్వీకరించిన భీమిలి పోలీసులు సి పి ఆదేశాల మేరకు క్రైమ్ డిసిపి లతామాధురి, క్రైమ్ ఏడిసిపి మోహన్ రావు, క్రైమ్ సీఐ బిస్ స్. ప్రకాష్ పర్యవేక్షణలో సిసి పుటేజులు ఆధారంగా నేరస్తులను గుర్తించి పరిశోధించగా ఈ దొంగతనం చేసింది నలుగురు మైనర్లుగా గుర్తించి, వారిని వెంటనే అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి15 సెల్ఫోన్లను రికవరీ చేశారు. ఈ సెల్ ఫోన్లు లో భీమిలి పోలీస్ స్టేషన్ పరిధికి సంబంధించి 13 ఫోన్లుగా నిర్ధారించారు. మిగిలిన రెండు సెల్ ఫోన్లు భోగాపురం పోలీస్ స్టేషన్ పరిధి అమ్మ హాస్టల్లో దొంగలించినట్లుగా వారు గుర్తించి, వారి వద్ద నుంచి మొత్తం 15 ఫోన్ లను రికవరీ చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

## ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ చేతుల మీదుగా మెడిసి హాస్పటల్ ప్రారంభం



ఆరిలోవ , ఏప్రిల్ 6 , ప్రభాతవార్త

అధునాతన హంగులతో వివిధ టెక్నాలజీలతో ఆరిలోవ హెల్త్ సిటీలో ఆదివారం తన ఎనిమిదో బ్రాంచ్ గా మెడిసి ఆసుపత్రి ప్రారంభం అయింది. ఈ ఆసుపత్రిని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తో పాటుగా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆస్పత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ శిరీష రాణి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో తొలిసారి మహిళలకు అత్యాధునిక విభాగాలు ఏర్పాటు చేశామన్నారు.మహిళలతో పాటు పిల్లల కొరకు ఈ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఐదవ అంతస్తులో ఐవిఎఫ్ విభాగానికి సంబంధించిన టెక్నాలజీ తదితర అంశాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఆసుపత్రిలో పర్సనలైజ్ కేర్ తదితర టెక్నాలజీస్ ఆస్పత్రిలో ఉన్నాయన్నారు. మెడిసీ హాస్పిటల్స్ లో, ఒక మహిళ యొక్క ఆరోగ్య ప్రయాణానికి సంపూర్ణమైన వైద్య ప్రమాణాలు లభిస్తాయన్నారు.(ప్రసూతి %o% స్త్రీ జననేంద్రియ విభాగం (ఓబి – జి వై ఎన్ ) జీవితంలోని ప్రతి దశలో – కౌమారదశ నుండి మాతృత్వం మరియు అంతకు మించి మహిళలకు సమగ్ర సంరక్షణను అందిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన గైనకాలజిస్టులు మరియు తమ సంస్థ హైదరాబాద్,విజయవాడ విజయనగరం,గాజువాక శ్రీకాకుళం,తెలంగాణ ప్రాంతాలలో ఇప్పటికే విస్తరించి ఉన్నాయన్నారు. ఎనిమిదో బ్రాంచ్ గా విశాఖలో ఆరిలోవ హెల్త్ సిటీలో మెడిసీ ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, మెడిసీ వైస్ చైర్మన్ అనిల్ కుమార్, విజయవాడ ఇంచార్జ్ డాక్టర్ పద్మజ, ఎండీ బొత్స అనూష, వైద్యులు నవనీత్, వై ఎల్ యన్ రావు, డాక్టర్ పద్మావతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా ఆకట్టుకున్న కర్ర సాము



విశాఖపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ అంబికా బాగ్ లో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కర్ర సాము పలువురిని ఆకట్టుకుంది. ఉదయం కళ్యాణం మధ్యాహ్నం భోజనాల అనంతరం సాయంత్రం ఆలయ ఆవరణలో కల్చరల్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలు చేసిన కర్ర సాము ఆలయానికి వచ్చిన భక్తులు మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా బి ఏ లక్ష్మణ్ దేవ్ మాట్లాడుతూ అంతరించిపోతున్న ట్రెడిషనల్ కళ కరసామని ఈ తరం విద్యార్థులు ఇవి నేర్చుకోవడం తమకెంతో ఆనందంగా ఉందని తెలిపారు.



# శ్రీరాముని కళ్యాణం ఉత్సవంలో పాల్గొన్న వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్


మిగతా 6లో

# గ్రామాలలో రోడ్ల అభివృద్ధికి గ్రావెల్‌కు మైనింగ్ అధికారులు అనుమతి మంజూరు చేయాలి

### జిల్లా మైనింగ్ అధికారులకు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



ఎలమంచిలి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త: గ్రామాల లో రోడ్లు అభివృద్ధి కోసం మైనింగ్ కు అనుమతి ఇవ్వాలని జిల్లా మైనింగ్ అధికారులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కోరారు. ఈ మేరకు జిల్లా మైనింగ్ అధికారులను తో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాలలో రోడ్లకు గ్రావెల్ కు అనుమతులు కావాలంటూ నెలల తరబడి మైనింగ్ కార్యాలయానికి చుట్టూ తిరుగుతున్న పట్టించుకోలేదంటూ అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా మైనింగ్ అధికారులకు పలు నియోజవర్గంలో జరుగుతున్న రోడ్లు నిర్మాణానికి సంబంధించి వినతి పత్రం సమర్పించారు. సాక్షాత్తు ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో తలపెట్టిన రోడ్లకు కూడా గ్రావెల్ అనుమతులు ఇవ్వడానికి నెలలు తరబడి ఎందుకు సమయం తీసుకుంటున్నారంటూ ఎమ్మెల్యే అధికారులను అడిగారు. దీనికి మైనింగ్ అధికారులు కొద్ది రోజుల్లోనే అనుమతులు వస్తాయంటూ బదులిచ్చారు. నియోజవర్గానికి సంబంధించిన ఎమ్మెల్యే మైనింగ్ కార్యాలయానికి వెళ్లి మైనింగ్ కార్యాలయంలోని అధికారులతో రోడ్లు నిర్మాణం జరిగే గ్రామాలలోనూ కంపెనీలలో నిర్మాణానికి సంబంధించిన గ్రగ్రావెల్ కొరకు మైనింగ్ అధికారులు నెలలు తరబడి అనుమతులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారంటూ మైనింగ్ అధికారుల వద్ద ప్రస్తావించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విదేశీ ప్రతినిధులతో నూ సంస్థలతో నూ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని కంపెనీలు వచ్చే విధంగా కృషి చేస్తున్నారని ఇందులో భాగంగానే ఎలమంచిలి నియోజకవర్గ అచ్యుతాపురం రాంబిల్లి మండలాలలో కొత్తగా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉన్నందున పరిశ్రమలు వచ్చే ముందు అక్కడ ప్రాంతాలలో రోడ్లు నిర్మాణం పూర్తిస్థాయిలో చేపడితే పరిశ్రమలు రావడానికి వీలుగా ఉంటుందని ఇందులో భాగంగానే రోడ్లు నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. పరిశ్రమలు వస్తే ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని దీంతో నిరుద్యోగ సమస్య కొంతైనా మెరుగవుతుందని ఎమ్మెల్యే తన అభిప్రాయాన్ని అధికారులకు తెలియజేశారు. ప్రస్తుతం ఎలమంచిలి గాజువాక రోడ్డు అచ్యుతాపురం అనకాపల్లి రోడ్డు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో రోడ్లు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని వీటికి ఎంత త్వరగా మైనింగ్ అధికారులు అనుమతిస్తే అంత త్వరగా రోడ్ల నిర్మాణం కూడా పూర్తవుతాయని అన్నారు. తప్పుడు సమాచారంతో మైనింగ్ అధికారులు గ్రామాలలో వేస్తున్న రోడ్లు వద్దకు వెళ్లి హడావిడి సృష్టించవద్దని ఆయా మండలాలలోని ఎమ్మార్వో తోటి సంప్రదించి అప్పుడు నిర్ణయం తీసుకోవాలని సూచించారు.




# అంబికా బాగ్‌లో వైభవోపేతంగా సీతారాముల కళ్యాణం





### విస్తృత ఏర్పాట్లు చేసిన దేవస్థానం ఉప కమిషనర్ కె.శోభారాణి

6లో

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, ఏప్రిల్ 6 ప్రభాత వార్త భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బీచ్ రోడ్ లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగాయి. బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎం ఎం ఎన్ పరశురామ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసన సభ్యులు పీ విష్ణుకుమార్ రాజు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పార్టీ జెండాను ఎగురవేశారు. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ దేశ రాజకీయాలలో అవినీతిని తొలగించడానికే బిజెపి ఆవిర్భవించిందని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం

తరువాయి 6లో..

# నేడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాక



విశాఖపట్నం ఏప్రిల్ 6 ప్రభాతవార్త అడవి తల్లి బాట కార్యక్రమానికి శంకుస్థాపన చేసేందుకు డుంబ్రిగూడ సోమవారం రానున్నారు. ఆయన సోమవారం ఉదయం 6.55 గంటలకు హైదరాబాదులో బయలుదేరి 8 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడనుండి రోడ్డు మార్గాన పెదపాడు గ్రామానికి చేరుకుంటారు. అక్కడ కాలినట్టున పర్యటిస్తారు. 12.45 గంటల నుండి రెండు గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం మూడు గంటల తరువాత అరకు వ్యాలీ హరిత హెూటల్కు చేరుకొని రాత్రి అక్కడే బస చేస్తారు. మంగళవారం ఉదయం 9.30 గంటలకు బయలుదేరి హరిత హెూటల్ నుండి సుంకరమెట్ట గ్రామంలో పర్యటిస్తారు. అక్కడ చెక్కలతో చేసిన వుడెన్ బ్రిడ్జ్ ప్రారంభిస్తారు. అనంతరం రోడ్డు మార్గం గుండా విశాఖ ఇందిరాగాంధీ జూ పార్క్కి చేరుకుంటారు. మధ్యాహ్నం 3.30 గంటలకు వారితో సమావేశం అవుతారు. సాయంత్రం ఐదు గంటలకు అక్కడ బయలుదేరి సిరిపురం లోగల పోర్టు గెస్ట్ హౌస్ కి చేరుకుంటారు. రాత్రి అక్కడే బస్ చేయనున్నారు.

### నేడు అరకు రానున్న జిల్లా ఇన్చార్జి మంత్రి

# గుమ్మడి సంధ్యారాణి



అరకులోయ, ఏప్రిల్ 6 : ప్రభాతవార్త రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి నేడు అరకులోయ కు రానున్నారు. సోమవారం అరకులోయ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే డుంబ్రిగుడ మండలంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఉదయం 11 గంటలకు డుంబ్రిగుడ చేరుకుని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు అరకులోయ లో జరిగే మహా సూర్యవందనం కార్యక్రమంలో పాల్గొని తిరిగి సాలూరు బయలుదేరి వెళ్తారు.

## నియోజకవర్గంలోని వాడ వాడలా సీతారాముని కళ్యాణ మహోత్సవం..

### పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

ఎలమంచిలి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త: నియోజవర్గంలోని శ్రీరామనవమి సందర్భముగా సీతారాముల కల్యాణ మహెూత్సవం వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. మునగపాక మండలం నాగులపల్లి గ్రామం రామాలయంలో శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ పాల్గొని సీతారాముల కళ్యాణ మహెూత్సవాన్ని తిలకించారు. రాంబిల్లి మండలం లాలం కోడూరు రామాలయంలో సీతారామ కళ్యాణ మహెూత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బూరెలు తయారుచేస్తున్న స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి



- మిగతా 6లో

## శ్రీరామనవమి సందర్భంగా ఉరుసోత్సవం





విశాఖపట్నం , మార్చి 6 ప్రభాతవార్త శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి కల్యాణోత్సవంలో భాగంగా ఈస్ట్ షిరిడి సాయి బాబా ఆలయంలో ఉరుసోత్సవం నిర్వహించారు. ఈ ఉరుసోత్సవములో యాత్రలో రామ భక్తులతో పాటు ముస్లిం సోదరులు కూడా పాల్గొని స్వామివారి సేవను నిర్వహించారు. ఈ యాత్ర ఈస్ట్ బాబా ఆలయం వద్ద నుండి చిన్న వాల్టర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. స్వామివారి సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

### రాంకీ సీఈటీ ప్లాంట్లో విష వాయువు పీల్చి

# కాంట్రాక్టుకార్మికుడు దుర్మరణం

### రాత్రి విధులు నిర్వహిస్తుండగా ఘటన - పండుగ పూట విషాదం



అనకాపల్లి, ఏప్రిల్ 6,ప్రభాతవార్త: అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలో పండుగ పూట విషాద సంఘటన చోటు చేసుకుంది. రాంకీ సీఈటీ ప్లాంట్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుడు ఒకరు విషవాయువు పీల్చి దుర్మరణం చెందాడు. ఆదివారం జరిగిన ఈ ఘటన పై తోటి కార్మికులు తెలిపిన వివరాలు ప్రకారం.....తానాం ప్రాంతానికి చెందిన చీపురుపల్లి అప్పలనాయుడు అనే వ్యక్తి దీక్ష కన్సల్టెన్సీ ద్వారా రాంకీ ఫార్మాలో

తరువాయి 6లో..

## ఘనంగా నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు



- మిగతా 6లో

# కమనీయం సీతారాముల కళ్యాణం

## 3000 మందికి అన్నదానం



మాధవధార - ప్రభాతవార్త

శ్రీరామనవమి పురస్కరించుకొని మాధవ దారిలో వెలసిన శ్రీ కోదండ రామాలయం ఆలయంలో కమనీయంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. నారాయణరావు దంపతులు, సంతోష్ దంపతులు ఆర్థిక సహాయంతో కళ్యాణం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాధవధార తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికీ మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మాధవ యువజన సమాజం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

# గుడిలోవలో ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం





ఆనందపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

ఆనందపురం మండలంలోని గుడిలోవ విజ్ఞాన విహార్ ఆవరణలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ మధిర వెంకట రమణ శర్మ ఆధ్వర్యంలో కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చంద్రశేఖర రావు, సంతోషి కుమారి, నితీష్, శిరీషా దంపతులతో పాటు 43 మంది దంపతులు సామూహిక కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వ కళా పరిషత్ విశ్రాంత ఆచార్యులు, వేద పండితులు అయిన అక్కుబట్ల శర్మ ప్రవచిస్తూ రామ కథను వినడం వలన పాపాలు తొలగి పోతాయని అన్నారు. రామనామ జపాన్ని జపిస్తే పిల్లలకు విజ్ఞానం పెరిగి మంచి వ్యక్తులుగా తీర్చిదిద్ద పడతారని చెప్పారు. అనంతరం ఉత్సవ మూర్తులను గ్రామ పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహక కమిటీ సభ్యుడు బాలి రవి, వ్యవస్థాపక ప్రముఖ్ అప్పలరాజు, కోశాధికారి గాదు వెంకటప్పుడు, సేవా ప్రముఖ్ కవిటి కేశవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**హరే కృష్ణ వైకుంఠ మందిరంలో**

మండలంలోని గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠం లో శ్రీ శ్రీ రాధా మధన మోహన్ మందిరములో శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకను అంగరంగ వైభోగంగా భక్తుల సమక్షములో నిర్వహించారు.కార్యక్రమ అనంతరం భక్తులకు శ్రీ రామ చంద్రుని ప్రాముఖ్యతను గురించి శ్రీ నిష్కించిన భక్త దాస భక్తులకు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీ అంబరీష దాస పాల్గొన్నారు.

# కళ్యాణం .. కమనీయం

**ముల్లోకాలు మురిసేలా సీతారాముల కల్యాణం - పులకరించిన భక్తజనం**

**భక్తి పారవశ్యంలో ఓలలాడిన శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ప్రాంగణం**

**జై శ్రీరామ్.. జై జై శ్రీరామ్ నామస్మరణలతో రాములోరిని పురవీధుల్లో ఊరేగింపు**



(మధురవాడ - ప్రభాత వార్త):

జగదానంద కారకుడు, జగదభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే భద్రాద్రి రాములోరి కల్యాణ వేడుక కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. శ్రీ విజయదుర్గా దేవి ఆలయం మరియు భక్తుల తరపున బంగారు అశోక్ కుమార్,ఝాన్సీ దంపతులు,వంకాయల సాయి కుమార్,సాయి ప్రవల్లిక దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవదేవుడి కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారు.లోక కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణం విశాఖ నగరంలోని మధురవాడ ట్రైలర్స్ కోలనీలో వేంచేసియున్న శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త బంగారు సుబ్బారావు లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సాగింది. కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఆలయ పురోహితులు శ్రీకాంత్ శర్మ పర్యవేక్షణలో వేద పండితులు వేదమంత్రోచ్చారణల నడుమ కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మొదట మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.కల్యాణ క్రతువులో తిరుకల్యాణానికి సంకల్పం పలికి సర్వవిఘ్న శాంతికి విశ్వక్సేన ఆరాధన నిర్వహించారు. ఆ తర్వాత కల్యాణానికి ఉపయోగించే సామాగ్రికి సంప్రోక్షణ తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోక్త్రధారణ చేశారు. 12 దర్భలతో ప్రత్యేకంగా అల్లిన తాడును సీతమ్మవారి నడుముకు అలంకరించారు. యోక్త్రధారణ చేయడం ద్వారా గర్భస్థ దోషాలు తొలగుతాయని చెబుతారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి స్వామి గృహస్థ ధర్మం కోసం యజ్ఞోప వితరణ చేసి, కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందించారు. శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువనిపెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. పలు అభరణాలను స్వామి, అమ్మవారికి అలంకరించారు.కల్యాణ వైభవాన్ని చాటిచెప్పేలా చూర్ణికను పఠించిన అనంతరం వేద మంత్రోచ్చరణాలు మారుమోగుతుండగా జీలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. జగత్ కల్యాణ శుభ సన్నివేశాన్ని కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. లోకమంతా వేయికళ్లతో ఎదురుచూసిన సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు. జగదభిరాముడు మూడుముళ్లు వేసిన క్షణాన ముల్లోకాలు మురిశాయి. తరలివచ్చిన భక్తుల రామనామస్మరణ మధ్య ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు.రాముడు దోసిట తలంబ్రాలు నీలపురాసులుగా జానకి దోసిట తలంబ్రాలు మనిమాణిక్యాలై సాక్షాత్కరించిన వేళ శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంలో ఓలలాడింది.. తలంబ్రాల కార్యక్రమం ముగిసిన తర్వాత సీతమ్మ చీరకు, రామయ్య పంచె / ధోతితో కలుపుతూ బ్రహ్మముడి వేశారు. అనంతరం మంగళ హారతి అందించారు.. బ్రహ్మముడి అనంతరం కల్యాణం ముగించుకున్న సీతారాములను వేడుకగా పల్లకీలో పురవీధుల్లో ఊరేగించారు.. అనంతరం భక్తులకు పానకం ,ప్రసాద వితరణ గావించారు ..ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు వంకాయల మారుతి ప్రసాద్,ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు ప్రకాష్, తెంటు మాధవి,వట్టికుల నాగమ్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# కన్నులపండుగగా శ్రీసీతారాముల కల్యాణ వైభోగం



గాజువాక,ఏప్రిల్ 6,ప్రభాతవార్త :

జీవీఎంసీ 87వ వార్డ్ కణితి కలిగా వీధిలో శ్రీ శ్రీ శ్రీ గణపతి సాయినాథ్ సహిత అభయ కోదండ రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రాలతో,సన్నాయి మేళాలతో అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, వార్డ్ కార్పొరేటర్ బోడా జగన్, బి ఎస్ టి సి నాయకులు మంత్రి రాజశేఖర్, రమణ మూర్తిలు పాల్గొని రాముని దర్శించుకుని సీతారాముల వారి కళ్యాణి వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మానికి ప్రతి రూపం శ్రీ రాముడు అని,ఇచ్చిన మాట తప్పని మహోన్నతుడు, తండ్రి మాట జవదాటని ఆదర్శ మూర్తి శ్రీరాముడు అని అన్నారు. అనంతరం నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కమిటీ చైర్మన్ ఎస్ఎన్ విజయకుమార్‌రాజు, ఆలయ కమిటీ సభ్యులు ప్రగడ వేణుబాబు, ప్రగడ శ్రీనివాస్,ప్రగడ శంకర్రావు, బొద్దు గోవిందా, దుర్గను దాసప్పలు, ఎస్ వి నారాయణ, బొద్దు సన్యాసిరావు, ముద్దుల దామోదర్, బదగల రాము, బొద్ద వెంకట సూరి, దాకా సత్తిబాబు, బొద్ద సూరి, ప్రగడ అప్పలనాయుడు, ప్రగడ గోవిందరాజులు, ప్రగడ సన్యాసిరావు, పూడి శ్రీను, రమేష్, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# 62వ వార్డులో ఘనంగా అన్న సమారాధన



గాజువాక,ఏప్రిల్ 6,ప్రభాతవార్త:

జీవీఎంసీ 62 వ వార్డ్ శ్రీహరి పురం గ్రామం లో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ రామ నవమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు,శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డ్ టీడీపీ అధ్యక్షులు మజ్జి మారినాయుడు పాల్గొన్నారు. శ్రీహరి పురం గ్రామ కమిటీ,గ్రామ ప్రజలు సహాయ సహకారం లతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొప్ప సన్యాసి రావు,గ్రామ అధ్యక్షులు జొరిడి గంగరాజు ,మొండ నీలం రాజు ,గ్రామకమిటీ సభ్యులు,భక్తులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# బాబా ఆలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



చినగదిలి , ఏప్రిల్ 6 , ప్రభాతవార్త:

చినగదిలి శ్రీ సాయి శిరిడీ సాయిబాబా ఆలయంలో శ్రీరామ కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ రేలంగి సోమన్నారాయణ దంపతులు వధూవరుల తరుపున, ఏయూ జాయింట్ రిజిస్ట్రార్ బిల్లీ గడార రాజు దంపతులు వరుని తరుపున వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ వానపల్లి అప్పారావు, ఉత్సవ నిర్వాహకులు బుద్దిగ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విశేష సంఖ్యలో భక్తులు హాజరై, వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



ఆనందపురం ఏప్రిల్ 6 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వెల్లంకి పార్టీ కార్యాలయంలో విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, వెల్లంకి గ్రామంలో బూత్ అధ్యక్షులు పి.సాయి కిషోర్, గంబీరం పంచాయతీ దుక్కవాని పాలెంలో బూత్ అధ్యక్షులు అడ్డూరు సురేష్, 45వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాలను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షురాలు పిల్లా విజయ ముఖ్య అతిథిగా హాజరు కాగా మండల ఇన్చార్జి కె.యన్.పి.చక్రవర్తి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, బిజెపి మాజీ మండలా ధ్యక్షులు మీసాల రాము నాయుడు పాల్గొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి, ఎల్ కె అద్వానీ పార్టీ కి చేసిన సేవలను కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ మూడుసార్లు అధికారంలోనికి వచ్చిందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మాద బత్తుల బుజ్జి, పిల్లా సూర్యనారాయణ, పాండ్రంగి గోవింద, మండల ప్రధాన కార్యదర్శి దంగేటి పెంట జోగ శివ వెంకట రత్నం, మండల కార్య దర్శులు అడ్డూరి ఆనంద్, బోర శ్రీను, డి.వి.ఎస్.భాస్కర్ వర్మ మండల యువ మోర్చ మండల అధ్యక్షులు మల్లారపు కృష్ణ, మండల ఎస్సీ మోర్చ అధ్యక్షులు మొహమ్మద్ ఈర్షాద్ ఆలీ, మైనారిటీ మోర్చ మండల అధ్యక్షులు,బిజెపి నాయకులు,పి. కనకరావు,కె.వి.వి.సూర్యనారాణ, తాటిశెట్టి భాను, పి.క్రాంతి, శంకర్ గురు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మనాభం మండలంలో వైభవంగా సీతారాముల కళ్యాణం





పద్మనాభం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

శ్రీరామనవమిని పురష్కరించుకొని మండలంలో వివిధ గ్రామాలలో ఆదివారం సీతారాముల కళ్యాణంను ప్రజలు,రైతులు అత్యంత వైభవంగా నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురవాలని , పాడిపంటలు బాగా పండాలని రైతులు రాములవారికి ప్రత్యేక పూజలు చేసారు. అయితే మండలంలో 22 గ్రామ పంచాయితీలలో ఉన్న రామాలయాలు భక్తులతో కళకళలాడాయి. ఈ సందర్భంగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అన్ని గ్రామాల రామాలయాలలో సీతారామ కళ్యాణంను వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ జరిపించారు.అలాగే కృష్ణాపురం, పొట్నూరు, అనంతవరం, రెడ్డిపల్లి, పెంట, గందవరం ,విలాసఖానపాలెం గ్రామాలలో అన్నదానం నిర్వహించారు.

# పద్మనాభం మండలంలో ఘనంగా బి.జె.పి.ఆవిర్భావ దినోత్సవం



పద్మనాభం, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:

మండలంలో వివిధ గ్రామాలలో మండల బి.జె.పి.అధ్యక్షురాలు టి.నాగమణి ఆధ్వర్యంలో ఆదివారం బి.జె.పి.46 వ ఆవిర్భావ దినోత్సవంను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మనాభంలో ఉన్న పార్టీ కార్యాలయం, రెడ్డిపల్లి, కుర్రపల్లి, పాండ్రంగి, రేవిడి, కొవ్వాడ తదితర గ్రామాలలో పార్టీ జెండాలను నాగమణి ఎగురవేసారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర బిజెపి వైద్య విభాగ కన్వీనర్ ఆర్.రవికుమార్ మాట్లాడుతూ పార్లమెంటులో ఇద్దరు ఎంపిలతో ప్రారంభమైన పార్టీ నేడు మహాశక్తిగా ఎదిగిందని అన్నారు. కార్యకర్తలే పార్టీకి పునాదులని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు,వెంకటరావు,సోమేశ్వరరావు, పేరాజు, గౌరిరెడ్డి పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం



గాజువాక,ఏప్రిల్ 6,ప్రభాతవార్త:

హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ శ్రీరామనవమని గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు అన్నారు. జీవీఎంసీ 72 వార్డు పాతకర్ణవాని పాలెం లో ఉన్న రామాలయం లో బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు, జ్యోతి దంపతులు సతీసమేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ శ్రీరాముడు పుట్టినరోజు ని, కల్యాణ పర్వాన్ని శ్రీరామనవమి గా పిలుచుకుంటాం అన్నారు. శ్రీరాముడు లోక కళ్యాణార్థం రామచంద్రుని అవతారం ఎత్తి లోకానికి ఎన్నో విలువలు నేర్పించారని, ఎంతో ఆదర్శప్రాయమైన జీవితాన్ని ప్రజలకు చూపించారు అన్నారు. ఒకే మాట ఒకే బాట అన్నట్టుగా సాగిన శ్రీ రామచంద్ర జీవితం నేటికీ ఎంతో మందికి అనుసరణీయంగా మారింది అన్నారు. గత 18 సవంత్సరాలు గా మా కోలనీ శ్రీ రామ ఆలయం లో మా చేతులు మీదుగా కళ్యాణం నిర్వహించడం మా అదృష్టం అన్నారు.ఉదయం నుండే స్వామి వారికి ప్రత్యేక పూజలు, హొమాలు, అర్చనలు, నిర్వహిస్తున్నాము అని సాయింత్రం స్వామి వారి పురవీధుల్లో ఊరేగింపు ఉంటుంది అని అన్నారు. అనంతరం కమిటీ పెద్దలు కరణం కనకారావు , సిరసపల్లి అప్పారావు,కరణంరెడ్డి రాము, నూకరాజు తదితరులు 5000 మందికి అన్న ప్రసాదం పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు కరణం రామకృష్ణ,గొంతిన దేముడు,సురేష్ ,బిజెపి నాయకులు గూటూరు శంకరరావు , నాగేశ్వరరావు, దిలీప్,రమణ,భువనేశ్వరి,పద్మ, రోహిణి, పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న రెయ్యి వెంకటరమణ



మాధవధార :ఏప్రిల్ 06 ప్రభాతవార్త

జీవీఎంసీ 51వ వార్డు గాంధీనగర్ -2 యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆయన చేతుల మీదుగా శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించి,కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. శ్రీరాముని దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆయన చేతుల మీదుగా ప్రసాదం పంపిణీ చేశారు.కార్యక్రమంలో తిరుమలరావు,దమయంతి,శ్యామ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం



జగదాంబ ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఆర్కేబీచ్ పాండురంగాపురం దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీ రుక్మిణి సమేత శ్రీ ప్రసన్న పాండురంగ స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణం మంగళధ్వని వేద మంత్రములతో అత్యంత వైభవంగా జరిగింది . ఈ కళ్యాణోత్సవంలో వేలాది సంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా జరిగిన శ్రీ సీతా రాముల కల్యాణోత్సవాన్ని కనులారా తిలకించి శ్రీరాముల వారి పానకం, అనంతరం మూడువేల మంది భక్తులకు ప్రసాదం అందజేశారు. సాయి సురేఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ స్కూల్ ఆఫ్ కూచిపూడి ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థినిలు శ్రీరామదాసు సంకీర్తనలకు, అన్నమాచార్య సంకీర్తనలకు కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేసి అందర్నీ ఆకట్టుకున్నారు . ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఏ దేవుళ్ళు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , ఆలయ అర్చకులు శ్రీరామశర్మ , సంస్థ అధినేత్రి ఏ భానురేఖ విద్యార్థులు తల్లిదండ్రులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు . అనంతరం ఆలయ ఈవో ఏ దేవుళ్ళు కళాకారులకు ప్రశంసా పత్రాలను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు

# తగరపువలస జ్యూట్ మిల్ రామాలయంలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం





తగరపువలస ఏప్రిల్ 6 ప్రభాతవార్త

సీతారాముల కళ్యాణం ఉత్సవంలో భాగంగా శ్రీరామనవమిని పురస్కరించుకొని తగరపువలస జ్యూట్ మిల్ రామాలయంలో సీతారాముల కల్యాణ వేడుక కన్నుల పండుగగా జరిగింది. ఆలయ ధర్మకర్త కేకే. భజోరియా ఆదేశాల మేరకు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు వేలుపూడి.వెంకటసుబ్బారావు మరియు రామ్ కుమార్ ల పర్యవేక్షణలో భారీ ఏర్పాట్ల నడుమ ఎం. అప్పారావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణ వేడుకల్లో 15 జంటలతో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణం ఆలయ అర్చకులు దేవరకొండ. శ్రీనివాస శర్మ దాదాపు రెండు గంటలపాటు కళ్యాణ మహోత్సవం జరిపించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన భక్తులకు అక్కడ నిర్వాహకులు వడపప్పు, పానకం సాంప్రదాయపద్ధంగా భక్తులకు పంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకురాలు వేలుపూడి. సరోజిని, జ్యూట్ మాజీ అధికారి మాదాబత్తుల. కాళిదాసు, రంగూరి. రాంబాబు, జీరు. వెంకటరెడ్డి, మణికంఠ స్వీట్స్ అధినేత నాగరాజు, ఎస్. రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కనులు విందుగా సింహాచలంలో శ్రీ రామ నవమి మహోత్సవాలు



సింహాచలం, ప్రభాతవార్త ఏప్రిల్ 6....

సింహాచలం అప్పన్న పాదాల చెంత వెలసి ఉన్న అడవి వరం, విజనగరిపాలెం, చాకరాయకొండ, సింహపురి లేఔట్ గ్రామం లో శ్రీ రామ నవమి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవం గా నిర్వహించారు.. కొండ దిగువన రామాలయం వీధి లో ఉన్న పురాతన శ్రీ సీతా రామాలయం లో సీతా రాములు కల్యాణ మహోత్సవం ఘనంగా జరిపించారు.98వ కార్పొరేట్ పీ.వీ .నరసింహం ,జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు దంపతులు పాల్గొని సీతా రాములు ను దర్శించు కున్నారు. అన్న దానము కు 15 వేలు విరాళము కోమటి వీధి లో అన్నసమారాధన కు రూ, 11 వేలు, చాకి రేవు కొండవద్ద విరాళాలు అందించారు.. ధర్మమే గొప్పదని, ఏ గొప్ప గుణం గురించి చెప్పాలన్నా శ్రీరాముడినే ప్రతిరూపంగా చూపిస్తుంది మన భారతీయ సమాజం అని ఇచ్చిన మాటకు కట్టుబడి జనరంజక పాలన సాగించిన గొప్ప ప్రజాపాలకుడు శ్రీరాముడు అని గంట్ల శ్రీను బాబు పేర్కొన్నారు..హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం, కష్టంలో కలిసి నడవాలన్నది సీతతత్వం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ధర్మ సంస్థాపన, లోక కల్యాణం కోసం ఎన్నో కష్టాలకోర్చిన శ్రీ సీతారాములు ఎప్పటికి మనందరికీ ఆదర్శం అని అందరికీ ఆదర్శప్రాయుడు శ్రీరామచంద్రుడు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు పంచదార శ్రీనివాసరావు, పట్నాల ధర్మ, యూత్ ప్రెసిడెంట్ గుసిడి అవినాష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఓక్రిడ్జ్ విశాఖపట్నం - 2025 బ్యాచ్ గ్రాడ్యుయేషన్ వేడుకలు









తగరపువలస ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, విశాఖపట్నం , గ్రేడ్ 12 CBSE మరియు ఇంటర్నేషనల్ బాకలౌరియట్ డిప్లొమా ప్రోగ్రాం (IBDP) విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శోభాయాత్రతో ప్రారంభమైంది, దీంట్లో విద్యార్థులు ఉపాధ్యాయుల సాన్నిధ్యంలో వేడుక ప్రాంగణంలోకి ప్రవేశించారు. అనంతరం జరిగిన నృత్య ప్రదర్శన, వేడుకలు ఆసక్తికరంగా అందరినీ అలరించాయి.ఈ సందర్భంగా, CBSE మరియు IBDP ప్రోగ్రాముల నుండి ఒక్కొక్కరు వాలెడిక్టోరియన్‌గా సత్కరించబడ్డారు. విద్యా ప్రావీణ్యం పొందిన విద్యార్థులు పురస్కారాలు అందుకున్నారు. వాలెడిక్టోరియన్లు తమకు ఓక్రిడ్జ్‌లో గడిచిన రోజులను గుర్తు చేసుకుంటూ, ఉపాధ్యాయులు మరియు సహచరుల పట్ల విద్యార్థి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. వారు ఎదుగుదల, సహనం మరియు భవిష్యత్తుపై తామెరిగిన విలువైన పాఠాలను గుర్తు చేసుకొని వారి అనుభవాన్ని పంచుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ శైలా భామిడిపాటి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ2025 బ్యాచ్ విద్యార్థుల అకడెమిక్ మరియు వ్యక్తిగత విజయాలను ప్రస్తావిస్తూ, ధర్మబద్ధత మరియు దయా గుణాల ప్రాధాన్యాన్ని వివరించారు. విద్యార్థులు తమ ఉత్సాహం మరియు శక్తిని విశ్వాసంతో ప్రపంచం వైపు తీసుకెళ్లాలని ఆమె సూచించారు. అనంతరం ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టోఫర్ షార్ట్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు దశను విశాల దృక్కోణంతో స్వీకరించాలని, ప్రతి అవకాశాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో విజయం సాధించేందుకు గౌరవం మరియు నిరంతర శ్రమ ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ కఠోర శ్రమతో విద్యార్థులకు విజయాలు...






తగరపువలస ఏప్రిల్ 6 ప్రభాతవార్త


స్థానిక సంగివలస శశి క్యాంపస్ నందు ఆదివారం 6 7 8 9 10 మరియు 10 o1 చేరగోరు విద్యార్థుల కొరకు ఐఐటి నీట్ విద్యపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు సుమారు 5000 మంది వరకు విద్యార్థిని విద్యార్థులు వారు తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సదస్సులో ముందుగా శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి. వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని అప్పుడే విద్యలో విజయాలతో పాటు తాను అనుకున్నా లక్ష్యాన్ని చేరుకోగలుగుతారని, తల్లిదండ్రులు కూడా ప్రేమ చూపించవచ్చుగాని అతిగారాబం చేయరాదన్నారు. పక్కవారి ఫలితాలతో పోల్చి విద్యార్థి నైతికతను తగ్గించరాదనీ ఆయన చెప్పారు. అనంతరం శశి సంస్థల వైస్ చైర్మన్ మేక.నరేంద్రకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఐఐటి నీట్ లలో ర్యాంకు సాధించేలా తమ అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం చే ప్రణాళిక బద్ధమైన కోచింగ్ ఇస్తున్నామని, క్లాసులో తక్కువ మంది విద్యార్థులతో ప్రతి విషయం అర్థం అయ్యేలా వివరించడం జరుగుతుందని, తమ విద్యార్థులు పోటీ మరియు పబ్లిక్ పరీక్షలలో అందుకే రాణిస్తున్నారనీ, జాతీయస్థాయి %××ు ా×జుజుజు చీ×ు చీజుజు% లలో ప్రతి ముగ్గురు లో ఒకరు సీటు మా విద్యా సంస్థ ద్వారా సాధిస్తున్నారనీ, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతో పాటు వారు డిస్టర్బ్ కాకుండా చూడడం వలనే ప్రతి విద్యార్థి విజయాలను కైవసం చేసుకుంటున్నారనీ, గురువులతో పాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థి చదువుపై శ్రద్ధ పెట్టేలా చూడాలనీ, సెల్ఫోన్ మరియు ఇతర మధ్యమాలకు దూరంగా విద్యార్థులు ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో తల్లిదండ్రులు ఐఐటి నీట్ విద్యార్థులపై అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో శశి విద్యాసంస్థల డైరెక్టర్ బూరుగుపల్లి.రాధా రాణి, విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేక. క్రాంతిసుధా, విశాఖపట్నం క్యాంపస్ ఇన్చార్జ్ వి.శ్రీనివాస్ రెడ్డి, శశి పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవంపై అవగాహన కార్యక్రమం

జగదాంబ ఏప్రిల్ 6 ప్రభాతవార్త

నేడు 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ వైద్యులు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ ఫిజిషియన్ డాక్టర్. జి త్రివేణి రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుతారన్నారు.ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా కొన్నిరకాల జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆధునిక జీవన శైలిలో సౌకర్యాలతో పాటు సమస్యలను కూడా పెంచుకుంటున్నాం అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' సందర్భంగా ఆహారపు అలవాట్లు, కూర్చున్న చోటే అన్ని పనులు జరగడం, చాలీ చాలని నిద్ర వీటన్నింటి కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్నాం.మన జీవన శైలిలో మార్పులు, వాటి వల్ల వస్తున్న సమస్యలు, నివారణ చర్యలేంటో తెలుసుకోవాలి . దీనిలో భాగంగా తెల్లవారుజామునే నిద్రలేవడం, రాత్రి త్వరగా పడుకోవడం, ప్రకృతిని ఆస్వాదిస్తూ రోజంతా ఒళ్లు వంచి పనులు చేసుకోవటం. గాడి తప్పిన మన జీవినశైలి, అదుపు తప్పిన ఆహారపు అలవాట్ల, వత్తిడి కారణంగా దయాబెటీస్,హై బీపీ (రక్తపోటు), గుండె జబ్బులు, ఊబకాయం వంటి అనేక జబ్బుల బారిన పడుతున్నాంమన్నారు.జనరల్ ఫిజిషియన్ డాక్టర్. మేఘనాథ్ యెన్ని మాట్లాడుతూ సహజ సిద్ధమైన ఆహారాలు, సంప్రదాయక వంటలు పూర్తిగా కనుమురుగు అయిపోయాయి. అంతే కాదు సమయానికి తినడం దాదాపు మర్చిపోయామనే చెప్పొచ్చు. కానీ నిశ్చల జీవితం, వ్యాయామం లేకపోవడం, మానసిక అలసట, ఒత్తిడి, ఆందోళన రూపంలో మన ఆరోగ్యాన్ని నాశనం చేస్తోంది.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం



గాజువాక,ఏప్రిల్ 6,ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. మారుతీ సర్కిల్ సమీపంలో ఆదివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. మల్కాపురానికి చెందిన సత్య నారాయణ స్కూటీపై కుమార్తె ఇంటికి డాక్యార్డ్ నుంచి మారుతీ సర్కిల్ మీదుగా వెళుతుండగా కొత్త పెట్రోల్ బంక్ వద్ద స్కూటీని టిప్పర్ ఢీకొట్టడంతో సత్య నారాయణ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎయిర్ పోర్ట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని కె జి హెచ్ కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని,పూర్తి వివరాలు తెలియవలసి ఉందని పోలీసులు తెలిపారు.

# కమనీయం సీతారాముల కళ్యాణం



కసింకోట, ఏప్రిల్ 6, ప్రభాతవార్తబీ

శ్రీరామనవమి వేడుకలు కసింకోటలో ఆదివారం ఘనంగా జరిగాయి. కసింకోట శ్రీ కోదండరామ ఆలయంలో శ్రీమన్ రేజేటి రామాచార్యులు, రేజేటి మారుతి, దేవాదాయ శాఖ కార్యనిర్వాహ కార్యదర్శి వివిఎస్ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారి ఆలయంలో ఆదివారం ఉదయం నుండి సీతారాముల వారికి ప్రత్యేక పూజలు జరిపించారు అనంతరం కళ్యాణ మండపంలో శ్రీ సీతారాముల వారికి అత్యంత వైభవంగా వేదమంత్రాల సాక్షిగా కళ్యాణం జరిపించారు. స్వామి వారి కళ్యాణం లో భక్తులు అధికంగా పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. గోవిందరావు కాలనీ నుండి మహిళ భక్తులు సీతారాముల వారికి సారే సమర్పించారు. శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు రేజేటి మారుతి, దేవదాయ శాఖ ఈవో సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ కోదండ రామాలయంలో పూర్వ వైభవంగా మారుతి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం జరిపించడంతో మారుతిని కసింకోట ప్రజలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తాకాసి కృష్ణ, రెడ్డి త్రినాథ్ కందాల జగన్నాథరావు, సీప్టి అప్పారావు, వేగిరామరాజు, సూరిశెట్టి సూర్య తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం..



ఎలమంచిలి ఏప్రిల్ 06, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోను మండల పరిధిలో శ్రీరామనవమి సందర్భముగా సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాకి వాని వీధిలో గల సీతారాముల దేవాలయంలో నూ, పాత వీధి, ఎన్టీఆర్ కాలనీలోని, కొత్తపేట సీతారామ కళ్యాణమ దేవాలయాల్లో సీతారాముల కళ్యాణం ఎంతో వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం అనంతరం భక్తులకు భారీ అన్న సమరాధనా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కాకి వాని వీధిలో గల సీతారాముల కళ్యాణ మహోత్సవం బోద్ధపు నాగు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ ఉత్సవాలలో భారీగా భక్తుల పాల్గొని సీతారాముల కళ్యాణం నిర్వహించారు. పాత వీధి ఎల్లపు అయోధ్య నాగరాజు ఆధ్వర్యంలోనూ ఎన్టీఆర్ కాలనీలోని బొడ్డేటి సురేష్ ఆధ్వర్యంలోనూ ఏర్పాటు చేసిన ఈ కళ్యాణ మహోత్సవాలలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి సాయంత్రం సీతారాముల విగ్రహాలను పట్టణ వీధుల్లో కోలాటాలు నేలవేషాలతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కిలాడి అప్పన్న, ఈత్తంశెట్టి శ్రీనివాసరావు,పిల్లా సత్తిబాబు, ఆదారి శివ, మూర్తి, భారీగా భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



ఎలమంచిలి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త :

పట్టణంలోని భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణ అధ్యక్షులు బోద్ధపు శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం బీజేపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతీ కార్యకర్త క్షేత్రస్థాయిలో గ్రామాలకు వెళ్లి బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కో కన్వీనర్ నక్క శంకర్, బిజెపి టౌన్ పార్టీ జనరల్ సెక్రెటరీ సుందరపు బాబ్జి, టౌన్ పార్టీ కోశాధికారి సంతోష్ కుమార్, టౌన్ పార్టీ కార్యదర్శి విశ్వనాథ రాజు, జిల్లా ఓబీసీ జనరల్ సెక్రటరీ పెట్టదాసు బాబు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గుర్రాల నాగేష్, 28వ వార్డ్ ఇంచార్జ్ ఈశ్వరరావు, కామేశ్వరరావు, కనకరాజు, లక్ష్మణరావు, జయంత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



పాయకరావుపేట ఏప్రిల్ 06 ప్రభాతవార్త:

శ్రీరామనవమి సందర్భంగా పాయకరావుపేట పేరంటాలమ్మ గుడి వద్ద రామాలయంలో శ్రీ సీతారాములవారిని దర్శించుకుని ఆశీర్వాదములు తీసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించిన పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు టౌన్ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీ ను చింతకాయల రాంబాబు మలిపెద్ది వెంకటరమణ వేములపూడి అప్పారావు జురెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు

## దేవాలయాలలో సీసీ కెమెరాలు అమర్చాలి

### కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు



కసింకోట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

మండలంలోని గల గ్రామాలలో ఉన్న ఆలయాలలో గ్రామస్తులు లేదా ఉత్సవ కమిటీ వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు పిలుపునిచ్చారు. సీసీ కెమెరాలు అమర్చడం వలన ఆలయాలలో దొంగతనాలకు, దోపిడీలకు తావుండదని అన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసే బాధ్యత యువత పైనే ఉందన్నారు. గ్రామాలలో యువత సమాజ హిత కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల వలన గ్రామాలలో హింసాత్మక సంఘటనలు జరగకుండా ఉంటాయన్నారు. మండల ప్రజలు పోలీసు వారికి సహకరించాలన్నారు. పోలీసులు ప్రజల రక్షణకై పని చేస్తున్నారని సిఐ స్వామి నాయుడు చెప్పారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అనకాపల్లి, ఏప్రిల్ 6, ప్రభాత వార్త:

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునగపాక మండల పార్టీ అధ్యక్షుడు మళ్ల కాలేశ్వరరావు మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగిందని అన్నారు. పార్టీ 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై, నేడు 15 రాష్ట్రాలలో అధికారంలో ఉన్నామంటే, కోట్లాది మంది కార్యకర్తల నిబద్ధత, జాతీయభావం కారణమన్నారు. పార్టీకోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు, కార్యకర్తలందరిని స్మరణ చేసుకుంటూ "పార్టీ ఆవిర్భావ దినోత్సవ%శు%ె జరుపుకుంటున్నామని తెలిపారు. నాగులపల్లి, ఉమ్మలాడ, తోటాడ, వాడ్రాపల్లి, నారాయుడుపాలెం, ములపేట, అరబుపాలెం, కారకాపల్లి గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరణలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమం%శు%ె లో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొద్దెడ భాస్కర రావు, మండల కార్యదర్శి పల్లి జ్యోతిష్ కుమార్, శరగడం జగన్మోహనరావు గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న బుద్ద



అనకాపల్లి, ఏప్రిల్ 6, ప్రభాత వార్త :

సీతారాముల కళ్యాణం పురస్కరించుకొని పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీష్ పాల్గొన్నారు. రింగ్ రోడ్డు నెయ్యిల వీధి సీతారామ దేవస్థానం, కొత్త వీధి సీతారామ దేవస్థానం, గొల్ల వీధి రామాలయం, పూడిమడక రోడ్డు రాముల వారి దేవస్థానం, చేపల బజారు శ్రీరామ దేవస్థానం, ముత్రాస్ కాలనీ సీతారామ దేవస్థానం, చిన్న రామస్వామి సీతారామస్వామి దేవస్థానం, పెద్దరామస్వామి సీతారామస్వామి వారి దేవస్థానం లలో జరుగుతున్న కళ్యాణోత్సవాలలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణం దేశ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసపల్లి సన్యాసిరావు తాతారావు గణేష్ కోడూరు శ్రీనాథ్ రేబాక శివాజీ అప్పారావు కొణ్ణు రామకృష్ణ బోలె వెంకటరావు కొణికల బాబూరావు శిల్ప ప్రసాద దూలం ప్రసాద్ విల్లూరి మహాలక్ష్మి నాయుడు విల్లూరి పైడారావు తదితరులు పాల్గొన్నారు.

## మంగళ్ దీప్ త్రీ ఇన్ వన్ ఐదు అడుగుల అగరబత్తిని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి...



ఎలమంచిలి ,ఏప్రిల్06, ప్రభాతవార్త:

పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో వెలసిన రామాలయం వద్ద సీతారాముల కళ్యాణ మహోత్సవ సందర్భంగా రాజేష్ ఎంటర్ప్రైజెస్ పివి నాయుడు మంగళదీప్ త్రీ ఇన్ వన్ ఐదు అడుగుల అగర్బత్తిని మునిసిపల్ చైర్ పర్సన్ పిల్లారమాకుమారి ప్రారంభించారు. సీతారాముల కళ్యాణోత్సవం తిలకించటానికి వచ్చిన భక్తులు ఐదు అడుగుల అగరబత్తిని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ ఎంటర్ప్రైజెస్ చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన నూకాంబిక ఆలయం



అనకాపల్లి, ఏప్రిల్ 6, ప్రభాత వార్త :

ఉత్తరాంధ్ర ఇలవేల్పు గవరపాలెం లోవెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్ లో భక్తులకు త్రాగునీరు, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ సహాయ కమిషనర్ వెంపల రాంబాబు, ఆలయ మాజీ ధర్మకర్త బీఎస్ ఎం కె జోగి నాయుడు, ఆలయ ధర్మకర్తలు సూరిసెట్టి, దాడి రవికుమార్ పాలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు,మజ్జి శ్రీనివాసరావు కొయిలు శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , కూటమి నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ట్రాఫిక్ కష్టాలు తీరవా....



ఎలమంచిలి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:

పట్టణంలోని ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ట్రాఫిక్ కష్టాలు ఇప్పటికే అదేవిధంగా కొనసాగుతూ ఉన్నాయి. పట్టణంలోకి భారీ వాహనాలు చిన్నచిన్న ఇరుకుపాటి సందుల్లోకి కూడా వెళ్ళిపోతున్నాయి వీటి వలన అడ్డుగా ఇటుగా వెళ్లే వారికి ఇబ్బందులకు తాగుతున్నారు. పట్టణంలో ప్రధానంగా పాత గవర్నమెంట్ హాస్పిటల్ ట్రాఫిక్ మరి ఎక్కువగా ఉంటుంది. సైతార పేట రోడ్డుకు వెళ్లే మార్గం కావడంతో ఇక్కడ వన్వే ఏర్పాటు చేశారు కానీ దీనిని ఎవరు సక్రమంగా ఉపయోగించడం లేదు. ఒక ప్రక్క కూరగాయల మార్కెట్ నుండి నారాయణపురం వెళ్లే రోడ్డు పరిస్థితి కూడా ఈ విధంగానే ఉంది. ప్రధానంగా ఆదివారం లక్ష్మివారం ఈ రోడ్డు మార్గం విపరీతమైన రద్దీతో ఉంటుంది. ద్విచక్ర వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయడం దీనికి మొదటి ప్రధాన సమస్య, దీంతోపాటు వన్వే ట్రాఫిక్ ను ఎవరు ఉపయోగించడం లేదు. ట్రాఫిక్ పోలీసులు గాని పట్టణ పోలీసులు గాని పూర్తిగా ట్రాఫిక్ పై దృష్టి సారించడం లేదని విమర్శలు ఎక్కువగా అనిపిస్తున్నాయి. పట్టణంలోకి పలానా సమయంలో భారీ వాహనాలు రావాలని ఉన్న దీనిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇకనైనా ట్రాఫిక్ పోలీసులు గాని పట్టణ పోలీసులు కానీ సరియైన దృష్టి సారించి ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని పలువురు కోరుకుంటున్నారు.

## డ్రైనేజీ పనులు చేపట్టండి: సిపిఎం



( నక్కపల్లి, ప్రభాతవార్త)

డొంకాడ ఎస్ కాలనీలో డ్రైనేజీ కాలువలో నీరు బయటకు వెళ్ళే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. ఆయన ఎస్.కాలనీ వాసులతో కలిసి డ్రైనేజీ కాలువలు పరిశీలించారు.గత పది నెలలు నుండి డ్రైనేజీ కాలువలు పూడిక పోయాయని, నీరు బయటకు వెళ్ళే మొదాలు కూడా పూడిక పోవడం జరిగింది, దీని కారణంగానే నీరు బయటకు వెళ్ళకుండా కాలువలో ఉండి పోవడం వలన దోమలు పెరిగిపోయాయి, దీని వలన దోమలు కుట్టి అనేక రకాలు వ్యాధులు బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువలు పూడిక తీయించి, నీరు బయటకు వెళ్ళే మొదుములు కూడా పూడిక తీయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు, నూకరాజు,నాని, గణపతి,అప్పలనర్స తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో మండల పరిధిలోని గ్రామాలలో జోరుగా మద్యం బెల్టు షాపులు...



ఎలమంచిలి ,ఏప్రిల్ 06, ప్రభాతవార్త:

ప్రభుత్వం ఒక ప్రక్కన బెల్ట్ షాపులు ఎక్కడైనా నిర్వహించిన మద్యం అక్రమంగా అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలుపుతున్న ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో గాని మండల పరిధిలో గాని మద్యం బెల్ట్ షాపులు ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని ప్రధానంగా పట్టణంలోని ప్రతి ఏరియాలోను బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి. ఇక మండల పరిధిలోని గ్రామాలలో అయితే చెప్పవలసిన పనిలేదు. ప్రభుత్వం ఆదేశించిన ఆదేశాల ప్రకారం కాకుండా ఇక్కడ మున్సిపాలిటీ విలీన గ్రామాలలో మండలాలలో బెల్ట్ షాపులకు వేలం పాటలు పెట్టి మరి కొంతమంది బెల్ట్ షాపులను దక్కించుకొని ఈస్ట రాజ్యాంగ మద్యం అమ్ముతున్నారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్న అట అధికారులు గానీ ఎవరూ పట్టించుకునే పాపానికి పోలేదు. తూ తూ మంత్రంగా బెల్టు షాపులపై ఒకటి రెండు కేసులు నమోదు చేసి ఎక్సేంజ్ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ప్రభుత్వం నియమించిన నిబంధనల ప్రకారం బెల్ట్ షాపుకు ఏ మద్యం దుకాణం నుండి మద్యం సప్లై అయిందో దానిమీద చర్యలు తీసుకోవాలి కానీ ఎలమంచిలి ఎక్సైజ్ పోలీసులు పరిధిలో ఎక్కడ ఇలాంటి దాఖలాలు కల్పించడం లేదు. ఇప్పటికైనా ఎలమంచిలి ఎక్సైజ్ పోలీసులు అధికారులు బెల్ట్ షాపులపైన వారి సప్లై చేసే మద్యం షాపులపైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. ఈ బెల్ట్ షాపుల వల్ల గ్రామాలలో సాయంత్రం వేళ మద్యం ఎప్పుడు పడితే అప్పుడు దొరకడంతో గొడవలు కూడా దారి తీసే పరిస్థితి నెలకొన్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని జంపపాలెం, సోమలింగపాలెం, కొత్తపాలెం, కొక్కిరాపల్లి, గొల్లలపాలెం, పెద్దపల్లి, మండల పరిధిలోని లైన్ కొత్తూరు, రేగుపాలెం, పురుషోత్తపురం, పోతిరెడ్డి పాలెం, పేట బయ్యవరం, ములకలాపల్లి ,గ్రామాలలో బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ ఆధ్వర్యంలో 45వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ఆదివారం నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా అధ్యక్షులు చేతుల మీదుగా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ వంటి నాయకులు అనంతరం భారతీయ జనతా ఏర్పడిందని ఏర్పడి 45 ఏళ్లలో బీజేపీ పార్టీ దేశంలోనే శక్తివంతమైన పార్టీగా ఎదగడం ప్రపంచంలోనే బిజెపి నాయకత్వాన్ని గురించి ఇతర దేశ నాయకులు గొప్పగా చెప్పుకోవడం ఒక చరిత్ర అన్నారు. బిజెపి లో ప్రతీ కార్యకర్త నిస్వార్థంగా పనిచేయడం వలన పార్టీ ఈనాడు ఈ స్థాయిలో ఉందని అన్నారు ఇటువంటి పార్టీ లో కార్యకర్తలైనందుకు చాలా సంతోషంగా గర్వం గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్దాల నాగమణి, అరుగుల లక్ష్మి, గట్టెం నానాజీ , ఈగల వెంకటేశ్వరావు , శీతల స్వామి, బంగారి శివ , ఏరిపిల్లి రమణ, గోవన్ చంద్ , బచ్చల జగదీష్, కృష్ణ , అమ్మోరయ్య, బాపినాయుడు, ప్రసాదు , తాతీలు తదితరులు పాల్గొన్నారు.

## తీరిన మంచినీటి సమస్య.. స్పందించిన అధికారులు...

### సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు..!



( నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని చందనాడ శివారు తమ్మయ్య పేట గ్రామానికి మంచినీటి సమస్య తీరింది త్రాగడానికి మంచి నీటికి ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు గత రెండు రోజుల క్రితం ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసినదే.! సిపి డబ్ల్యూ ఎస్ కోటవురట్ల మండలం గొట్టివాడ వద్ద నుంచి ఈ గ్రామానికి మంచినీరు రావాలి, ఈ గ్రామం చివరి గ్రామం కావడంతో ఎక్కువగా మంచినీరు వెళ్లకపోవడం ఒక భాగం అయితే.! మోటార్స్ కాలిపోవడం కారణంగా ఆ దశలో రెండు బోర్లు అక్కడ దెబ్బ తినడంతో వలన ఆ గ్రామానికి నీరు అందించలేకపోయామని అధికారులు చెప్పిన మాట.. దీని పట్ల స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ జెఈ నాగభూషణం పాడైన బోర్లను బాగు చేసి హుటాహుటిన గ్రామానికి త్రాగునీరు ఇచ్చే ఏర్పాట్లు చేశారు. సకాలంలో అధికారులు స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## చోడవరం పురవీధుల్లో సీతారాముల కల్యాణ ఉత్సవాలు



చోడవరం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

చోడవరం పట్టణంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవములు వీరి వీధినా ఘనంగా నిర్వహించారు తెల్లవారుజాము నుండి స్వామివారికి పంచామృత అభిషేకము విశేష అలంకరణ నిర్వహించారు శ్రీరామనామ జపంతో పురవీధులు మారు మ్రోగాయి చోడవరం వ్యాపార వీధిలో పురాతన ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో ఘనంగా సీతారాముల కల్యాణ ఉత్సవం నిర్వహించారు చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు దంపతులు పాల్గొని స్వామి వారి కళ్యాణం చేశారు అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు అలాగే చోడవరం ఎడ్ల వీధి, నౌడు వీధి, బుక్కా వీధి లలో సీతారాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు భారీగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు దంపతులు, మాజీ ఎంపీపీ పెదబాబు దంపతులు, శివాలయం చైర్మన్ సురేష్, సకురు కోటేశ్వరరావు, గర్ల్స్ హై స్కూల్ చైర్మన్ సత్తిబాబు, లక్ష్మణ్, ప్రదీప్, హనుమంతు, కోటి, టి శ్రీనివాస్, ద్వారపు రెడ్డి శ్రీనివాస్ ముఖ్య నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: రైతు సంఘం డిమాండ్



(నక్కపల్లి, ప్రభాతవార్త)

ఈదురు గాలులకు అరటి తోటల ఇరిగిపోయి నష్టం వాటిల్లిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. ఇరిగిపోయిన అరటి తోటలను రైతు సంఘం నాయకులు ఏం అప్పలరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్కపల్లి మండలం,చీడిక కొత్తూరు లో నిన్న సాయంత్రం అకస్మాత్తుగా పెద్ద ఎత్తున వచ్చిన ఈదురు గాలులు కారణంగా అరటి తోటలు విరిగిపోయి చీడిక కొత్తూరు గ్రామానికి చెందిన కౌలు రైతు వీసం నర్సింగరావు ఐదు ఎకరాలు,నగిరెడ్డి వెంకటేష్ కు చెందిన ఒక ఎకరం,గోళ్ళ నరేంద్ర కు చెందిన ఒక ఎకరం,కర్రి తమ్మారావు కు చెందిన ఎనభై సెంట్లు,కర్రి నాగేశ్వరరావు కు చెందిన రెండు ఎకరాలు వెదుళ్ళ రాజు కు చెందిన రెండు ఎకరాలు, కౌలు రైతు వీసం సత్యనారాయణ కు చెందిన రెండు ఎకరాలలో అరటి తోటలు నేల మట్టమై రైతులు అపారంగా నష్టపోవడం జరిగిందని అన్నారు. , ఎకరానికి అరటి మొక్కలు నాటిన దగ్గర నుండి అరటి గెలలు కోత దశకు వచ్చే సరికి సుమారుగా లక్ష రూపాయలు వరకు పెట్టుబడి పెట్టారు,ఈ విధంగా అకస్మాత్తుగా ఈదురు గాలులు రావడం కారణంగా రైతులు మరో వారం రెండు వారాలలో కోత దశకు వచ్చే అవకాశం ఉన్న అరటి గెలలు విరిగి పోవడం వలన ఇటువంటి సమయంలో ఇలా జరగడం వలన సర్వం నష్టపోయారన్నారు , వెంటనే ఆర్టికల్చరల్ అధికారులు, అనకాపల్లి జిల్లా కలెక్టర్, స్పందించి రైతులకు జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో అంచనా వేసి ఎకరాకు లక్ష రూపాయలు వరకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.



# ఘనంగా సీతారాముల కళ్యాణం

(నక్కపల్లి, ప్రభాత వార్త)

మండలంలోని ఉపమాక మెరక వీధి శ్రీకోదండ రామాలయంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.రామాలయం వద్ద తాత్కాలిక కళ్యాణ వేదిక ఏర్పాటు చేసి సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఉపమాక వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు.

# వాయిద్య కళాకారులకు సన్మానం



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని ఉపమాక లో మెరక వీధి శ్రీ కోదండ రామాలయం వద్ద శ్రీ శ్రీనివాస భజన భక్త సమాజం, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సప్తాహం (భజన ) ఆదివారం ఉదయం 6 గంటలకు ముగిసింది. మార్చి 30 వ తేదీ ఉదయం 6 గంటల కు ప్రారంభమైన సప్తాహం ఏప్రిల్ 6వ వ తేదీ ఉదయం 6 గంటల వరకు 7 రోజులపాటు భజన కార్యక్రమం నిర్వహించారు. సప్తాహం ముగింపు కార్యక్రమంలో భాగంగా శ్రీనివాస భజన భక్త సమాజం గురువు కేశనకుర్తి సత్తిబాబు తోపాటు, వాయిద్య కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం



(నక్కపల్లి, ప్రభాత వార్త)

మండలం కేంద్రమైన నక్కపల్లి పట్టణం బండారు వీధి, పలివెల వీధిలలో ఉన్న రామాలయాల్లో కళ్యాణం సందర్భంగా పూజ కార్యక్రమం నిర్వహించడమే కాకుండా నూతనంగా బండారు వీధిలో నిర్మించిన శ్రీకోదండ రామాలయంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.రామాలయం వద్ద తాత్కాలిక కళ్యాణ వేదిక ఏర్పాటు చేసి సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ దర్శించుకున్నారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు.

# స్వామివారికి పల్లకి వితరణ



(పాయకరావుపేట, ప్రభాతవార్త)

మండలం లోని పాల్తేరు గ్రామ మెరకవీధి రామాలయానికి ప్రముఖ న్యాయవాది దేవరవరపు రాంబాబు టేకు పల్లకీని భక్తి పూర్వకంగా సమర్పించారు. భజన బృందం మేళ తాళాలతో పల్లకిని ఊరేగిస్తూ రామాలయానికి చేరుకుని ఆలయ నిర్వాహకులకు పల్లకీని అందజేశారు. ప్రముఖ న్యాయవాది దేవవరపు రాంబాబు ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో మరో ముందడుగు వేశారు. పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామ మెరకవీధి రామాలయం ఆలయ నిర్వాహకులు గ్రామ పెద్దల కోరిక మేరకు తన వంతు సహకారాన్ని అందించారు. సీతారాముల ఊరేగింపుకు అవసరమైన టేకు పల్లకిని సొంత ఖర్చులతో తయారు చేయించి భక్తి పూర్వకంగా ఆలయానికి సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పల్లకిని భజన బృందాలతో మేళ తాళాలతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకొని వెళ్లారు అనంతరం రాంబాబు పల్లకిని సీతారాములకు భక్తి పూర్వకంగా సమర్పించి సంతోషం వ్యక్తం చేశారు.

## సబ్బవరంలో ఘనంగా శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం.



సబ్బవరం ఏప్రిల్ 6 ప్రభాతవార్త:

పెదయాతపాలెంలో గ్రామంలో వైభవంగా శ్రీరామ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుపబడింది ఈ యొక్క కార్యక్రమంలో సబ్బవరం వైస్ ఎంపీపీ శరగడం ఝాన్సీ లక్ష్మీరాణి రాము, వైస్ సర్పంచ్ వెంకట శ్రీనివాస్ ,శరగడం వెంకట్రావు, బ్రేక్ ఇన్స్పెక్టర్ శరణం కోటేశ్వరరావు, పోలమరశెట్టి అప్పారావు, శరగడం అప్పలనాయుడు ఎక్స్ ఎం పి టి సి కాళ్ల చంద్రరావు ,కాళ్ల శ్రీను ,ఆదారి వెంకీ, బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, రాపిటి తేజ ,కాళ్ల కోటేశ్వరరావు మల్ల నాగభూషణమ సరగడం నాయుడు గ్రామ ప్రజలు భక్తులు పెద్దలు పాల్గొనడం జరిగినది, రాయపుర అగ్రహారం బంగారుముపాలెం నల్ల రేగులపాలెం ద్వారక నగర్ లో పాల్గొన్న ఎంపీటీసీ సభ్యులు రాపేటి రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం మొగలిపురం గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ సీతా రాములు వారి ఆలయం నందు శ్రీరామ నవమి వేడుకలలో పాల్గొన్న పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్ అనంతరం రాములు వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి రాములు వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి కష్ట సుఖాలలో ఆ రామయ్య ఆశీస్సులు అందరి పైన ఎల్లప్పుడూ ఉండాలని , అందరూ సుభిక్షంతో మెలగాలని ఆ రాములు వారి కోరుకున్నారు ఆయనతో పాటు వైస్సార్సీపీ నాయకులు ఉప సర్పంచ్ సిరపరపు వాసు ,యడ్ల నాయుడు , ఐ డి బాబు ,ఎమ్మెల్యే దేముడు ,కరక రాము , గురి శ్రీనివాస్ ,గండి రవికుమార్ యువసైన్యం ఉన్నారు. అలాగే సబ్బవరం సబ్బవరం మండలంలో గల అన్ని గ్రామాల్లో శ్రీరాముని ఆలయాల్లో శ్రీరాముని కళ్యాణం ఘనంగా నిర్వహించి మధ్యాహ్నం కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం.. పోటెత్తిన భక్తులు



(పాయకరావుపేట ,ప్రభాతవార్త)

శ్రీరామనవమి ఉత్సవాలు పాల్తేరు గ్రామంలో ఘనంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త ప్రముఖ హైకోర్టు న్యాయవాది దేవవరపు లోవరాజు కుమారుడు దేవవరపు రాంబాబు మాధవి దంపతుల సహకారంతో కుటుంబ సభ్యులు గ్రామపెద్దలు పర్యవేక్షణలో వేద పండితులు సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు పాల్తేరు ముత్యాలమ్మ గుడి ఎదురుగా ఉన్న శ్రీ సీతారాముల ఆలయం వద్ద 6 వ తేదీ ఆదివారం సీతారాముల దివ్యకళ్యాణం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు . కుమ్మరిలోవ సచ్చిదానంద తపోవనం ఆశ్రమ నిర్వాహకులు సచ్చిదానంద సరస్వతి స్వామీజీ వారు సీతారాముల కళ్యాణ ఉత్సవాలకు విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఆలయ ధర్మకర్త హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు మాధవి దంపతులకు ఆశీస్సులు అందజేశారు. ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తూ రాంబాబు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో రామాలయం రామ భజన రామ కీర్తన జరగాలని తద్వారా విశేష శుభ ఫలితాలను పొందాలని స్వామీజీ ఆకాంక్షించారు. పురోహితులు సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం భారీ అన్న సమారాధన జరిపించారు. పాయకరావుపేట జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. పాల్తేరు,వల్లూరు, తుని,పాయకరావుపేట పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వేల సంఖ్యలో హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి తరించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.సాయంత్రం జరిగిన సీతారాముల పల్లకి ఊరేగింపులు గ్రామస్తులు పెద్దలు యువకులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. దేవవరపు లోవరాజు కుమారుడు, ఆలయ ధర్మకర్త హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు వారి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## జాగృతి సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ.



సబ్బవరం ఏప్రిల్ 6 తర్వాత వార్త

:సబ్బవరం మండలంలోసబ్బవరం. జాగృతి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడ సబ్బవరం పంచాయతీలో గల రామాలయం వద్ద జాగృతి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి కందర్ప సుజాత చేతుల మీదిగా, ఆలయ కమిటీ సభ్యులతో మజ్జిగ పంపిణి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది, శ్రీ సీతరాముల వారి దర్శనానికి మరియు శ్రీ సీతరాముల కళ్యాణికి అధిక సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు, సుమారు 2000 వేల మందికి పైగా మజ్జికను స్వీకరించి వారి ఆనందాన్ని తెలియపరిచారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జాగృతి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి కందర్ప సుజాత , ఆలయ కమిటీ సభ్యులు దంగేటి ప్రకాష్, బర్ల రమణ, కోరాడు శ్రీనివాస్, గెడ్డం కృష్ణ, గెడ్డం రామేష్, కోన సోమేశ్వర్, జాగృతి సంస్థ సీఈఓ కుమారి కె ఎల్ ఎన్ మౌక్తిక , జాగృతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే దేశాభివృద్ధి

## గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరా రావు



**పాడేరు,ఏప్రిల్6,ప్రభాతవార్త**

బీజేపీ పార్టీ అధికారం తోనే దేశం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు అన్నారు, వంటంగి పంచాయతీ, వంటంగి గ్రామం లో బీజేపీ మండల నాయకులు కొర్ర బొంజు బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో ఆయన పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నేతృత్వం లోని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో దేశ ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమం ధరి చేరుతుందని అన్నారు, దీన్ దయాల్ ఉపాధ్యాయ, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను అనుగుణంగా మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్ పాయి, ఎల్కెఅద్వానీ అడుగు జాడల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు నడిస్తూ, ప్రజలకు సంక్షేమ పథకాలు ఆర్థిక భద్రత అందిస్తున్నారని అన్నారు, దేశం కోసం ధర్మం కోసం, అనేక సంస్కరణలు బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని అందులో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, అయోధ్య రామ మందిరం వంటి చారిత్రాత్మక ఘట్టలను బీజేపీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్ష లను బీజేపీ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు, ఈ కార్యక్రమం లో రాష్ట్ర ట్రైకర్ బోర్డు సభ్యులు కూడ కృష్ణ రావు, బీజేపీ సీనియర్ నాయకులు లకే అబ్బాయి దొర,పాంగి రవి చంద్ర బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు మినుముల గోపాల పాత్రుడు, సందోరి ఉమా మహేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు,పాడేరు మండల అధ్యక్షులు రేగం మహేష్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు చాపరాయి జలపాతం- ప్రవేశం రద్దు



**డుంబ్రిగుడ, రూరల్, ఏప్రిల్ 06ప్రభాత వార్త:**

ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారిలో ఈనెల 7సోమవారం ప్రవేశాలను రద్దు చేయనున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్, ఇన్చార్జి టీడీఏ పీవో అభిషేక్ గౌడ తెలిపారు. చాపరాయి లో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనివార్య కారణాలతో ప్రవేశాన్ని రద్దు చేస్తున్నామని అన్నారు. పర్యాటకులు గమనించి రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. 8వ తేదీన పునః ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

# పవన్ పర్యటనలో ఏర్పాట్లు పూర్తి



**డుంబ్రిగుడ, రూరల్, ఏప్రిల్ 06ప్రభాత వార్త:**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండు రోజుల పర్యటనలో బాగంగా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. చాపరాయి జలవిహారిలో ముత్యాలమ్మను దర్శిస్తారు. అనంతరం గెడ్డ మీదుగా పీటీజీ గ్రామం పెదపాడుకు చేరుకుంటారు. పీఎం జన్మన్ గృహ నిర్మాణాలను పరిశీలించనున్నారు. గ్రామస్థులతో ముఖాముఖీగా మాట్లాడతారు. అక్కడి నుంచి మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో చేరుకుని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. పవన్ పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దినేష్కుమార్, జాయింట్ కలెక్టర్ అబిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పర్యవేక్షిస్తూ ముమ్మర ఏర్పాట్లను చేస్తున్నారు. చాపరాయి, పెదపాడు, సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. సభా ప్రాంగణంలో ఎనిమిది వేల మంది కూర్చునేలా చర్యలు చేపడుతున్నారు. గట్టి భద్రత మధ్య పర్యటన కొనసాగనుంది.

# మండలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**మాకవరపాలెం ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

మాకవరపాలెం మండలంలో వాడవాడల శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే ప్రతి గ్రామంలో రామాలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించి, సీతారాముల కల్యాణాన్ని చూడముచ్చటగా నిర్వహించారు. ఆలయాల్లో సీతారాముల విగ్రహాలకు అత్యంత సాంప్రదాయ పద్ధతిలో వేద పండితుల మంత్రోత్సవాల నడుమ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ జరిగింది. అకోరుపాలెం మండలంలో 30 పంచాయతీల్లో సాబాయిమానంగా జరిగిన సీతారాముల కళ్యాణం మహోత్సవంలో భక్తులు తండోపతండాలుగా వచ్చి ముక్కులు చెల్లించుకున్నారు. ప్రతి గ్రామంలో రామాలయం వద్ద జరిగిన కళ్యాణ మహోత్సవ సందర్భంగా అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.



అల్లూరి జిల్లా పాడేరుమండలం సూకురుపుట్టు సూర్యానగరం లో శ్రీ సీతారామ స్వామి కళ్యాణ వేడుక అత్యంత సంప్రదాయంగా అర్చక సంఘం అధ్యక్షులు. శ్రీ కూడ రామకృష్ణ పరమ హంస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ సేవ అన్నదానం నిర్వహించగా వందలాది మంది పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

పాడేరు పభాతవార్త

# పార్టీ కంటే దేశం ముఖ్యం.. ఇదే బీజేపీ నినాదం

**పాడేరు,ఏప్రిల్6,ప్రభాతవార్త:**



పార్టీ కంటే దేశం ముఖ్యం, ఇదే బీజేపీ నినాదం అని బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మరం శాంత కుమారి అన్నారు, ఆదివారం బీజేపీ 45 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయం మరియు లగిస పల్లి గ్రామం వద్ద జరిగిన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం లో ఆమె పాల్గొని జెండా ఆవిష్కరించారు, అనంతరం శాంత కుమారి మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు,నాటి నుండి నేటి వరకు నేషన్ ఫస్ట్ – పార్టీ సెకండ్ – సెల్ఫ్ లాస్ట్ అనే నినాదంతో ముందుకు వెలుతు అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆధారంగా పనిచేస్తూ, పార్టీ 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై, నేడు 15 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నామంటే, కోట్లాది మంది కార్యకర్తల నిబద్ధత, జాతీయభావం కారణంగానే జరిగిందన్నారు, పార్టీకోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు మరియు కార్యకర్తలందరినీ స్మరణ చేసుకుంటూ కార్యకర్తలందరికీ "పార్టీ ఆవిర్భావ దినోత్సవ"శుభాకాంక్షలు తెలిపారు, నాటి ప్రధాన మంత్రి అటల్ బీహార్ వాజ్ పాయి దగ్గర నుంచి నేటి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం లో నీ బీజేపీ ప్రభుత్వం దేశం లో అనేక సంస్కరణలు లు చేస్తూ,ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా విశేష కృషి చేస్తుందన్నారు,అందులో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా లోని మూడు నియోజకవర్గా ల్లో అన్ని గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు, అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు,ఈ కార్యక్రమం లో కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుస ఉమా మహేశ్వర రావు, రాష్ట్ర ట్రైకర్ బోర్డు సభ్యులు కూడ కృష్ణ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ, ఉపాధ్యక్షులు శరబ వేమన, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమా మహేష్, గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేపీ సీనియర్ నాయకులు లకే అబ్బాయ్ దొర, కుడుముల వెంకటరమణ,పాంగి రవిచంద్ర, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు టి సత్యవతి,జిల్లా కోశాది కారి కే ఆనంద్, పాడేరు మండల అధ్యక్షులు రేగం మహేష్,అబ్బులు, తదితరులు పాల్గొన్నారు...

# 9న బిసి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు..

## ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు



**రాజవొమ్మంగి, ఏప్రిల్ 06, ప్రభాత వార్త**

రాజవొమ్మంగి మండలంలో అన్ని గ్రామాలు నుండి బి. సి కార్పొరేషన్ రుణాల కోసం దరకాస్తు చేసుకొన్న బి. సి, ఓ సి అభ్యర్థులకు ఈనెల 9 తేదీన రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు మండల కమిటీ, బ్యాంకు మేనేజర్లు సమక్షంలో ఇంటర్వ్యూలు ప్రారంభమవుతుందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. ఈ ఇంటర్వ్యూకు జడ్డంగి బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్, రాజవొమ్మంగి యూనియన్ బ్యాంకు మేనేజర్ వస్తున్నారని ఎంపిడిఓ అన్నారు. ఈ రుణాలు కోసం 187 మంది అర్జీ చేసుకొన్నట్లు వెల్లడించారు. బ్యాంకు నిబంధనల. ప్రకారం రుణ అర్హులు జాబితా ఎంపిక జరుగుతుందని అన్నారు.

# వాడవాడలా సీతారాములు కళ్యాణం



**రాజవొమ్మంగి, ఏప్రిల్ 06, ప్రభాత వార్త**

ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. రాజవొమ్మంగి కమ్మరపేటలో గల శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మిరియాల అప్పన్నబాబు, వెంకటలక్ష్మి దంపతులు చేతుల మీదుగా పూజలు నిర్వహించి కళ్యాణ కార్యక్రమాన్ని పండితులు జరిపించారు. గాంధీ బొమ్మ సెంటర్ వద్ద కళ్యాణ పూజలను ముప్పన కేశవ్, దంపతుల చేతులు మీదుగా జరిగింది. సూరంపాలెం, కొండపల్లి, శరభవరం, కిర్రాబు, కింద్ర, లాగరాయి, లబ్బర్తి, దూసరపాము, తంటికొండ, గింజర్తి, వట్టిగడ్డ, సింగంపల్లి, జడ్డంగి అన్ని గ్రామాల్లో గల రామాలయాల్లో కళ్యాణం జరిగింది. దొనెలపాలెం గ్రామంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, దంపతులతో సీతారామ కల్యాణ పూజలను వేదపండితులు జరిపించారు. జడ్డంగి చైతన్య నగర్ లో కల్యాణం అనంతరం అన్నదానంను ఆలయకమిటీ వారు నిర్వహించారు. శ్రీరామ నామస్మరణతో రామాలయాలన్నీ మారు మ్రోగాయి.


# 500 కిలోలు రేషన్ బియ్యం పట్టివేత

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 06, ప్రభాత వార్త**



ఆదివారం రెవిన్యూ వారికి రాబడి సమాచారం మేరకు రాజవొమ్మంగి వినాయకుని గుడి సమీపంలో బాపనమ్మ అనే మహిళ ఇంటి వరండా వద్ద 500 కిలోలు రేషన్ బియ్యం ను రాజవొమ్మంగి తహసీల్దారు ఏ. సత్యనారాయణ, వీఆర్వో గొర్లె సూర్యాకాంతం పట్టుకొన్నారు. 11 ప్లాస్టిక్ సంచెలలో సిద్ధంగా ఉన్న 500 కిలోలు బియ్యంను యం. డి. యం. వాహనంలో జడ్డంగి యం. ఎల్. ఎస్. గోడౌన్ కు తరలించారు. బియ్యంను సేకరించిన పి. అప్పారావుపై 6(ఏ )కేసు నమోదు చేసినట్లు తహసీల్దారు సత్యనారాయణ వెల్లడించారు.

# నేడు మారేడుబాక - వాతంగిల్లో ఆధార్ క్యాంపులు



**రాజవొమ్మంగి, ఏప్రిల్ 06, ప్రభాత వార్త**

సోమవారం మారేడుబాక, వాతంగి గ్రామాల్లో ప్రభుత్వ ఐ. టి. డి. ఏ మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. మారేడుబాక లో ఆధార్ ఆపరేటర్ గా చెక్కా రమేష్ బాబు, వాతంగిలో ఆపరేటర్ గా ఏ. పవన్ రాజు కుమార్ సేవలను అందిస్తారని అన్నారు. ప్రతీ శుక్ర, శనివారాల్లో జడ్డంగి, రాజవొమ్మంగి సచివాలయాలు వద్ద ఆధార్ క్యాంపు కొనసాగుతుందని ఎంపిడిఓ వెల్లడించారు. ఇప్పటివరకూ ఆధార్ లేని వారు, ఆధార్ పొంది 10 సం. పూర్తి అయినవారు అప్ డేట్ చేయించుకోవాలని అన్నారు. ఫోటో, చిరునామాల్లో తప్పులు సరిచేసుకోవడం, ఆధార్ కు ఫోన్ లింకు, ఆధార్ అన్ని రకాల సేవలను పొందవచ్చునని, ఆధార్ అన్ని ప్రభుత్వ పథకాలకు అవసరమని ఎంపిడిఓ తెలియజేస్తున్నారు.

# పారదర్శకంగా పది మూల్యాంకనం

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు,ఏప్రిల్6,ప్రభాతవార్త:**



ఇటీవల జరిగిన పదవ తరగతి, ఓపెన్ స్కూల్ పదవ తరగతి పరీక్షలు జిల్లాలో అత్యంత పకడ్బందీగా జరిగిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో వివిధ జిల్లాలకు చెందిన ఐదు సబ్జక్టుల మూల్యాంకనం స్థానిక తలారిసింగి గిరిజన సంక్షేమ బాలుర పాటశాలలో ఈ నెల మూడవ తేదీ నుండి మూల్యాంకనం జరుగుతోంది. ఆదివారం జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మూల్యాంకన కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మూల్యాంకనం జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా మూల్యాంకనం కూడా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా కేంద్రంలో గల గదులలో లైటింగ్, త్రాగు నీరు, ఇతర సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. విధ్యుత్ అంతరాయం లేకుండా ఏర్పాటు చేసిన జనరేటర్ పరిశీలించారు. సుమారు 650 మంది ఉపాధ్యాయులు మూల్యాంకనం లో పాల్గొన్నారని, రేపటితో ఓపెన్ స్కూల్ పరీక్షల మూల్యాంకనం పూర్తవుతుందని, రెగ్యులర్ పదవ తరగతి మూల్యాంకనం మరో మూడు రోజుల పాటు జరుగుతుందని డిఇఓ కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ పి. బ్రహ్మాజీ రావు, పరీక్షల సహాయ కమిషనర్ శశిభూషణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు అరకులోయలో 108 సూర్య నమస్కారాలు

## గిన్నిస్ రికార్డే లక్ష్యంగా ...... కార్యక్రమం

**అరకులోయ, ఏప్రిల్ 6, ప్రభాత వార్త :-**

అరకులోయ లో నేడు గిన్నిస్ రికార్డు లక్ష్యంగా 108 సూర్య నమస్కారాలు కార్యక్రమం జరగనుంది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని స్థానిక డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న క్రీడా మైదానంలో గిన్నిస్ రికార్డు నెలకొల్పాలన్న లక్ష్యంతో 20 వేల మంది బాల, బాలికలతో 108 సూర్య నమస్కారాలు కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ మేరకు 108 పాల్గొనే విద్యార్థినీ, విద్యార్థులకు అధికారులు ప్రత్యేక తర్ఫీదు ఇచ్చారు. కాగా ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యం నింపుతుందని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. చలి ఉత్సవాలు నిర్వహణ తో అరకులోయ కు పర్యాటకుల సంఖ్య పెరిగిందని, 108 సూర్య నమస్కారాల కార్యక్రమం పర్యాటకుల పెంపు మరింత దోహదపడుతుందని అధికారులు చెబుతున్నారు. 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాల కార్యక్రమం జరుగుతుందన్నారు.

# కిన్నంగుడలో తాగునీటి సమస్యను పరిష్కరించండి

## కాళీ బిందెలతో గ్రామస్తులు నిరసన

## ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్



**అరకు రూరల్, మార్చి 6 ప్రభాతవార్త: -**

అరకులోయ మండలం సుంకర మెట్ట పంచాయతీ కిన్నాం గుడా గ్రామంలో త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఆ గ్రామ మహిళాలు కాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు సుంకర మెట్ట సర్పంచ్ గెమ్మెల చిన్నబాబు మాట్లాడుతూ కిన్నాం గుడా గ్రామంలో త్రాగు నీటి సౌకర్యం కల్పించుటకు గతంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 18 లక్షల రూపాయలతో జల జీవన్ మిషన్ కింద మంజూరు అయ్యిందన్నారు . అయితే టెండర్ పూర్తి అయి ప్రభుత్వ అనుమతి రాకపోవడం కారణంగా గుత్తే దారుడు పనులు ప్రారంభం చేయలేదని. ప్రస్తుతం వేసవి కాలం రావడంతో త్రాగు నీటి ఇబ్బందులు రెట్టింపు అయ్యాయ న్నారు . నాబార్డ్ వాటర్ స్కీం ద్వారా వేసిన ఫైపు లైన్ కు కిన్నాం గుడా గ్రామంలో ట్యాంక్ లేనందున కనెక్షన్ ఇవ్వడం లేదని, గ్రామంలో ఎండ తీవ్రతకు ఊట గెడ్డలు ఇంకిపోయి గుక్కెడు నీరు దొరకలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు . కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి నాబార్డ్ వాటర్ స్కీమ్ ద్వారా ఏర్పాటుచేసిన పైపు లైన్ కు గ్రామంలో ట్యాంక్ నిర్మించి ప్రతి గడపకు కుళాయిలు ఏర్పాటు చేసి , దాని ద్వారా కిన్నాం గుడా గ్రామానికి త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు . ఈ క్రమంలో వార్డు సభ్యులు కుమిడీ రాము, కొర్ర కొములు, డి కళ్యాణకుమార్, వి మదన్, కొర్ర సురేష్,మొత్తి, మహిళాలు పాల్గొన్నారు.

# భారీ అన్న సమారాధన



**పాడేరు,ఏప్రిల్6,ప్రభాతవార్త:**

శ్రీశ్రీ సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాడేరు పట్టణం సుండ్రుపుట్టు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సీతారాములవారి కళ్యాణ మహోత్సవానికి భారీ ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. నవమి సందర్భంగా ఆలయం వద్ద వేలాది మందితో నిర్వాహకులు అన్న సమారాధన ఏర్పాటు చేయగా స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించడానికి వేల సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా మాజీ ఎమ్మెల్యే,స్థానిక సీఐ దీనబంధు, గ్రామ పెద్దలు దన్నేటి పలాసి సురేష్ జవాది బాబురావు పీసా కమిటీ అధ్యక్షులు దన్నేటి పలాస రాంబాబు కార్యదర్శి జవాద్ లింగమూర్తి వార్డ్ నెంబర్ సిహెచ్ గోపాల్ కృష్ణ హరి అశోకు. స్నేక్ వాసు పాల్గొన్నారు.

# నేడు లాగరాయిలో శ్రీశ్రీశ్రీ గండి పోచమ్మ తల్లి విగ్రహప్రతిష్ట

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త**



సోమవారం ఉదయం 8.56 ని. లాగరాయి గ్రామంలో శ్రీశ్రీశ్రీ గండి పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారు. గ్రామోత్సవం, దాన్యాదివాసం, జలాధివాసం, క్షీరాదివాసం, సంకల్పం, వినాయకుని పూజ, పుణ్యాహా వచనం,రక్షాబంధనధారణ, దీక్ష వస్త్రధారణ, భూశుద్ధి, గోదృష్టి, ఆదర్శ వీక్షణ, కుంబదృష్టి, సర్వతో భద్ర మండపారాధన, పంచామృతాభిషేకం, చండీ హెూమం, సహస్ర కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలతో పూజాకార్యక్రమాలు ముగుస్తాయని ఆలయకమిటీ తెలిపారు. భక్తులు అందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులను పొందాలని కోరుతున్నారు.

# కూనవరంలో వైభవంగా సీతారాముల కళ్యాణం



**కూనవరం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :**

పవిత్ర గోదావరి, శబరి సంగమ స్థలమైన అల్లూరి జిల్లా కూనవరంలో పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. అతి పురాతనమైన ఈ ఆలయంలో ప్రతి ఏటా శ్రీరామ నవమి పర్వదినాన సీతారాముల కల్యాణాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో తిలకిస్తారు. అభిజిత్ లగ్నంలో వేద పండితుల మంత్రోర్చనలతో కళ్యాణాన్ని నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం ఆలయ కమిటీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# కిండంగిలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**పాడేరు,ఏప్రిల్ 6,ప్రభాతవార్త:**



శ్రీరామ నవమి సందర్భంగా పాడేరు మండలం కిండ%శీ%గి రామాలయం ఆలయంలో అంగరంగ వైభవంగా శ్రీనామ నవమి ఉత్సవాలు ఆలయ ధర్మకర్త ,జి సి సి రాష్ట్ర డైరెక్టర్ బొర్రా నాగరాజు,బొర్రా విజయరాణి దంపతులు ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయం వద్ద సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నులు పండువగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించగా వేలాడు మంది హాజరై స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున మహిళలు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు హాజరు కావడంతో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎం పీ పీ సోనారు రత్నకుమారి,మాజీ ఎం పీ పీ రమణమూర్తి, సర్పంచ్ శ్రీ లక్ష్మీ,విశ్వనాథం, ఉప సర్పంచ్ శరభ రాములమ్మ,ఉప సర్పంచ్ గుజ్జ్ కనకరాజు గ్రామసులు పాలొన్నారు.



పాడేరు పట్టణంలో శ్రీరామనవమి సందర్భంగా పాతపాడేరు గ్రామంలో ఉత్సవ విగ్రహాలను ఉరే గి స్తున్న దృశ్యం... పాడేరు,ప్రభాతవార్త

## 104 ఫ్యామిలీ డాక్టరు జరిగే గ్రామాలు ఇవే..

రాజవొమ్మంగి, ఏప్రిల్ 06, ప్రభాత వార్త

ఈ నెల ఏడో తేదీ నుండి 12 తేదీ వరకూ ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో వైద్య సేవలను నిర్వహించే గ్రామాలను డి. ఇ. ఓ శ్రీనివాస్ వెల్లడించారు. 7 తేదీన అమ్మిరేకుల, 8 తేదీ మంగళవారం అమినాబాద్, 9 తేదీ బుధవారం చికిలింత, 10 తేదీ గురువారం వంచంగి, 11 తేదీ శుక్రవారం వాతం గి, 12 తేదీ శనివారం కింద్ర గ్రామాల్లో సంబంధిత పి.హెచ్. సిల వైద్యసిబ్బందితో కలిసి ఆశ వర్కర్లు సహకారంతో వైద్య సేవలు అందించడం జరుగుతుందని శ్రీనివాస్ వెల్లడించారు.

## శ్రీరామ నామామృతం.. తరించిన భక్తజనం..!

### కాకరపాడు సహా గ్రామ గ్రామాన సీతారామ కళ్యాణ మహోత్సవాలు

కొయ్యూరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త



నవమి సందర్భంగా శ్రీరామ నామామృతం తాగిన భక్తులు తరించిపోయారు. మండలంలోని కాకరపాడు, రాజేంద్రపాలెం, నడింపాలెం, ఎం మాకవరం, మర్రివాడ, రేవళ్ల, బాలారం, డౌనూరు, పెదమాకవరం తదితర గ్రామాల్లో ఆదివారం సీతారామ కళ్యాణ మహోత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కాకరపాడు గ్రామంలో 86 వ వసంతాలు గా నిర్వహిస్తున్న జలుమూరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.శ్రీరాముని ఆలయాన్ని పుష్పాలతో అందంగా అలంకరించారు. ఈ పూజ కార్యక్రమంలో వరుపుల వెంకటేష్ దంపతులు, చిటికెల విజయ దంపతులుచే శ్రీరాముని కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి మండలంలో పలు గ్రామాల నుంచి భక్తుల హాజరై స్వామి వారికి పూజలు నిర్వహించారు.కళ్యాణం అనంతరం విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జలుమూరి అప్పారావు గారి కుమారులు కుమార్తెలు నాగేశ్వరరావు,చంద్ర శేఖర్ ,గణబాబు,వెంకట గిరిబాబు,గోవిందరావు, పద్మావతి,రవణమ్మ, మంగమ్మ మనవలు మనవరాళ్లు మిగతా కుటుంబ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. సోమవారం నుండి వారం రోజులపాటు తీర్థ మహోత్సవాలు జరుగుతాయని,అందరూ ఈ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని వారు కోరారు.

## వ్యవసాయ మార్కెట్ బోర్డు మెంబరుగా శివ



రాజవొమ్మంగి, ఏప్రిల్ 06, ప్రభాత వార్త

రంపచోడవరం నియోజకవర్గం రంపచోడవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ మెంబర్ గా కింద్ర పంచాయితీ అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కేసిరెడ్డి శివ శంకర వరప్రసాద్ నియమితులు కావడం జరిగింది. తనకు ఈ అవకాశం కల్పించిన రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, టిడిపి, కూటమి పార్టీల నాయకులకు శివశంకర వరప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## మహా సూర్యవందనం ఏర్పాట్లు పూర్తి

### విద్యార్థుల రక్షణకు అన్ని చర్యలు

**ప్రపంచ రికార్డ్ దిశగా 108 సూర్య నమస్కారములు - జిల్లా కలెక్టర్ ఎంఎస్ దినేష్ కుమార్**



అరకు రూరల్, ఏప్రిల్ 06: ప్రభాతవార్త:-

ఏడవ తేదీ సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా నుండి ప్రపంచ రికార్డ్ దిశగా 108 సూర్య నమస్కారాలు కార్యక్రమాన్ని 20 వేల మంది విద్యార్థులతో అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదివారం ఆ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహా సూర్య వందనం ఏర్పాట్లు పూర్తయ్యాయని, విద్యార్థులను వివిధ పాఠశాలల వసతి గృహాల నుండి బస్సులలో తరలించడం జరుగుతుందని, వారిని వారి వారి వసతి గృహాల నుండి వేదిక వద్దకు తిరిగి వేదిక నుండి వసతి గృహాలకు క్షేమంగా సురక్షితంగా తరలించడానికి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందని, సుమారు 200 మంది పిడి ల సేవలను, ఉపాధ్యాయుల సేవలను వారి కోసం వినియోగిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా వారికి ఆహారం, మంచి నీరు, వైద్య సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రపంచ రికార్డ్ కోసం ప్రపంచ రికార్డ్ సంఘం వారిని లండన్ నుండి ఆహ్వానించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసి డా. అభిషేక్ గౌడ, ఎస్పీ అమిత్ బర్దర్, సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, ఎఎస్పీ ధీరజ్ తదితరులు పాల్గొని మైదానాన్ని పరిశీలించారు.

## కష్టమంటే కరిగిపోవడం.. ఆపదలో ఆదుకోవడం.. అతని నైజం..!

### అగ్నిబాధిత కుటుంబానికి ఆర్థిక సాయమందించిన 'దుమంతి'

కొయ్యూరు ఏప్రిల్ 6 ప్రభాతవార



పదులకు కష్టం వచ్చిందని తెలిస్తే చాలు కరిగిపోవడం, ఆపదలో ఉన్నారని అనిపిస్తే ఆర్థికసాయ మందించడం కొయ్యూరు గ్రామానికి చెందిన రెవిన్యూ ఉద్యోగి దోమతి సత్యనారాయణ నైజం. ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయన ఇటీవల కొయ్యూరులో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయి నిరాశ్రయులైన గ్రామస్తులు వంజరి అంజనేయులు కుటుంబానికి ఆయన చేయూతనందించారు. దాత దుమంతి సత్యనారాయణ తో పాటు అతని స్నేహితులు హైదరాబాద్ వాసి సూర్యనారాయణ సహకారం తో బాధిత కుటుంబానికి ఆదివారం పదివేల నూట పదహారు రూపాయలు అందించి తన మానవతా గుణాన్ని మరోసారి చాటుకున్నారు. నిరుపేదైన అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి మానవతా దృక్పథం తో అందరూ సహాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దుమంతి రామ కృష్ణ, కాటం రమణ, బచ్చలి అప్పారావు తదితరులు పాల్గొని దాత దుమంతి సత్యనారాయణ యొక్క సేవా భావాన్ని, మానవతా దృక్పథాన్ని అభినందించారు.

## మతి స్థిమితం లేని మహిళ పోలీస్ డ్రెస్‌తో హల్ చల్

అనకాపల్లి, ఏప్రిల్ 6, ప్రభాత వార్త





: మతి స్థిమితం లేని ఒక మహిళ పోలీస్ డ్రెస్ వేసుకుని హల్ చల్ చేసింది. స్థానిక నెహ్రూ చౌక్ లో ఆదివారం ఉదయం ఒక మహిళ పోలీస్ డ్రెస్ తో ప్రత్యక్షమైంది. ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమం చేపట్టింది. ఈ క్రమంలో వాహనదారుల పట్ల కొంత దురుసుగా వ్యవహరించడం చూసి అంతా విస్మయపోయారు. రోడ్డు క్రాస్ చేస్తున్న ఒక మహిళ పై కొట్టడానికి వెళ్లింది చూసుకుంటూ రోడ్ క్రాస్ చేస్తావా ? ఎవరికీ ట్రాఫిక్ సెన్స్ లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. సెల్ ఫోన్ మాట్లాడుతూ బైక్ డ్రైవింగ్ చేస్తున్న ఒక వాహనదారుని సెల్ ఫోన్, బైక్ కీ తీసుకుంది. ఎవరు ఏం చెప్పబోయినా వినకుండా బయాం పోలీస్ మీకు ఫైన్ వేస్తా అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఎవరికి ఏం తోచలేదు . ఎవరో ట్రైని పోలీస్ అధికారిణి అయివుంటుందని కిక్కురుమనలేదు. అయితే ఆమెకు మతి స్థిమితం లేదని తర్వాత తెలిసి సానుభూతి వ్యక్తం చేసారు. సుమారు గంటసేపు ఆమె నెహ్రూ చౌక్ లో హల్ చల్ చేసింది. ఒక పాత్రికేయుడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమెకు పోలీసు డ్రెస్, బూట్లు, విజిల్ ఎలా వచ్చాయి. పోలీస్ శాఖ లో పని చేస్తూ మతి భ్రమించి ఇలా చేసిందా ? లేక ఈమె పోలీసు కుటుంబానికి చెందిన మహిళా అన్న చర్చ జరిగింది. ఈమెకు ట్రాఫిక్ రూల్స్ కూడా తెలిసి ఉండడం విశేషం. కాగా పోలీసులు ఆమెను స్టేషన్ కు తీసుకువెళ్లి విచారించగా అనకాపల్లి మండలం, సంపతిపురం గ్రామానికి చెందిన మహిళ గా గుర్తించారు. ఈమెకు మొదటినుంచి పోలీస్ జాబ్ అంటే ప్రాణమని, చీరలు కొనుక్కుంటానని తల్లి దగ్గర డబ్బు తీసుకుని పోలీసు డ్రెస్ కొనుక్కున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఇటీవల మతి స్థిమితం లేకపోవడం వలన ఈ విధంగా జరిగిందని చెబుతున్నారు.

## ఆధ్యాత్మికతను సంతరించుకున్న మండల కేంద్రం

### భారీఅన్న సంతర్పణ, కోలాటాలతో ఊరేగింపు



కొయ్యూరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త

గతంలో ఎన్నడూ లేని విధంగా మండల కేంద్రమైన రాజేంద్రపాలెం శ్రీరామనవమి సందర్భంగా ఆధ్యాత్మికతను సంతరించుకుంది. గ్రామంలోని రామాలయంలో సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన భక్తులు అటుపై సుమారు 2000 మందికి పైగా భారీఅన్నసంతర్పణ నిర్వహించారు. సాయంత్రం సీతారాములను మండల కేంద్రమైన రాజేంద్రపాలెం, సింగవరం గ్రామాలలో కోలాటాలతో భారీ ఊరేగింపు నిర్వహించి రామ నామాన్ని జపించారు. సర్పంచ్ పీటా సింహాచలం, ఆలయ కమిటీ సభ్యులు కాకర చిన్నారావు, ఈరోజు బాలరాజు, కాకర గంగరాజు, ఉష, సవిర్ల సత్యనారాయణ, దిబ్బ సత్తిబాబు, లింగేటి సుబ్రహ్మణ్యం, కురందాసు దావీదు, దిబ్బరత్నం, దిబ్బ నారాయణమ్మ, దెయ్యాల అన్నవరం, కామోజు రమేష్ తదితర గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు ఈ కార్యక్రమ ఆద్యంతం పాలుపంచుకున్నారు.

## కనుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం.

### వైభవంగా నిర్వహించిన శ్రీరామనవ మి వేడుకలు.

చింతపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త.



చింతపల్లి మండల కేంద్రంలో స్థానిక రామాలయం వీధిలో నెలకొని ఉన్న శ్రీ సీతారాముల ఆలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నాలుగు గంటల నుండి ఆద్యంతం జరిగిన శ్రీరామ నవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని జరిపించి, సీతమ్మ అమ్మవారి మెడలో మంగళసూత్రం కట్టించారు. అనంత శ్రీరాముని ఆలయంలో వేద పండితుల మధ్య సీతారాములను పెళ్లి పీటలపై ప్రతిష్టించగా మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు దంపతులు పట్టు వస్త్రాలు, వెండి శతమానాలు సమర్పించారు.అనంతరం శ్రీ సీతారాముల విగ్రహాలను ఊరేగించారు. రామాలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో సీతారాములను సేవించారు. శ్రీరామ నవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. చింతపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి ఈ వేడుకలలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివాసీలపై సీతారాముల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆక్షాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామాలయం ఆలయ ధర్మకర్త మాదాబత్తుల సత్తిబాబు, ముత్యాలమ్మ జాతర ప్రధాన కార్యదర్శి పసుపులేటి వినాయకరావు, మాదాబత్తుల బాబురావు, మాదాబత్తుల రమణమూర్తి, వర్తక సంఘం అధ్యక్షుడు పెదిరెడ్ల బేతాళుడు, నాగేశ్వరరావు, చింతపల్లి జనసేన నాయకులు గాజుల శ్రీను, కూటమి నాయకులు, దుర్గాశక్తి రమేష్ దంపతులు మరియు 11 జంటలు కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అధిక సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం శ్రీరామ నవమి సందర్భంగా భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు.

## బీసీ కార్పొరేషన్ రుణముల మంజూరుకు ఇంటర్వ్యూ

### ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు



చింతపల్లి ఏప్రిల్6 ప్రభాత వార్త.

20 24-2025 సంవత్సరానికి సంబంధించి బీసీ కార్పొరేషన్ రుణముల మంజూరుకు చింతపల్లి మండలంలో 41 మంది దరఖాస్తు చేసుకున్నారని వారందరికీ 08-04-2025 తేదీ మంగళవారం నాడు ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో యూఎస్వీ శ్రీనివాస్ తో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బీసీ కార్పొరేషన్ కు సంబంధించి 35 మంది, కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు సంబంధించి 1, ఆంధ్రప్రదేశ్ కాపు వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ కు సంబంధించి నలుగురు, ఆంధ్రప్రదేశ్ రెడ్డి వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ కు ఒకరు చొప్పున మొత్తం 41 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. దీనిలో బీసీ కార్పొరేషన్ కి 1 కోటి 58 లక్షలు, ఆంధ్రప్రదేశ్ కమ్మ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ కు 500000, ఆంధ్రప్రదేశ్ కాపు వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ కు 1 కోటి 80 లక్షలు, ఆంధ్రప్రదేశ్ రెడ్డి వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ కు సంబంధించి 5 లక్షలు మొత్తం 1 కోటి 86 లక్షల రూపాయలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మంగళవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఒరిజినల్ ధ్రువపత్రాలు మరియు ఆన్లైన్లో చేసుకున్న దరఖాస్తు పాస్ ఫోటో పట్టుకొని హాజరు కావాలన్నారు. యూనియన్ బ్యాంక్ విశాఖ గ్రామీణ బ్యాంక్ మేనేజర్లు మరియు మండల పరిషత్ అభివృద్ధి సమక్షంలో ఇంటర్వ్యూలు జరిపి బ్యాంకు వారు అంగీకారంతో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని దరఖాస్తు చేసుకున్న వారందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## జగమంత కుటుంబంగా శ్రీరాముని కళ్యాణం

గొలుగొండ ఏప్రిల్ 6, ప్రభాతవార్త



శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా మండలంలో అన్ని రామాలయాల్లో శ్రీరాముని కళ్యాణ మహోత్సవం జగమంత కుటుంబంగా జన సందోహం మధ్య కనుల పండుగ సాగింది. గ్రామ గ్రామాన కళ్యాణం కోసం పందిళ్లు వేసి ప్రత్యేక అలంకరణతో ఆలయాలు శోభాయమానంగా తీర్చిదిద్దారు. పాతకృష్ణాదేవిపేట, కొంగ సింగి, నాగపురం, ఏ ఎల్ పురం, చోద్యం, కొత్త మల్లంపేట, అమ్మపేట, చిన్నయ్యపాలెం, గొలుగొండ, జోగుంపేట నర్సింగపల్లి, చీడిగుమ్మల, రావణా పల్లి, ఏటి గైరంపేట, గుండుపాల,కొత్త ఎల్లవరం తో పాటు మరికొన్ని గ్రామాల్లో శ్రీరాముని కళ్యాణం వైభవంగా జరిగింది, కళ్యాణంలో కొత్త దంపతులు, గ్రామ పెద్దలు మహిళలు సమేతంగా పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ప్రత్యేక అలంకరణ ఆకర్షణీయమైన సందడిగా శ్రీరామనమజపంతో హోరెత్తాయి. రావణాపల్లి గ్రామంలో సర్పంచ్ కొల్లి సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సత్యనారాయణ దంపతులు స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని జరిపించారు. రక్షణ కంకణాలు వేదపండితులు వివాహ వేడుకలో పాల్గొన్న వారికి కట్టించి సీతమ్మవారిని శ్రీరామచంద్రునికి ముత్యాల తలంబ్రాలతో ఈ యొక్క కళ్యాణ్ జరిగింది. అన్నిచోట్ల కళ్యాణ భోజనాలు ఏర్పాటు చేసి భక్తులకు అందజేశారు. పానకం పిల్ల పిల్లలకు పెద్దలకు పంచారు.

## నేటి యువత జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి: వక్తలు



(నక్కపల్లి ,ప్రభాతవార్త)

నేటి యువత బాబుజగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు సూచించారు. మండలంలోని వేంపాడు గ్రామంలో మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రాం జయంతి కార్యక్రమం లో పాల్గొని ఆయన చిత్రపటానికి పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి బంగారు రాజు (మణిరాజు), వేంపాడు ఎంపీటీసీ కుంచే మధు,సర్పంచ్ ఏడిద నూకరత్నం,ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు,గ్రామ పెద్దలు కాంధ్రకోట వెంకన్న, గోరింట సోంబాబు,చిన్న అప్పన్న,సూరిబాబు,నాగరాజు,శేషువులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ అయ్యన్న



నర్సీపట్నం,ఏప్రిల్ 06,ప్రభాతవార్త:



ఆదివారం శ్రీరామనవమి పర్వదిన వేడుకలు నర్సీపట్నంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, సతీమణి పద్మావతితో కలిసి లచ్చపాత్రుడు ఇంటి వద్ద ఉన్న వెలమ వీధి రామాలయంలో శ్రీసీతారాముల వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, మంగళసూత్రాలు, వివాహ సామాగ్రి అందజేశారు. అనంతరం అయ్యన్నపాత్రుడు దంపతులు అయ్యరకవీధి, వెంకనాయుడుపేట, కొత్తవీధి, జోగనాథపాలెం, గచ్చపు వీధిలోని రామాలయాలను సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ శ్రీరామనవమి హిందువులందరికీ ఒక పవిత్రమైన, గొప్ప సర్వదినం, ఉగాది, శ్రీరామనవమి, సంక్రాంతి వంటి పండుగలు తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడతాయన్నారు. ఈ పండుగలను ప్రతి గ్రామంలో పార్టీలకు అతీతంగా అందరూ సమూహంగా జరుపుకోవాలని కోరారు. ప్రతి రామాలయంలో కల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాలు కూడా భక్తుల కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## శ్రీరామ తలంబ్రాలతో వైభవంగా కళ్యాణం



అనకాపల్లి, ఏప్రిల్ 6, ప్రభాత వార్త :

నాగులాపల్లి గ్రామంలో రెండు రామాలయాలలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాటిమీద రామాలయంలో శ్రీ సీతారాములవారి కల్యాణానికి నియమ నిష్టలతో 6666 బియ్యపు గింజలపై రామ నామం రాసిన తలంబ్రాలను సీతారాముల కళ్యాణానికి వినియోగించారు. కర్రి వాసు, యశోద దంపతులు దైవభక్తి తో రోజుల తరబడి కళ్యాణ తలంబ్రాలు తయారు చేసి ఆలయ అర్చకులకు అందించారు. ఈ కళ్యాణం లో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల పేరున సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన కుమారులు

(నక్కపల్లి ,ప్రభాతవార్త)





తమను పెంచి పెద్ద చేసి ఉన్నత స్థానాన్ని అందించిన కన్నతల్లిదండ్రుల పేరున పలు సేవా కార్యక్రమాలు చేపట్టి పలువురికి ఆదర్శంగా నిలిచింది ఆ కుటుంబం కుటుంబం.! యస్ .రాయవరం మండలం పెట్టుగోళ్ళపల్లి గ్రామానికి చెందిన కొప్పిశెట్టి వెంకటరమణ, ఆదిలక్ష్మి కుటుంబానికి చెందిన కుటుంబసభ్యులు శ్రీరామనవమి సంధర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఆ కుటుంబ వారసుడైన రమణబాబు, తన సోదరి, అన్నదమ్ముల కుటుంబ సభ్యులతో కలసి రామాలయంనకు సుమారు రెండు లక్షల రూపాయలతో రంగులు వేయించారు. ప్రతి ఏటా శ్రీరామనవమి నాడు స్వామి వారి కళ్యాణం చేయించి, భారీ ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం చేపట్టడం ఆనవాయితీ. గడచిన ఐదు సంవత్సరాలుగా గ్రామస్థులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించి మందులు ఉచితంగా అందించారు. పేద మహిళలకు చీరలు, పురుషులకు దుప్పట్లతో పాటు, విద్యార్థుల్లో విద్యా శక్తి మరింతగా పెంపొందించే దిశగాఒకటవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు మొదటి ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు మెమెంటోలను వాచీలను బహుమతిగా అందజేశారు. కళలకు నిలయమైన పెట్టుగోళ్ళపల్లి గ్రామంలో పుట్టిన తన తండ్రి వెంకటరమణ కళాకారుడిగా మంచి పేరు సంపాదించారు.గతేడాది కోనవానిపాలెం గ్రామంలో మునగపాక వాస్తవ్యులు రచయిత దాడి జగన్నాథరావు రచించిన అందమైనజీవితం నాటకంను కోనవానిపాలెం గ్రామంలో అందరూ ఆడపిల్లలతో, దర్శక దిగ్గజం కొప్పిశెట్టి సత్యశ్రీనువాసరావు దర్శకత్వంలో గ్రామ నాయకుడు కోన అప్పలరాజు నేతృత్వం అత్యద్భుతంగా ప్రదర్శించారు. ఈ విషయం తెలుసుకుని ఆ నాటకంలో పాల్గొన్న కళాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో తన తల్లిదండ్రుల పేరిట మెమెంటోలను చిరు కానుకలను ఆ కళాకారులకు తన కుటుంబ సభ్యులతో కలసి అందజేశారు. గ్రామస్థుల నుండి ఒక్క రూపాయి తీసుకోకుండా మొత్తం ఖర్చు కొప్పిశెట్టి కుటుంబ సభ్యులే భరించి సేవా కార్యక్రమాలు చేయడంపట్ల కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా నాటకరంగ దర్శకులు, నటులు ముత్తా గోవిందరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లు నర్సింహమూర్తి, మాజీ సర్పంచ్ వియ్యపు వరహాలు, ఎమ్పీటిసి చొప్పా రాజు, ఉపసర్పంచ్ కొప్పిశెట్టి రామకృష్ణ,ముఖ్య అతిధులుగా యలమంచిలీ ఎంపిడివో కొప్పిశెట్టి కొండలరావు, పాకలపాటి రవిరాజు రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి, బిజెపి మండలశాఖ అధ్యక్షులు బాదనపల్లి జోగునాయుడు మాష్టారు,టిడిపి బిసి సెల్ జిల్లా కన్వీనర్ కోన అప్పలరాజు, విద్యాకమిటీ చైర్మన్ తూము నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లకిలో స్వామివారి ఊరేగింపు

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



ఉపమాకలో లో శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ అనంతరం సాయంత్రం సీతా,రామ లక్ష్మణ సహిత హనుమాన్ ఉత్సవమూర్తులను పల్లకిలో గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మహిళల కోలాట ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.పెద్ద సంఖ్యలో మహిళలు సారె ఊరేగింపులో పాల్గొన్నారు .

## శ్రీ రామనవమి వేడుకలలో సుందరపు



ఎలమంచిలి, ఏప్రిల్ 6, ప్రభాత వార్త :

నాగులపల్లి గ్రామంలో. జరిగిన శ్రీరామ నవమి వేడుకలలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పాల్గొన్నారు. శ్రీ సీతారాముల స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ నియోజవర్గం ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, మాజీ సర్పంచ్ ఎల్లపు భాస్కర్, మండల బిజెపి అధ్యక్షులు మల్ల కాలేశ్వరరావు. ఉప సర్పంచ్ గోసాల గోవింద్, హై స్కూల్ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి నూకాలయ్య, నీటి సంఘం అధ్యక్షులు దొడ్డి వీర వెంకటరావు,పొలమరశెట్టి నాగు, పి రాజు నాయుడు గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## యన్. నర్సాపురంలో ఘనంగా సీతారాముల కళ్యాణం





(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని ఎన్ .నరసాపురం గ్రామం లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఆదివారం ప్రత్యేక కళ్యాణ వేదిక ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా చేశారు. సర్పంచ్ పల్లా నాగారత్నం, చిన్నబాబు ఆధ్వర్యంలో పూజలతో పాటు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. గానాగుల సూరిబాబు దంపతులుఈ పూజ కార్యక్రమం నిర్వహించారు.



## ఘనంగా సీతారాముల కళ్యాణం..

### పాల్గొన్న చైర్ పర్సన్ పిల్లా రామాకుమారి దంపతులు..

ఎలమంచిలి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:

పట్టణంలోని భూలోకమాంబ గుడి వద్ద రాముని ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముని కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రమాకుమారి దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు భారీ అన్న సమురాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.సాయంత్రం సీతారాముల విగ్రహాలను పట్టణములో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల ఊరేగింపు



(నక్కపల్లి ,ప్రభాతవార్త)

పట్టణంలోని బందారు వీధిలో ఉన్న కోదండరాముని ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించి పెద్ద ఎత్తున మహిళలు పట్టణంలో సారి ఊరేగింపు తో పాటు పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు.



## శ్రీరామనవమి వేడుకల్లో 'కొప్పిశెట్టి'

(నక్కపల్లి ,ప్రభాతవార్త)

మండలంలోని ఉద్దండ పురం గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, హేమలత దంపతులు పాల్గొని సీతారాముల విగ్రహాలను పట్టుకొని ఆలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు..

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు అట్టహాసంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి ఆలయాల వద్దకు భక్తులు చేరుకొని కళ్యాణ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో సారి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని వేంపాడు గ్రామంలో అట్టహాసంగా వేలాది మంది భక్తులు పాల్గొని కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు. ఊహించిన విధంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు హాజరై ప్రసాదాలను స్వీకరించారు.

## వేంపాడులో భారీ అన్న సమారాధన



( నక్కపల్లి, ప్రభాతవార్త)

శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి కల్యాణం అట్టహాసంగా నిర్వహించిన భక్తులు గ్రామంలో ప్రత్యేక పల్లకిలో ఊరేగించారు. ఈ సీతారాముల కళ్యాణం కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది.

విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణోత్సవం

## వేలాది మంది భక్తులు హాజరు .. రామనామ స్మరణతో హోరెత్తిన రామతీర్థం





నెల్లిమర్ల,ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద ఆదివారంనాడు శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా దేవస్థానం వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వేదికపై వేలాది మంది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవాన్ని అర్చకులు ఖండవిల్లి సాయి రామాచార్యులు, కిరణ్‌కుమార్, పవన్‌కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు తదితర అర్చక బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. విశ్వ క్షేణపూజతో ప్రారంభించి తలంబ్రాలు వరకు సుమారు మూడున్నర గంటల పాటు అర్చకులు నిర్వహించిన కళ్యాణోత్సవాన్ని భక్తులు కనులార్పకుండా తిలకించి తరించారు.సుమారు 10.30 గంటల సమయంలో ప్రారంభమయిన కళ్యాణోత్సవం 1.15 గంటల వరకు కొనసాగింది. ప్రధానంగా జీలకర్ర బెల్లం,మంగళసూత్రధారణ, ముత్యాల తలంబ్రాలు చల్లుకునే ప్రక్రియలను చూసి భక్తులు ఆనంద పరవశులయ్యారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అర్చకులకు అందజేశారు.అలాగే ఎంఎల్సి బొత్స సత్యనారాయణ, ఝాన్సీలక్ష్మి దంపతులు పట్టువస్త్రాలను,ముత్యాలను వ్యక్తిగతంగా సమర్పించారు. అలాగే రాష్ట్ర సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి, శ్రవణ చైతన్య చిన్న స్వామి తదితరులు కూడా స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించారు. కళ్యాణోత్సవ ఘట్టాలను నంద్యాలకు చెందిన ప్రముఖ వేద పండితుడు డివి హయగ్రీవాచార్యులు అద్భుతంగా వివరించారు.కళ్యాణోత్సవానికి ముందు విజయ నగరం అభినయ కళాక్షేత్రం చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అందర్ని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి సుమారు 30 వేల మంది వరకు వచ్చారని అంచనా. వీరికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టెంట్ హౌస్ ఏర్పాట్లు చేశారు. టెంట్‌లో కుర్చీలు వేశారు. రామనామ స్మరణంతో ఆ ప్రాంతం మార్మోగింది.ఈ వేడుకలు దేవస్థానం ఇఒ వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగాయి.

### ప్రముఖులు హాజరు

రామతీర్ధంలో ఆదివారం జరిగిన శ్రీరామ నవమి వేడుకలతో పాటు సీతారాముల కళ్యాణోత్సవాలను తిలకించేందుకు ఆలయ ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజుతో పాటు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి,ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగర ం ఎంఎల్ఎ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఎంఎల్సి బొత్స సత్యనారాయణ, ఝాన్సీలక్ష్మి దంపతులు,ఎంఎల్సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) పాటు దేవాదాయ శాఖ మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ, నెల్లిమర్ల మాజీ ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్,టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్,టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, పార్టీ నాయకులు కొండపల్లి కొండలరావు, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు,ఎంపీపీ అంబళ్ల సుధారాణి, వైసిపి నాయకుడు అంబళ్ల శ్రీరాములునాయుడు హాజరయ్యారు. అలాగే దేవాదాయ శాఖ ఉత్తరాంధ్ర జిల్లాల డిప్యూటీ కమిషనర్ సుజాత,జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ శిరీష, విజయనగరం ఆర్‌డిఓ దాట్ల కీర్తి,, డిఎస్‌పి ఎం.శ్రీనివాసరావు,ఎంపీడీఓ రామకృష్ణరాజు,తహసీల్దార్ బి.సుదర్శనరావు, ఇఒపిఆర్‌డి శంకర్ జగన్నాధ్, నగర పంచాయితీ కమీషనర్ కె.అప్పలరాజు, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు తదితరులు పాల్గొన్నారు.రామతీర్ధం సేవా పరిషత్ అధ్యక్షుడు వివిఎస్ఆర్ ప్రసాద్ (జ్యోతి ప్రసాద్), రామతీర్ధం సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రేగాన గోవిందరావు, సుదర్శనం విజయ్‌కుమార్, ఆల్తి శ్రీనివాసరావు,ముంతా ప్రసాద్ హాజరయ్యారు.

### కిటకిటలాడిన ఆలయం

దేవస్థానం ప్రధాన ఆలయం భక్తులతో కిటకిటలాడింది.ఇటు కళ్యాణోత్సవం జరిగిన వేదిక వద్ద, అటు దేవస్థానం వద్ద భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీని క్రమబద్దీకరించేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటయినప్పటికి కొన్ని చోట్ల గందర గోళ పరిస్థితి తలెత్తింది. ఉత్సవానికి వచ్చే భక్తుల కోసం దేవస్థానం అధికారులు అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విజయనగరం డిఎస్‌పి ఎం.శ్రీనివాసరావు ఆద్వర్యంలో భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు.ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన దేవస్థానం ఇఒ వై.శ్రీనివాసరావును పలువురు ప్రశంసించారు.

## వాడవాడల ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



గుర్ల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

వాడవాడలా శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలో ప్రతి గ్రామంలో శ్రీరామ ఆలయాల్లో ఆదివారం అత్యంత వైభవంగా శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలంతా ఘనంగా జరుపుకున్నారు. రామాలయాలు, నవమి వేడుకల్లో భాగంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాల ను నిర్వహించారు.బాజా బజంత్రీలు నడుమ కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. పాలవలసలో ఎంపీపీ దంపతులు పొట్నూరు ప్రమేల సన్యాసినాయుడు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.బూపాలపురంలో జడ్పిటిసి సీర అప్పలనాయుడు దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవి సూర్యనారాయణరాజు తమ సతీమణితో గ్రామంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, గుజ్జంగి వలసల గ్రామంలో గ్రామ పెద్దలు అట్టాడ చిన్నమనాయుడు దంపతులు, భక్తులు సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజలు నర్వహించుకున్నారు. సాయంత్రం గ్రామ పురవీధుల్లో సీతారాముల విగ్రహాలతో భారీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

## గోపాలరాజు"కు అభినందనలు వెల్లువ



గజపతినగరం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) చైర్మన్గా నియమింపబడ్డ గజపతినగరానికి చెందిన పి.వి.వి.గోపాలరాజుకు అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి. చైర్మన్గా గోపాల రాజు పేరు ప్రకటించిన రోజు నుంచి నియోజవర్గంలోని ఆయన అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు,దుస్సాలులతో ముంచేత్తుతున్నారు. ఆయన ఇంటి వద్ద నాయకులు రాకపోకలతో సందడి వాతావరణం నెలకొంది. ప్రధానంగా ఆయన స్వగ్రామమైన ఎం.వెం కటాపురంలో పండగ వాతావరణం నెలకొంది.గత 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో సుదీర్ఘకాలం మచ్చలేని మనిషిగా ప్రయాణం చేసిన గోపాలరాజుకు ఆలస్యంగా నైనా, మంచి పదవి దక్కడంతో స్వగ్రామంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆనంద డోలికల్లో సంబరాలు చేసుకుంటున్నారు. ఆదివారం బిజెపి నాయకులు గోపాల రాజును కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.

### గోపాలరాజును సత్కరించిన మంత్రి కొండపల్లి

ఏఎంసి చైర్మన్గా నియమింపబడ్డ పి.వి.వి గోపాలరాజు ఆదివారం మంత్రి కొండపల్లి శ్రీనివాసు, మాజీ కేంద్రమంత్రి ,టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీనియర్ నేత కొండపల్లి కొండలరావు గోపాలరాజు కు శుభాకాంక్షలు తెలియజేసి, దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోపాలరాజు వెంట మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



శృంగవరపుకోట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

శ్రీరామ నవమి వేడుకలను మండల ప్రజలు ఆదివారం అత్యంత ఘనంగా జరుపు కున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అన్ని రామాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాలు వద్ద నవమి వేడుకల్లో భాగంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాలను కనీవినీ రీతిలో నిర్వహించారు. బాజా బజంత్రీలు నడుమ కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. అన్ని ఆలయాలు వద్ద మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం గ్రామ పురవీధుల్లో సీతారాముల విగ్రహాలతో భారీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. మొత్తం మీద శ్రీరామ నవమి వేడుకలు వాడవాడలా ఘనంగా జరిగాయి.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు..



చీపురుపల్లి,ఏప్రిల్ 6, ప్రభాతవార్త

శ్రీరామనవమి సందర్భంగా చీపురుపల్లి పట్టణం లోని పలువు వీధులలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకించి పట్టణంలోని పాత కుమ్మరి వీధిలు శ్రీరామనవమి సందర్భంగా సీతమ్మవారికి సారెని సమర్పించి జడ్పిటీసి సభ్యురాలు వలి రెడ్డి శిరీష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ పరిధిలోని శ్రీ రామాంజనేయ కాలనీ వంగపల్లి పేట జి అగ్రహారం తదితర ప్రాంతాలలో గల రామ మందిరాల్లో ఘనంగా సీతారామ కళ్యాణ మహోత్సవాలను నిర్వహించారు. చీపురుపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్ అలిగి శ్రీను, బుంగ కనికేశ్వరరావు, చీపురుపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ ప్రభాత్ కుమార్, మీసాల శ్రీనివాసరావు, ఊలపల్లి బసన్న, సోపేటి జగదీశ్వరరావు, దయంత్రి సతీష్, ఆకులు భవాని, కనకరాజు, డబ్బాడ ఆనంద్, పొడిమీటివలస గణేష్, వెంకీ, నాగచైతన్య, కాలనీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చీపురుపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజకవర్గంలో బిజెపి గుర్ల మండల మాజీ అధ్యక్షుడు కొండపల్లి శ్రీనివాసరావు, చీపురుపల్లి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కింతాడ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గరివిడి బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు రాజేష్ వర్మ పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం గరివిడి నుంచి చీపురుపల్లి సభా స్థలికి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బిజెపి పార్టీ వ్యవస్థాపకులు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఫోటోకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్ వర్మ, బీజేపీ పార్లమెంటరీ కన్వీనర్ శంభర లక్ష్మి నరసింహం, గోపాల్ రెడ్డి, గుర్ల మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, చీపురుపల్లి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కింతాడ ప్రదీప్ కుమార్, జిల్లా ఆర్టీఐ సెల్ కన్వీనర్ అప్పారావు, గరివిడి మండల అధ్యక్షుడు త్రినాథ్ రామ్, గుర్ల మండల అధ్యక్షుడు పోలిపల్లి కనకరాజు, బీజేపీ నాయకులు కార్యకర్తలు యువత పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు యువత దూరంగా ఉండాలి



పాచిపెంట, ఏప్రిల్6,ప్రభాతవార్త

మత్తు పదార్థాలైన (మాదకద్రవ్యాలుకు) యువత దూరంగా ఉండాలని స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ బలగ రాధ హితవు పలికారు. మండలంలో పనస పెద్దికోనవలస పంచాయతీలో గల పనసల పాడు గ్రామంలో అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చెడు వ్యసనాలు బారిన పడకుండా సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని సూచించారు. అలాగే ఏఎస్ఐ ఎన్ గంగులు మాట్లాడుతూ నాటు సార తయారుచేసిన అమ్మకాలు జరిపిన అలాగే మడ్డి కళ్ళు కాచిన అమ్మిన శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామాలయం ప్రతిష్ట మహోత్సవంలో మంత్రి ప్రత్యేక పూజలు



దత్తిరాజేరు, ఏప్రిల్6,ప్రభాతవార్త

మండల పరిధిలో గల భూపాలరాజ పురం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర సూక్ష్మ మధ్య చిన్న తరహా పరిశ్రమలశాఖా మంత్రి కొండపల్లి శీనువాస్ గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు వేద పండితులు మంత్రచ్ఛరణతో గోత్రనామాలు చదివి అభిషేకాలు పూజ చేసి ఆశీర్వచనం తీసుకున్నారు మూడు రోజులు నుండి రామమందిరం లో భక్తులుపూజలు చేసి తీర్థ ప్రసాదం స్వీకరించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామంలో రామ మందిరం నిర్మించడం వల్ల ప్రజలకు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ లక్ష్మీ గణపతి కటాక్షం ఎల్లప్పుడు దీవెనలు ఉంటాయన్నారు శ్రీరామనవమి రోజున ప్రతిష్ట జరపడం గ్రామానికి మంచి జరుగుతుంది అన్నారు ఆయన వెంట టిడిపి నాయకులు సుదాకర్ నీలకంఠం పాల్గొన్నారు

## రైలు కింద పడి యువకుడు మృతి

చీపురుపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

చీపురుపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో గూడ్స్ రైలు కింద పడి చీపురుపల్లి పట్టణానికి చెందిన ఇప్పుడు జగదీష్ అనే యువకుడు మృతి చెందాడు. పట్టాలు దాటుతుండగా ప్రమాదం జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. ఈ మేరకు రైల్వే పోలీస్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



**శ్రీరామనవమిని పురస్కరించుకుని విజయనగరం లోని పలు ఆలయాలను ఎమ్మెల్యే అదితి సందర్శించారు. పాల్ నగర్, కనపాకలో జరిగిన శ్రీరాముని కళ్యాణ మహోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. (విజయనగరం, ప్రభాతవార్త ప్రతినిధి**

## కన్నుల పండువగా సీతారాముల కళ్యాణ మహోత్సవం.. హాజరైన మంత్రి "కొండపల్లి"



గజపతినగరం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

మండలంలోని అన్ని రామాలయాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవము ఆదివారం కన్నుల పండవగా జరిగింది. తెల్లవారుజాము నుంచే రామాలయాలు, శిరిడీసాయి మందిరాలు భక్తులతో కిటకిట లాడాయి. ప్రధానంగా గజపతినగరం దేవస్థానం పరిధిలోని గల రామాలయం, బజార్ వీధిలో గల శ్రీ రామాలయం, వెంకటాపురం గ్రామంలోని రామాలయం, శిరిడిసాయి మందిరంలో, పురిటిపెంట మరుపినగర్‌లో గల శిరిడి సాయి మందిరంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం వైభవంగా జరిగింది.ప్రముఖ న్యాయవాది ఉప్పలపాటి రమేష్ బాబు దంపతులు కళ్యాణ మహోత్సవంలో కూర్చున్నారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం భారీగా నిర్వహించారు. బజారు వీధిలోని శ్రీ రామాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా, ఎన్నారై వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ హాజరై దర్శనం చేసుకున్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నూతనంగా నియమింపబడ్డ ఏఎంసీ చైర్మన్ పీ.వి.వి గోపాలరాజు, వైకుంఠం ప్రదీప్ కుమార్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పూసర్ల మోహన్, కొల్లా సాంబమూర్తి పాల్గొన్నారు.

## కురుపాం కోటలో ఘనంగా వసంత నవరాత్రి దీక్షలు



కురుపాం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

కురుపాం కోటలో ఉగాది నుండి శ్రీరామ నవమి వరకు ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే వైరు చర్ల కిషోర్ చంద్రదేవ్ అన్నారు ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా కోటలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత రెండు శతాబ్దాలుగా కోటలో హనుమాన్ సీతాలక్ష్మణ భరత్ శత్రుఘ్న సమేతంగా శ్రీరామ చంద్ర మూర్తి పూజలు వసంత నవరాత్రులు ఉగాది నుండి శ్రీరామనవమి వరకు లోక కళ్యాణ నిమిత్తం విశ్వశాంతి లక్ష్యంగా పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పూజలను వేద పండితులను తెప్పించి వారి ఆధ్వర్యంలో వేద పారాయణంలో నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. రుద్రాక్షలతో శివలింగము బాల లింగము రుద్రఅభిషేకము చండీయాగము శ్రీరామనవమి వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఆయన సతీమణితో పాటు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా పోలీస్ టీం



కురుపాం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

కురుపాం మండలం సింగుపురం గ్రామంలో గత 20 రోజులుగా శ్రీ జాకారమ్మ తల్లి యూత్ ఆధ్వర్యం లో జరిగిన మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌లో విజేతగా పోలీస్ టీం గెలిచింది. ఆదివారం రస వత్తరంగా జరిగిన ఫైనల్ పోటీల్లో బెల్లిడి జట్టుపై ఎల్విన్ పేట సీఐ బి హరి ఆధ్వర్యంలో పోలీస్ టీం విజయం సాధించింది. విన్నర్స్‌కు 20,000తో పాటు ట్రోఫీని మాజీ పార్లమెంట్ సభ్యులు వైరిచర్ల ప్రదీప్ చంద్ర దేవ్ అందించారు.రన్నర్స్‌గా నిలిచిన బెల్లిడి జట్టుకు పదివేల రూపాయలతో పాటు ట్రోఫీని ఎల్విన్ పేట సిఐ బి హరి అందించారు.

## ఎమ్మెల్సీ నాగబాబుతో గౌరీ నాయుడు మర్యాదపూర్వక భేటీ



లక్కవరపుకోట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి ఎమ్మెల్సీగా ఎన్నికైన జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబుని యువ సాహితీవేత్త, రాచ కొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ ఉపాధ్యక్షుడు, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ లీడర్ డాక్టర్ కిలారి గౌరీ నాయుడు కాకినాడ జిల్లా పిఠాపురంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నాగబాబుతో గౌరీ నాయుడు పలు అంశాలు చర్చించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిగ్రీ కళాశాల లో విద్యను బోధిస్తున్న అతిధి అధ్యాపకుల సమస్యల పై సుదీర్ఘంగా చర్చించారు. పిఠాపురం కేంద్రంగా నెలకొల్పిన సోమసుందర్ లిటరరీ ట్రస్ట్ కార్యక్రమాల గురించి నాగబాబు గౌరీ నాయుడునీ అడిగి తెలుసుకున్నారు. కాగా త్వరలో పిఠాపురం సోమసుందర్ లిటరరీ ట్రస్ట్ కార్యాలయాన్ని సందర్శిస్తానని నాగబాబు చెప్పినట్లు గౌరీ నాయుడు పేర్కొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

బొండపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

సీతారాముల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల కేంద్రమైన బొండపల్లితో పాటు దేవుపల్లి, గిట్టుపల్లి, ముద్దురు తదితర గ్రామాలలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కల్యాణ ఉతవంలో పాల్గొన్నారు. దాదాపు అన్ని గ్రామాల్లో భక్తులకు అన్నదానం చేసారు. జై శ్రీరామ నామస్మరణతో గామాలు మారు మోగాయి.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



గజపతినగరం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం గజపతినగరంలో ఘనంగా జరిగాయి. మండల పార్టీ అధ్యక్షులు మేటికోటి భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిదిగా బీజేపీ గజపతినగరం అసెంబ్లీ కన్వీనర్ సరిది దుర్గా ప్రసాద్ పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, 1980 ఏప్రిల్ 6 న భారతీయ జనతా పార్టీని దేశంలో జాతీయపార్టీగా మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి ప్రారంభించా రన్నారు. రెండు పార్లమెంటు స్థానాలతో ప్రారంభమైన పార్టీ ఈరోజు దేశంలో అత్యధిక పార్లమెంటు స్థానాలు, అత్యధిక రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నెలకొల్పి తిరుగులేని శక్తిగా ఎదిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వం లో పార్టీ మరింత ముందుకు దూసుకు వెళ్తుందని,భారతదేశన్ని 2047 నాటికి వికసత్ భారత్ వైపు తీసుకువెళ్తున్న సమయంలో నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడి పని చేయవలసిన సమయం ఆసన్నమైంద న్నారు. మాజీ మండల అధ్యక్షులు ఆరిశెట్టి ఏడుకొండలు, జిల్లా కార్యదర్శి మండపాక భారతి, జమ్ము్మ రమేష్, కగుపతి తవుడు,సత్యనారాయణ, ఈశ్వరరావు, పాల్గొన్నారు.

## మహిళలు భద్రతే ముఖ్యం- శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోండి : ఏఎస్ఐ శ్రీనివాసరావు



పార్వతీపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రత కోసమే రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని ఏఎస్ఐ శ్రీనివాస రావు అన్నారు. ఆదివారం పట్టణానికి ఆనుకొని ఉన్న జట్టు ఆశ్రమంలో మహిళలకు శక్తి యాప్ పై అవగాహన కల్పిస్తూ ప్రతి మహిళ భద్రత కోసమే శక్తి యాప్ తప్పకుండా డౌన్లోడ్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఏఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళా బాలికలు చిన్నారుల రక్షణ కోసం శక్తి యాప్ తీసుకొచ్చారని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిరంతరం విద్యార్థులకు మహిళలకు శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో మహిళలపై విద్యార్థులపై దాడులు ఆకతాయి వేధింపులు నియంత్రించేందుకు మహిళలకు రక్షణ కల్పించేందుకు నిరిచే చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ యాప్ డౌన్లోడ్ చేసుకుంటే అత్యవసర సమయంలో యాప్ తెరిచి అందులో ఎస్ఓఎస్ నొక్కితే ఫోన్లో కెమెరా ఆటోమేటిక్‌గా తెరుచుకొని పది నిమిషాల్లో వీడియో రికార్డు అవుతుందని ఆ సమాచారం క్షణాల్లో పోలిస్ కంట్రోల్ రూమ్‌కి చేరుతుందని వెంటనే పోలీసులు ఘటన స్థలానికి వచ్చి విద్యార్థులకు మహిళలకు రక్షణ కల్పిస్తారని అన్నారు. ఏఎస్ఐ శ్రీనివాసరావు, పీసీ. ప్రభాకర్ రావు, పిసి నిర్మల, చైతన్య దేవి, పద్మావతి, జట్టు ఆశ్రమం పద్మావతి మహిళలు పాల్గొన్నారు.

## సీతమ్మ తల్లి శతమానాలకి తులం బంగారం వితరణ



లక్కవరపుకోట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

మండలములోని రంగరాయపురం గ్రామములో ఆదివారం జరిగిన సీతారాముల కళ్యాణం సందర్బంగా ఇదే గ్రామానికి చెందిన కరెడ్ల సీతప్ప కుమారులు శ్రీరామ్ మూర్తి దంపతులు శ్రీను దంపతులు సీతమ్మ వారి కళ్యాణ నిమిత్తం తులం బంగారు శతమానాలను తండ్రి సీతప్ప ద్వారా మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరావు పారిశ్రామిక వేత్త రామ లాల్ ఇతర గ్రామపెద్దలు సమక్షములో రామాలయ కమిటీకి అందజేసారు రామాలయ పునర్నిర్మాణానికి దాతలు విరివిగా విరాళాలు అందిస్తున్నారు అని వారందరికీ ఆలయ కమిటీ కృతజ్ఞతులు తెలిపారు దాతలు ముందుకు వచ్చి సహకరించాలి అని మాజీ జడ్పీటీసీ విజ్ఞప్తి చేసారు కల్యాణం రామ శాస్త్రి ఆధ్వర్యములో వైభవంగా నిర్వహించగా మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేసారు.

## ప్రశాంత గరివిడిలో కల్లోలం సృష్టించిన కత్తిపోట్ల సంఘటన

గరివిడి ఏప్రిల్,6 ప్రభాతవార్త

ప్రశాంతతకు నిలయంగా నిలిచే గరివిడి మండలంలో కత్తిపోట్ల సంఘటన కల్లోలం సృష్టించింది. ఎన్నికల్లో ను,సభలు సమావేశాల్లోనూ, కళాశాలల్లోను, కార్మిక సభల్లోనూ ఎక్కడైనా, ఎప్పుడైనా గరివిడి మండలం ప్రశాంతంగా నిలిచేది.అధికారులు గరివిడి మండలంలోవిధులు నిర్వహణకు ఉత్సుకత చూపుతారు.ఎన్నికలు విధులు నిర్వహణ కు గరివిడి నే ఎంచుకుంటారు. తగువులు, తగాదాలు కొట్లాట లకు గరివిడి మండలం దూరంగా ఉంటుందని అందరికి నమ్మకం. అటువంటి ప్రశాంత మండలం వైపు రాష్ట్రము ఒక్కసారిగా చూపు మళ్లించింది. దీనికి ప్రధానకారణము శివరాం సంఘటన కారణంగా నిలిచింది. శివరాం కి చెందిన కోండ్రు అఖిల పై మోజు పడ్డ అదేగ్రామానికి చెందిన బురిలి ఆదినారాయణ అనే యువకుడు తనకు ప్రియురాలు దక్కక పోతుందని, తనకు దక్కని చెలికత్తె వేరెవరకు దక్కకూడదని తలచి వ్యూహం ప్రకారం కత్తె తో హతమార్చేందుకు ప్రయత్నించి పోలీసులకి చిక్కాడు.అఖిల ను తను పలుమార్లు బెదిరించి హతమార్చేందుకు హెచ్చరించి ఆఖరికి అనుకున్న పనిచేశాడు. ప్రియురాలి మోజులో తన జీవితాన్ని నాశనం చేసుకున్న యువకుడు గా నిలిచి పోయే ఆదినారాయణ దుశ్చర్యలు వలన మండలానికి ఉన్న కీర్తి ఒక్కసారిగా కూలిపోయింది. అపఖ్యాతి మూట గట్టే పరిస్థితి ఏర్పడింది. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితుడి ని పట్టుకున్నా..ఓ నిండు ప్రాణం పరిస్థితి ఎలా ఉంటుందో ..ఆ యువతి ఆరోగ్యం తో తిరిగి వచ్చినా సమాజంలో చిన్న చూపు తలవంపులు తో పెళ్ళి పీటలు ఎక్కే సమయంలో ఆ యువతి స్థితి ఎలా ఉంటుందో నన్న ఆందోళన ఆ కుటుంబాన్ని వెంటాడుతూనే ఉంటుంది.. ప్రశాంత గరివిడి ని కత్తి పోట్ల వ్యవహారం తో రాష్ట్రప్రజలు చూపు మరలించే విధంగా మారడం బాధకారమే..ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకూడదని ఈ ప్రాంత ప్రజల వాంచ.

### హత్యాయత్నం కేసులో నిందితుడిని కొద్ది గంటల్లోనే అరెస్టు చేశాం : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

గరివిడి మండలం శివరాం గ్రామంలో ఒక యువతిపై ఈ 5న దాడికి చేసి, హత్యాయత్నంకు పాల్పడిన అదే గ్రామానికి చెందిన నిందితుడు బురిలి ఆదినాయణ (21 )ను కొద్ది గంటల వ్యవధిలోనే అరెస్టు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించి వివరాలు తెలిపారు. శివరాంకి చెందిన కోండ్రు అఖిల (18 ) అనే యువతి తన ఇంటిలో ఇంటి పనులు చేస్తుండగా నిందితుడు దాడికి పాల్పడ్డాడు. యువకుడు పరారీ కాకుండా వాహన తనిఖీలు చేపట్టడం, ఇతర పోలీసు స్టేషన్లును అప్రమత్తం చేసామన్నారు. నేర స్థలంను క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సందర్శించి, నేర స్థలం క్షుణ్ణంగా పరిశీలించి, కొన్ని సాంకేతిక ఆధారాలను సేకరించామన్నారు. బాధితురాలు చెప్పిన ఆధారాలతో బురిలి ఆదినారాయణను కొద్ది గంటల్లోనే అదుపులోకి తీసుకొని, విచారణ చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## గాయపడిన యువతికి మెరుగైన వైద్యం: కిమిడి కళా వెంకట్రావు



చీపురుపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

యువకుడి చేతులు గాయపడిన యువతీకి మెరుగైన వైద్యాన్ని అందజేయాలని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. గరివిడి మండలం శివరాం గ్రామానికి చెందిన అఖిల అనే యువతి ఇటీవల ఓ యువకుడి చేతిలో గాయపడిన సంఘటన తెలిసినదే. తీవ్రంగా గాయపడిన యువతిని విజయనగరం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఆదివారం చీపురుపల్లి శాసనసభ్యులు కళా వెంకట్రావు ఆసుపత్రిలో యువతని పరామర్శించి వైద్యులను సంప్రదించి ఆమె ఆరోగ్య పరిస్థితి పైన ఆరా తీశారు. యువతికి మెరుగైన వైద్య చికిత్సలను అందజేయాలని ఈ సందర్భంగా వైద్యులకు ఆయన సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఘటన జరిగిన వెంటనే పోలీసులు స్పందించారన్నారు. ఘటనకు కారకులైన వారి పైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రశాంతంగా ఉండే చీపురుపల్లి నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. చీపురుపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విషనగిరి శ్రీనివాసరావు గరివిడి చీపురుపల్లి మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా చేసిన పోరాట ఫలితంగా ప్రారంభమైన కల్వర్టు పనులు : సిర్ల

కొత్తూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



అలికాం-బత్తిలి ప్రధాన రహదారి మార్గంలోని కొత్తూరు-పారాపురం గ్రామాల మధ్య మురికినీరు నిల్వ సమస్యను పరిష్కారం చేయాలని కోరుతూ గత రెండు సంవత్సరాలు దశలవారీగా కేసులు సైతం ఎదుర్కొని చేసిన పోరాటం ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం 26 లక్షల రూపాయలు మురికి కాలువలు నిర్మాణం కోసం మంజూరు చేయటాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ స్థానిక ఎమ్మెల్యే ఎంజీఆర్ తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ దశల వారీగా గత ప్రభుత్వ హయాంలో పెద్దఎత్తున వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేసిన పోరాటాలకు అప్పటి ప్రభుత్వం పెట్టిన కేసులు తక్షణమే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కల్వర్టు నిర్మాణ పనులకు మంజూరు చేసిన నిధులతో తక్షణమే మురికి కాలువల పనులు యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని కోరారు. వీటితో పాటు మూసివేసిన ప్రభుత్వ ఖానాను తెరిపించాలని ఆయన అన్నారు. అదేవిధంగా పోరాట కాలంలో సహకరించిన ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు.

## పోస్టల్ బీమా పథకంపై అవగాహన

కవిటి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ఉద్దానం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మరియు పోస్టల్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా కవిటి శ్రీచింతామణి అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన పోస్టల్ బీమా పథకంపై అవగాహన కార్యక్రమం మరియు ప్రతి ఒక్కరికి బీమా ఉండాలని అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించారు. దీనికి పూర్తి సహకారాన్ని తపాలా శాఖ అందించారు. ఈ కార్యక్రమంలో మొత్తంగా ఉద్దానం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులందరూ 755తో పోస్టల్ బీమా ఉమ్మడిగా చేయించారు. ప్రతి ఒక్కరూ పోస్టల్ బీమా చేయండి, ప్రతి ఒక్కరూ పథకాన్ని మరియు ఈ బీమా యొక్క లాభాలను సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షులు పొట్నూరు రాజశేఖర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు గంతి శ్రీనివాస, కార్యదర్శి రెల్ల నితిన్‌రాజ్, కార్యవర్గ సభ్యులు, తపాలాశాఖ వారు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట మరియు కంచిలి మండలాల ఫోటోగ్రాఫర్లు మొత్తం 51 మంది పోస్టల్ బీమా ఒకేసారి చేయించడమైంది.

## గణితంపై ఆసక్తి పెంచేందుకు గణిత దశావధానం దోహదపడుతుంది

కంచిలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



గణితంపై ఆసక్తి పెంచేందుకు గణిత దశావధానం ఎంతో దోహదపడుతుందని కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని మడ్డు తిరుపతిరావు మాస్టర్ అన్నారు. ఆదివారం సోంపేట పట్టణంలోని శ్రీదుర్గా కోచింగ్ సెంటర్ ఆవరణలో డైరెక్టర్ గేదెల నీలాచలం అధ్యక్షతన జరిగిన గణిత అవధానం కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా జరిగింది. విద్యార్థులు పృచ్ఛకులుగా వ్యవహరిస్తూ గణితంలో వివిధ అంశాలైన ఘన మూలాలు సమస్యాపూరణం, పంచమ మూలాలు, మనో సంకలనం, వారగణన, దత్త భిన్నాంకం, తదితర అంశాలుపైన అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో సమాధానాలు చెబుతూ అందరినీ అబ్బురపరిచారు. కార్యక్రమంలో చివర చేసిన ధారణ అంటే కార్యక్రమం మొదటి నుంచి చివరి వరకు జరిగిన ప్రశ్న జవాబులు గుర్తు పెట్టుకుని మరల వరుసగా చెప్పడం అందరినీ ఆశ్చర్య పర్చింది. డైరెక్టర్ గేదెల నీలాచలం మాట్లాడుతూ విద్యార్థులకు గణితంపై ఉత్సుకతను గణిత అవధానం ఎంతో దోహదపడుతుందని, ప్రస్తుతం చరవాణి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరు వాటి మోజులో పడి తమ జ్ఞాపకశక్తిని పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా అవధాని మడ్డు తిరుపతిరావు మాస్టర్‌ను కోచింగ్ సెంటర్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగేష్‌సాహు, రాజేష్, కళ్యాణ్, వాసుదేవ్, కిషోర్, లీలారాణి, యమున, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రచారకర్తగా నాని

మందస, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిన ఐటిసి లిమిటెడ్ యొక్క ఆశీర్వాద్ మసాలాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి తమ బ్రాండ్ అంబాసిడర్‌గా టాలీవుడ్ నేచురల్ స్టార్ నానిని ఎంచుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఈ బ్రాండ్ తన ప్రాంతీయ ప్రచారంలో భాగంగా 'దమ్ము మీదే, స్టార్ మీరే' అంటూ కొత్త టెలివిజన్ వాణిజ్య ప్రకటన (టీవీసీ)ను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ స్పైసెస్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా మాట్లాడుతూ జీవితాతీత ఆకర్షణకు చిరునామాగా నిలిచే నాని, ఆశీర్వాద్ మసాలాల యొక్క ప్రధాన విలువలైన ఆకర్షణీయమైన, శక్తివంతమైన అద్భుతమైన రుచి, పూర్తిస్థాయి దమ్మును సంపూర్ణంగా ప్రతిబింబిస్తారన్నారు.

## ఘనంగా శ్రీసీతారామ కళ్యాణ వేడుకలు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండలం ఊడికలపాడు గ్రామంలో శ్రీరామక్షేత్రంలో శ్రీసీతారామ కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పురోహితులు బ్రహ్మశ్రీ సునరావు చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో సుమారు 30 జంటలతో శ్రీసీతారామ కళ్యాణాన్ని కనులపండుగగా జరిపించారు. ఈ కళ్యాణ వైభోగాన్ని స్వగ్రామంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులంతా పెద్దసంఖ్యలో సీతారాములను దర్శించి, తిలకించి పులకించిపోయారు. మధ్యాహ్నం 12 గంటలకు సుమారు 5వేల మందికి అన్నసమారాధన జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సనపల కరుణకుమార్, గ్రామపెద్దలు హనుమంతు వెంకటరావు, మెండ తిరుపతి రావు, నేతింటి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీరామనవమి సందర్భంగా కోట బొమ్మాళి మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామ శ్రీరామమందిరంలో పూజారి సత్యనారాయణ దంపతులచే ఘనంగా సీతారామ కళ్యాణం నిర్వహించారు. గంగారం, వెంకన్నపేట, యలమంచిలి, చిట్టివలస, చపితిపేట, సుబ్బారావుపేట, కోటబొమ్మాళి గ్రామాలకు చెందిన పలు శ్రీరామ మందిరాలు, రామాలయాల్లో నవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## పీఎం జన్ మన్ పథకం సద్వినియోగం చేసుకోండి

### పలు ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే నిమ్మక

సీతంపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



సీతంపేట మండలంలోని పీఎం జన్ మన్ పథకం కింద గిరిజనుల త్రాగునీటి అవసరాలు తీర్చడానికి చేపట్టే 'గ్రౌండ్ లెవల్ వాటర్ ట్యాంకు, ఇంటింటికి మంచినీటి నీటి కుళాయిలను స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆదివారం పలు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడ గ్రామంలో పీఎం జన్ మన్ పథకం ద్వారా రూ.10లక్షల రూపాయల అంచనాతో నిర్మించే ట్యాంక్ ఉపయోగించుకోవాలి అన్నారు. దుగ్గి గ్రామంలో 8లక్షల రూపాయల అంచనాతో నిర్మించే ట్యాంక్ ఉపయోగించుకోవాలి అన్నారు. దుగ్గి గ్రామంలో 8లక్షల రూపాయల అంచనా విలువతో వాటర్ ట్యాంక్ ఇంటింటికి మంజూరైన నీటి కుళాయిలు శంకుస్థాపన చేశారు. అనంతరం దుగ్గి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ పార్టీ చెందిన సర్పంచ్ కొండగొర్రి పెంటమ్మ వైసీపీ కార్యకర్తలు 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాలకొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బిడ్డిక సంధ్యారాణి, సీతంపేట జీసీసి సొసైటీ ఛైర్మన్ రామారావు, ఐటిడిపి కోఆర్డినేటర్ ఇమరక పవన్, జనసేన మండల అధ్యక్షులు మండంగి విశ్వనాథం, మండంగి ప్రకాశం, గంగారావు, ఇమరక ప్రకాష్, కురంగి అజయ్, సవర మోహన్‌పాల్, జనసేన నాయకులు కోటి పాల్గొన్నారు.

## కొత్తూరు బివికెలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

కొత్తూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కొత్తూరులో గల భారతి విజ్ఞాన కేంద్రం హైస్కూల్ (బివికె)లో శనివారం రాత్రి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి శ్రీకాకుళం భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బివికెలో విద్యనభ్యసించే విద్యార్థులు మానసికంగా, శారీరకంగా మన హిందూ సంప్రదాయాలు, హిందూ ధర్మం గురించి మంచి అవగాహన ఉంటుందన్నారు. విద్యార్థి దశ నుంచి పిల్లలకు గురువులు నేర్పించే విధానం వారి జీవితాలలో పెను మార్పులు తీసుకు వస్తున్నారని ఆయన అన్నారు. పిల్లలు చెప్పే శ్లోకాలు, నృత్యాలు చూసే వారికి ఎంతో ఆనందాన్ని కలుగజేశాయని ఆయన కితాబిచ్చారు. అంతకంటే ముందు పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, కొత్తూరు మండల అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, కొత్తూరు మాజీ సర్పంచ్ లోతుగెడ్డ తాతబాబు, మండల విద్యాశాఖాధికారి ఎన్.శ్రీనివాసరావులతో పాటు పలువురు అతిథులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తజనం

కొత్తూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని అన్ని రామాలయాలకు భక్తులు పోటెత్తారు. ప్రధానంగా కొత్తూరు, పారాపురం రామాలయాలకు ఆదివారం ఉదయం నుంచే భక్తులు క్యూ కట్టారు. భక్తులు స్వామి వారికి భక్తిశ్రద్ధలతో పూజలు జరిపి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పారాపురం రామాలయంలో జరిపిన అన్నదాన కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు.

## టెక్కలిలో శాంతిభద్రతలు లోపించాయి

### -అధికారులపై టీడీపీ నాయకుడి నోటి దురుసు ప్రవర్తన విచారకరం -వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్

నందిగాం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



గవర్నర్‌ను దూషించడం, అధికారులను బెదిరించడం మంత్రి అచ్చెన్నాయుడు నైజమని, అదే బాటలో టీడీపీ నాయకులు బరి తెగిస్తూ నోటికి ఇష్టం వచ్చినట్లుగా దూషిస్తున్నారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. జిల్లా కలెక్టర్, టెక్కలి ఆర్‌డిఓపై సంతబొమ్మాళి టీడీపీ మండల అధ్యక్షుడు జీరు భీమారావు చేసిన వ్యాఖ్యలను తిలక్ ఖండించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ సంఘటనతో టెక్కలి నియోజకవర్గంలో శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయనే విషయం తేటతెల్లమైందన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు అండతోనే లెక్క లేని అరాచకాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా అధికారులకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటని తిలక్ నిలదీశారు. ఇప్పటికైనా గ్రామాల్లో టీడీపీ నాయకులంతా పేదలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు ఏకంగా అధికారులపై దాడి చేస్తామని హెచ్చరించడం రాక్షసపాలనకు నిదర్శనమని తిలక్ మండిపడ్డారు. నియోజకవర్గంలో మంత్రి అచ్చెన్నాయుడు, ఆయన సోదరుడి అండతో మైనింగ్ మాఫియాలు, లిక్కర్ మాఫియాలు, ఒడిశా నుంచి గంజాయి రవాణా యథేచ్ఛగా జరుగుతున్నప్పటికీ అక్రమాలకు పాల్పడుతున్న వారికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని దుయ్యబట్టారు. మంత్రి తన సామాజిక వర్గానికి చెందిన పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో తారాస్థాయి తప్పులు చేయిస్తున్నారని దీనికి తగిన మూల్యం చెల్లించుకుంటారని వెల్లడించారు. అలాగే జిల్లా కలెక్టర్, టెక్కలి ఆర్‌డిఓను తీవ్రంగా దూషించిన భీమారావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శ్రీరామ క్షేత్రాన్ని దర్శించుకున్న మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండలంలో గల నిమ్మాడ శ్రీరామ మందిరంను రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం దర్శించుకుని శ్రీసీతారామ కళ్యాణం కుటుంబ సభ్యులతో నిర్వహించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఇదే గ్రామంలో గల శ్రీఉమా నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, న్యాయవాది కింజరాపు అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై

ఆముదాలవలస, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



పురపాలక సంఘంలో గేట్‌లో మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని పాలకొండ ఎస్సై జివిరమణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి ఈ సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందదాయకంగా ఉందన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు చేస్తే ఆ సంస్థలకు మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మెండ శ్రీనివాసరావు, శంకర్ ప్రసాద్, జి.ఈశ్వర్, విజయ్, సౌమ్య, మాధవి, నీలిమ, భాగ్యలక్ష్మి, మాధవ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ఆముదాలవలస, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ఆముదాలవలస (శ్రీకాకుళం రోడ్డు) రైల్వేస్టేషన్ సమీపంలో ఊసవానిపేట రైల్వేగేటు వద్ద ఆదివారం వ్యక్తి మృతి చెందినట్లురైల్వే పోలీసులు తెలిపారు. మృతుని జేబులో ఉన్న ఓటరుకార్డు ఆధారంగా అస్సాం రాష్ట్రానికి చెందిన బలిన్ దుర (25)గా గుర్తించినట్లు జీఆర్‌పి ఎస్సై మధుసూదనరావు తెలిపారు. ప్రయాణిస్తున్న రైలు నుంచి జారి పడడంతో మృతి చెంది ఉంటాడని భావిస్తున్నట్లు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

కోటబొమ్మాళి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండలంలో గల హరిశ్చంద్రపురం, యలమంచిలి, గురు వెల్లిపేట గ్రామాల్లో ఆదివారం ఘనంగా భారతీయ జనతాపార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం ఆయా పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. హరిశ్చంద్రపురంలో మండల బీజేపీ పార్టీ అధ్య క్షుడు మెట్ట తిరుమలరావు, గురువెల్లిపేటలో బిజేపీ నాయకుడు, మాజీ సైనిక అధికారి మెట్ట మన్మథరావు, యలమంచిలిలో బిజేపీ నాయకులు కవిటి మన్మథరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. పలువురు బిజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

కంచిలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



కంచిలి రైల్వేస్టేషన్ ఆవరణలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించబడ్డాయి. ఆదివారం ఉదయం సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాలను దాత సంజయ్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో ఊరేగిస్తూ రైల్వేస్టేషన్ ఆవరణలో శ్రీరామ మందిరంలో ఏర్పాటు చేశారు. గతంలో కంటే ఈసారి శ్రీరామనవమి పూజలకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఉత్సవాలను రైల్వే సిబ్బంది, స్థానిక ప్రజలు కలిసి తొమ్మిది రోజులు పాటు ఘనంగా జరుపుకుంటారు.

## రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలి

### ఎన్‌ఆర్‌ఐలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆముదాలవలస, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అమెరికాలో స్థిరపడిన తెలుగు రాష్ట్రానికి చెందిన ఎన్‌ఆర్‌ఐలు ముందుకు రావాలని ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయుసీ చైర్మన్ కూన రవికుమార్ పిలుపునిచ్చారు. అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్‌లో ఎన్‌ఆర్‌ఐలు ఏర్పాటు చేసిన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి-తెలుగుదేశం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తెలుగువారు అమెరికాలో అన్ని రంగాల్లో ఉన్నతమైన స్థానాల్లో ఉండడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అమెరికాలో స్థిరపడిన ఎన్‌ఆర్‌ఐ సోదరులందరూ ఆంధ్రప్రదేశ్, భారతదేశంలోను అన్ని రకాల పరిశ్రమలు పెట్టాలని కోరారు. మాతృభూమి రుణం తీర్చుకోవాలంటే ఆంధ్రరాష్ట్ర యువతకు ఉపాధి కల్పించాలని అన్నారు.

## వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో 'వాట్ నెక్స్ట్' కార్యక్రమం

కొత్తూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



స్థానిక వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్థ దత్తత గ్రామాల్లో 10వ తరగతి మరియు ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు శనివారం వాట్ నెక్స్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సంస్థ కార్యదర్శి బానాల సంజీవరావు బాలకార్మికులు, బాల్య వివాహాలు, విద్యాహక్కు చట్టం-2009, ఉచిత నిర్బంధ విద్య, ఆరోగ్యం, పోషకాహారం తదితర హక్కుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. అలాగే వాట్ నెక్స్ట్ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ఏ దిశగా చదువులు కొనసాగించాలి? ఏ కోర్సులకు మంచి అవకాశాలు ఉన్నాయనే అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ఆయా అంశాలపై వెలుగు అసోసియేషన్ సిబ్బంది బి.వెన్నెల, బి.వసంత, ఎస్.ఆనందరావు, ఎస్‌టి మిన్నారావు, ఎస్.టి శంకరరావు, కె.దాసునాయుడులు చార్టులు తయారు చేసి విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన సదస్సుకు 32 గ్రామాల నుంచి 54 మంది విద్యార్థినీ విద్యార్థులు, వెలుగు అసోసియేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ఈదుపురం రామ మందిరం పునఃప్రతిష్ట

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ఈదుపురం రామమందిరం పునఃప్రతిష్ట మరియు సీతారామ లక్ష్మణ ఆంజనేయ సహిత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. తొలిరోజు బాహుదానది పవిత్ర జలాలతో జలాదివాసం రుత్వికులు నిర్వహించారు. కోలాటం, సన్నాయిమేళం, హరేరామ హరేకృష్ణ గోష్ఠితో జలాదివాసం జరిగింది. అనంతరం ప్రతిష్ట కార్యక్రమంలో హరేరామ హరేకృష్ణ మహా మంత్ర యజ్ఞం నిర్వహించారు. ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ పూజల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం జరిగింది. పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లా ట్రేడ్ సెల్ కన్వీనర్ జి.సాయికామేష్ బస్టాండ్‌లో పార్టీ జెండా ఆవిష్కరించారు. అలాగే పట్టణ మరియు రూరల్ పోలీస్‌స్టేషన్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్స్ పంచిపెట్టారు. కార్యక్రమంలో మంగి లక్ష్మి, జగన్‌రెడ్డి, రామ్మూర్తి, నందిని, శశి, తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డుకు శంకుస్థాపన

సోంపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



సోంపేట మండలం చిన్నమామిడిపల్లి గ్రామానికి చెందిన పాత జాతీయ రహదారి కొత్తపేట వైపు కొత్తగా 95 లక్షల రూపాయల నిధులతో మంజూరైన తారు రోడ్డు నిర్మాణానికి ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, జనసేన ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాదవ్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి రాజు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చంద్రమోహన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే వేలాది కోట్లు ఖర్చు చేసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం జనసేన అధ్యక్షుడు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేస్తోన్న కృషి అభినందనీయమని అన్నారు. గ్రామస్తుల చిరకాల కోరికలు తీర్చడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా అన్నారు. సోంపేట మండలంలో ఇప్పటికే వేలాది కోట్లు అన్ని గ్రామాలకు పక్క రహదారుల నిర్మాణం చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

సంతకవిటి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



సంతకవిటి మండలంలో చుట్టుప్రక్కల గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం కనులపండుగగా నిర్వహిం చడం జరిగింది. సోమన్నపేట గ్రామంలో సీతారాము ల కళ్యాణ మహోత్సవం దూబ రాంబాబు సౌమ్య దంపతులు నిర్వహించడం జరిగింది. అలాగే సంతకవిటిలో గట్టి రఘు దంపతులు నిర్వహించారు. సీతారామ కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాయంకాలం రాములవారిని మంగళ వాయిద్యాలతో భజనలతో భక్తిశ్రద్ధలతో సీతారాములని ఊరేగించడం జరిగింది.

## జలుమూరులో ఘనంగా సీతారాముల కళ్యాణం

జలుమూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండలంలోని వెలుసోద, రామయ్యవలస, కూర్మనాధపురం, శ్రీముఖలింగంతో పాటుగా పలు గ్రామాలలో ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. వెలుసోద గ్రామంలో రామమందిరం వద్ద శ్రీరామ నామ సప్తహ (భజన) మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ఉగాది నుంచి ప్రారంభమై నవమి వరకు 36 భజన బృందాలచే ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపారు.ఈ ఆలయ ధర్మకర్త, నిర్వాహకులు ప్రముఖ అడ్వకేట్ తండ్యాల జగన్నధరావు అండ్ సన్స్, రామలింగేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో జరిపారు. అదే విధంగా రామయ్యవలస, కూర్మనాధపురం గ్రామాల్లో కళ్యాణ మహోత్సవంలో గొద్ది రమణ, గిరి, మొయ్యి గోపాలరావు దంపతులు కంకణం కట్టుకుని పూజలు నిర్వహించినట్లు గ్రామ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు కృతజ్ఞులై తీర్థప్రసాదములు స్వీకరించారు. సర్పంచ్ నాగేశ్వరరావు, కొర్ని సూరన్నాయుడు, శ్రీనివాసరావు, ప్రజలు, పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అశోక్

సోంపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



సీతారాముల కృపా కటాక్షం మనందరిపై ఉండాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సోంపేట మండలం ఎర్రముక్కాం రామాలయంలో ఆదివారం పూజలు నిర్వహించారు. స్థానిక రామ భక్తులు, పూజాకమిటీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నమామిడిపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇంటింటా శ్రీరామనవమి పర్వదినాన్ని, రాములవారి కళ్యాణాన్ని వేడుకగా జరుపుకోవాలని అన్నారు. ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులు ప్రజలందరిపై సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి రాజు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్, బైపల్లి అప్పల స్వామి, కోనేటి కోదండరావు, ఎస్పీ శ్యామల,వాసుపల్లి కృష్ణారావు, బడే ఈశ్వరరావు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు, భక్తులు, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే

జలుమూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



జలుమూరు మండలంలోని దరివాడ గ్రామంలో అభయాంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా గ్రామ కమిటీ ఆహ్వానం మేరకు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. దివంగత పొన్నాన రామచంద్రరావు జ్ఞాపకార్థం శ్రీరామనవమి సందర్భంగా ఆయన భార్య సరోజిని ఈ ఆలయాన్ని నిర్మించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగాలవలస సర్పంచ్ దుంగ స్వామిబాబు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తండ్యాలపేట బ్రిడ్జి పనులకు శంకుస్థాపన

జలుమూరు/నరసన్నపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండలంలోని ఉర్లాం పంచాయతీలోని బడ్డవానిపేట నుంచి తండ్యాలపేట బ్రిడ్జి పనులకు శంకుస్థాపన అనంతరం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. శంకుస్థాపకులు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, సభాధ్యక్షులు బగ్గు రమణమూర్తి, ముఖ్య అతిథులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్, రాష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఎన్నారై, సాధికారిక శాఖ మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, డైరీ, ఫిషరీస్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, తదితర గౌరవ అతిథులు, విశిష్ట అతిథులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ కమిటీల రాష్ట్ర పార్లమెంట్, నియోజకవర్గ మండల కమిటీ సభ్యులు, అధ్యక్షులు, మహిళా కమిటీ సభ్యులు, తెలుగు యువత సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

కవిటి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండలంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. డొంకపుట్టుగలో జరిగిన నవమి ఉత్సవాల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు చామంతి దంపతులు స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కవిటిలో జరిగిన శ్రీరామనవమి ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులు తిలకించి పరవశించిపోయారు. అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

7 -4pg9Cheli.qxd:7 -4pg9Cheli.qxd 1/1/02 5:52 AM Page 1



# పిల్లలకు పఠనాసక్తి..

రోజంతా ఏదో హడావుడిగా గడిపేస్తూ చదువులో మునిగిపోతున్నరు ఇప్పటి పిల్లలు. ఒకప్పుడు పిల్లలకు కథలు చెపుతుంటే ఊ కొడొతూ పడుకునేవారు. ఇప్పుడు కథలు నానమ్మలు, తాతయ్యలు ఉండే కుటుంబాలు తక్కువే అని చెప్పొచ్చు. పిల్లలకు స్కూలు, ట్యూషన్‌లు, కోచింగ్‌లతో తీరిక లేకుండా పోయింది. అయినప్పటికీ కథలు అంటే ఇష్టపడనివారు ఉండరు. పెరిగిన సాంకేతికతతో ఏదో ఒక రకంగా కథలు, కార్టూన్లు చూస్తుంటారు. పుస్తకాలు చదివే అలవాటు తక్కువే అయినప్పటికీ చదవిడం ఎంతో ఆరోగ్యకరమైన అలవాటు. కథల పుస్తకాలు మాత్రమే కాదు. ఏ పుస్తకాలైన చదవడం వల్ల ప్రపంచాన్ని అర్థం చేసుకోవచ్చు. చదివే అలవాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచి, జ్ఞానాన్ని నింపుతుంది. చిన్నప్పటి నుంచే పిల్లల్లో చదవటం అలవాటు చేయాలి. సాధారణంగా పిల్లలు ఏదైనా పెద్దల నుండే నేర్చుకుంటారు. వయస్సుకు తగిన పుస్తకాలు చదవడం వల్ల పిల్లలు పఠన స్థాయికి తగిన పుస్తకాలు ఎంచుకునేలా చూడాలి. ముందుగా చిన్న పిల్లల కోసం బొమ్మలతో ఉండే పుస్తకాలు వారిని ఇవ్వాలి. వాళ్ల ఆసక్తిని గమనించి అందుకు తగిన పుస్తకాలు ఇస్తే వాళ్లలో చదవాలనే ఆసక్తి కూడా పెరుగుతుంది. రాత్రి భోజనం తరువాత కొద్దిసేపు చదవడం ఉండేలా చేయాలి. అలా చేస్తే వారికి కూడా ఆసక్తి పెరిగి రోజూ ఆ సమయానికి పుస్తకాలు ముందేసుకుంటారు. పిల్లలతో పాటు పెద్దవాళ్లు కూడా పుస్తకాలు చదువుతుంటే పిల్లలకు చదివే ఆసక్తి, నైపుణ్యం వృద్ధి చెందుతుంది.

స్క్రీన్ సమయం తగ్గించుకుని పుస్తకాలు చదివేందుకు ఆసక్తి చూపుతున్న పిల్లలకు ఏదైనా బహుమతులను ఇస్తూ ఉండాలి. ఇది వారికి చదవడానికి ప్రోత్సహాన్ని ఇస్తుంది. వాళ్లకు నచ్చే పుస్తకాలు, పెన్నులు, చిన్న చిన్న డైరీలు ఇస్తూ ఉండాలి. డైరీలో రాసే అలవాటు అలవడుతుంది. ఇలాబాగుంది కదూ! మీరు కూడా మీ పిల్లలకు ఇలాంటి అలవాట్లు చేస్తారు కదూ!



## ఆధ్యాత్మికం

# మహాభక్తురాలు మీరా!

శ్రీకృష్ణుడే సఖుడు, సర్వస్వం అని భావించి, ఆయన కోసమే తపించి తరించిన మహాభక్తురాలు మీరాబాయి. ఆ కృష్ణ ప్రేమిక ప్రత్యక్షంగా, పరోక్షంగా మన సనాతన ధర్మంలోని నవవిధ భక్తి మార్గాలను అనుసరించింది. నల్లనయ్యకు అంతరంగిక భక్తురాలై, అశేష ఆస్తిక జనావళికి ఆదర్శమూర్తిగా నిలిచారు. మీరా మొదట సాధువుల ద్వారా ఆ నవనీత చోరుడి లీలల్ని శ్రవణం చేసింది. ఆయన మహాత్మ్యాన్ని అనుభూతి చెందాక తనూ ఆశువుగా గీతాలు రచించి కీర్తించింది. ప్రాపంచిక బంధాల్లో తామరాకుపై నీటిబొట్టులా ఉంటూ ఆ పరమ పురుషుడి స్మరణలో కాలం గడిపింది. శ్యామసుందరుణ్ణి సాక్షాత్కరించుకున్నాక.. ఆయన పాదసేవనం, అర్చనల్లోనే తన్మయురాలవుతూ గీతాలాపనతో నిత్యం వందనాలు అర్పించింది. జీవితమంతా దామోదరుడికి దాస్యం చేసింది. ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించిన స్థితిలో ఆయనతో సఖ్యతను పెంచుకుంది. తుట్టతుదకు ఆత్మ నివేదన చేసుకొని ఆయన ఐక్యత లోనే పోయింది. అలా శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చన, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మ నివేదనం.. అనే తొమ్మిది భక్తి తోవల్లో పుండరీకాక్షుణ్ణి ప్రసన్నం చేసుకుంది. తన హృదయాన్ని తాండవకృష్ణుడి నివాసంగా మార్చుకుంది. మురళీ మోహనుడి భక్తి సామ్రాజ్యంలో మహారాణిగా వెలిగింది. అందుకే ఎందరో ఆధ్యాత్మిక సాధకులు మీరాబాయిని అపర రాధాదేవిగా ఆరాధిస్తారు. తల్లి మాటలతో తన్మయురాలైంది. నాలుగేళ్ల వయసులో తల్లితో కలసి ఓ పెళ్లికి వెళ్లిన మీరా వధూవరులను చూసి తన వరుడెవరని అనడిగింది. తల్లి నవ్వుతూ కృష్ణుడి విగ్రహం చూపింది. అది మీరా పసి మనసులో ముద్రించుకుంది. శ్రీకృష్ణుడే తన భర్తని నమ్మింది. అలాంటి మరో సంఘటనే మీరాను ఆ మురారికి చేరువ చేసింది. ఒకరోజు ఓ సాధువు వద్దనున్న కృష్ణుని కంచు విగ్రహం చూసి ఆకర్షితురాలై అది కావాలి. రోజూ నియమంగా పూజిస్తానంటేనే ఇస్తానన్నాడు. సరేనని ప్రతిమను తీసుకొని పరవశించిపోయింది. నాటి నుంచి మాధవుని ఆ మూర్తే లోకమైంది. 'హరీమైతో ప్రేమ్ దివానీ..ఖి అని పాడుకునేది మీరా. లోకంలో ప్రతి ప్రేమకూ ఓ పరిమితి ఉంది కానీ ఆ పరమాత్మ ప్రేమకు మేర లేదనేది మీరా. భగవంతుణ్ణి అంతరంగంలో ఆసీనుణికున్న ఆమె, మహారాణి కోసం కూడా తృణప్రాయంగా తోసిపుచ్చింది.

## క్యారెట్ అల్లం పచ్చడి

కావలసిన పదార్థాలు: నిలువుగా తరిగిన క్యారెట్, అల్లం ముక్కలు: ఒక కప్పు చొప్పున, కారం: అర కప్పు, పప్పుల నూనె: ఒక కప్పు, ఆవాలు, మెంతులు, జీలకర్ర, సోంపు: ఒక టేబుల్ స్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, పసుపు: ఒక టీస్పూన్.

తయారీ: ముందుగా మెంతులు, జీలకర్ర, ఆవాలు, సోంపు వేయించి పొడిచేసి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో క్యారెట్, అల్లం ముక్కలు, ఉప్పు, కారం, పసుపు, నూనెతోపాటు ముందుగా సిద్ధంచేసి పెట్టుకున్న పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని నాలుగు గంటలపాటు నాన బెడితే నోరూరించే క్యారెట్ అల్లం పచ్చడి సిద్ధం. గాలి చొరబడని సీసాలో నెలరోజులు నిల్వ ఉంటుంది.



# రాత్రి భోజనంలో అల్పాహారాలు

బరువు తగ్గాలనో, ఆరోగ్య సమస్యల్ని దూరం చేసుకోవడానికో.. వివిధ ఆహార నియమాలను పాటిస్తుంటారు కొంతమంది. ఈ క్రమంలోనే రాత్రుళ్లు తేలికపాటి ఆహారం తీసుకుంటుంటారు. కొంతమందైతే ఉదయం తీసుకునే అల్పాహారాన్నే రాత్రి భోజన సమయంలోనూ తీసుకుంటుంటారు. నిజానికి ఈ ఆలోచన మంచిదే అయినా.. అన్ని రకాల అల్పాహారాలు డిన్నర్‌కి సరిపడవంటున్నారు నిపుణులు. ఇది విస్మరిస్తే జీర్ణ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరిస్తున్నారు. మరి, రాత్రి భోజన సమయంలో ఎలాంటి అల్పాహారాలు మంచివి? తెలుసుకోవాలంటే ఇది చదివేయండి!

**ఎంపిక ముఖ్యం...** అల్పాహారం అనగానే బోలెడన్ని వంటకాలు గుర్తొస్తాయి. పోహా, ఇడ్లీ, వడ, పూరీ, దోసె.. ఇలా రోజుకో బ్రేక్‌ఫాస్ట్ తీసుకుంటుంటాం. అయితే రాత్రి భోజనానికీ అల్పామారం తీసుకునే వారు వీటిలో కొన్నింటిని మాత్రమే మెనూలో చేర్చుకోవడం మంచి దంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో పోషకాలన్నీ అందేలా, ప్రొటీన్లు అధికంగా ఉండేలా, తేలిగ్గా జీర్ణమయ్యే ఆహార పదార్థాల్ని తీసు కోవాలని చెబుతున్నారు.

- పోహా, ఉప్మా, ఆమ్లెట్,కిచిడీ, ఇడ్లీ.. వంటి పదార్థాల్లో ప్రొటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి.కాబట్టి ఇవి బ్రేక్‌ఫాస్ట్‌కి ఎంత మంచివో, డిన్నర్‌కీ అంతే శ్రేయస్కరం అంటున్నారు నిపుణులు.
- కొంతమందికి పెరుగులో పండ్ల ముక్కలు, నట్స్, వంటి కలుపుకొని బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవడం అలవాటు! అయితే దీన్నిరాత్రి పూట భోజన సమయంలోనూ నిరభ్యంతరంగా తీసుకోవచ్చంటున్నారు నిపుణులు.

ఇవి త్వరగా కడుపు నిండిన భావనకలిగించి బరువును అదుపులో ఉంచుతాయని చెబుతున్నారు.

- అలాగే తక్కువ క్యాలరీలుండే శెనగపిండి దోసె.. పర్‌ఫెక్ట్ డిన్నర్ బ్రేక్‌ఫాస్ట్‌గా చెబుతున్నారు నిపుణులు. ఇందులో అధిక మొత్తంలో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచి.. జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా కాపాడుతుందంటున్నారు.
- . పూరీ, వడ, పకోడీ, సమోసా, పరాఠా, ప్యాన్‌కేక్స్.. వంటి నూనె పదార్థాలు రాత్రి భోజనంలో తీసుకుంటే అరగవు. అందుకే ఇవి అల్పాహారాలే అయినా డిన్నర్‌కు బదులు తీసుకోవద్దంటున్నారు నిపుణులు.

**ఉపయోగాలెన్నో...** రాత్రి కడుపు నిండుగా తినే భోజనం కంటేతేలిగ్గా జీర్ణమయ్యే అల్పాహారం తీసుకోవడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. ఈ అలవాటు వల్ల పలు ప్రయోజనాలూ కలుగుతాయంటున్నారు.

- రాత్రుళ్లు తేలికపాటి ఆహారం తీసుకోవడం వల్ల సులభంగా జీర్ణమవుతుంది. ఇది సుఖనిద్రకు ప్రేరేపిస్తుంది. నిద్రలేమి సమస్యనెదుర్కొనే వారికి ఇదీ ఓ పరిష్కారమేనట!
- చాలామంది మలబద్ధకం సమస్యతో బాధపడుతుంటారు. ఇందుకు జీర్ణవ్యవస్థ పనితీరు సరిగ్గా లేకపోవడమూ ఓ కారణమే! అయితే రాత్రుళ్లు తేలిగ్గా జీర్ణమయ్యే ఫైబర్ ఎక్కువగా ఉండే అల్పాహారాన్ని తీసుకోవడం వల్ల ఈ సమస్య తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.
- చాలామందికి ఉద్యోగాలు, బిజీ లైఫ్‌స్టైల్ వల్ల రాత్రి భోజనం తయారుచేసుకునే సమయం ఉండట్లేదు. దాంతో బయటి నుంచి ఆర్డర్ చేసుకుంటున్నారు. ఇలా రోజూ బయటి ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి నష్టం. అదే సింపుల్‌గా తయారుచేసుకొనే బ్రేక్‌ఫాస్ట్ వంటకాన్ని భోజన సమయంలో తీసుకుంటే పనీ సులువుగా పూర్తవుతుంది. ఆరోగ్యకరం కూడా! అంతేకాదు.. ఖర్చూ తగ్గుతుంది.
- . కొంతమంది కొన్ని రకాల అనారోగ్యాలతో బాధపడు తుంటారు. అలాంటి వారికి ఇంటి ఆహారమే తినమని వైద్యులు సూచిస్తారు. ఈ క్రమంలో ఇలాంటి సింపుల్ బ్రేక్‌ఫాస్ట్ రెసిపీలను ప్రయత్నిస్తే.. ఆయా అనారోగ్యాల్నీ దూదరం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.
- బరువు తగ్గాలనుకునే వారు పాటించే సూత్రాల్లో తేలికపాటి ఆహారం తీసుకోవడం కూడా ఒకటి. రాత్రి భోజన సమయంలో ఈ సూత్రం పాటిస్తే.. వాళ్లు తమ ఫిట్‌నెస్ లక్ష్యాల్ని మరింత సులభంగా చేరుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

అయితే రాత్రి ఎలాగూ అల్పాహారమే తీసుకుంటున్నాం కదా అనిఎక్కువ మొత్తంలో లాగించేయడం, ఆలస్యంగా తినడం..వంటివి సరికాదంటున్నారు నిపుణులు.

ఈ క్రమంలో వైద్యుల సలహా మేరకు తీసుకునే ఆహారం మోతాదు నిర్ణయించుకోవడం, పడుకోవడానికి రెండు గంటల ముందే భోజనం ముగించడం ఆరోగ్యకరం!



# ఎండాకాలంలో చలువచేసే పుచ్చకాయ

ఎండాకాలం వచ్చిందంటే మార్కెట్లో పుచ్చకాయల సందడి కనిపిస్తుంది. మండే ఎండల్లో చల్లదనాన్ని ఇవ్వాలన్నా, రోజంతా హైడ్రేటెడ్‌గా ఉండాలన్నా పుచ్చకాయ తినాల్సిందే. పుచ్చకాయ ముక్కలుగా కోసి తినడం వల్ల ఇందులో ఉండే విటమిన్ ఎ,సితో పాటు యాంటి ఆక్సిడెంట్లు శరీరానికి పూర్తిగా అందుతాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పుచ్చకాయలో ఉండే ఫైబర్ శరీరానికి పూర్తిగా అందుతుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుంది. ఈ పండును ముక్కలుగా చేసుకుని తింటే ఎక్కువ సేపు ఆకలి వేయకుండా ఉంటుంది. పుచ్చకాయలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉండి, చక్కెర స్థాయి పెరగకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తి కావాల్సి వచ్చినప్పుడు పుచ్చకాయను జ్యూస్ చేసుకుని తాగడం మంచిది. ఇందువల్ల శరీరానికి సత్వర శక్తి లభిస్తుంది. ముఖ్యంగా జిమ్, వ్యాయామం చేసేవాళ్లు జ్యూస్ తాగడం మంచిది.



# రెండు దశాబ్దాలుగా ఆగుతూ సా ..గుతూ..

**- గతంలో నిధుల కేటాయింపులోనూ నిర్లక్ష్యం**

**- రెండేండ్లలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు**



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్6, ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బిసి) సొరంగ మార్గంలో జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది చిక్కుకుపోయారు. వీరిని రక్షించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికి రెండు మృతదేహాలను బయటకు తీసి వారి సొంత గ్రామాలకు పంపించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.25లక్షల



చొప్పున ఎక్స్‌గ్రేషియా కూడా పంపించారు. కేంద్ర రాష్ట్ర, ప్రత్యేక బలగాలను కూడా రంగంలోకి దింపి.. రెస్క్యూ చర్యలను ముమ్మరం చేసింది. అయితే వీరి జాడను పట్టుకోవటం అతిపెద్ద సవాల్ గా మారింది. సొరంగం లోపల నీళ్లు, బురద పేరుకుపోవటంతో... ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకోవడం అత్యంత క్లిష్టంగా మారిందని చెప్పవచ్చు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనతో ఈ ప్రాజెక్ట్ పై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. దశాబ్దాలు గడుస్తున్నా ప్రాజెక్ట్ పనులు మాత్రం పూర్తి కావటం లేదు. అసలు ఈ ప్రాజెక్ట్ స్వరూపం ఏంటి..? సొరంగం అవసరం ఎందుకు..? లాంటి అంశాలను ఒకసారి తెలుసుకుందాం.. ఎస్ఎల్‌బీసీ ( శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టు) తెలంగాణలోని పెండింగ్ ప్రాజెక్టుల్లో ఒకటి, ఈ ప్రాజెక్ట్ పూర్తి కోసం 20ఏళ్లుగా ఎదురుచూపులు తప్పడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ కు శ్రీకారం చుట్టారు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను వినియోగించుకుని నల్గొండ జిల్లాలో ప్రధానంగా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీటిని, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు తాగునీటి అందించేందుకు శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ (ఎస్.ఎల్.బి.సి) ప్రాజెక్ట్ ను తీసుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టాక మొదలైన సాగునీటి ప్రాజెక్టుల జలయజ్ఞంలో భాగంగా ఎస్ఎల్‌బిసి కార్యరూపం దాల్చింది. మూడు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో సుమారు రెండువేల కోట్ల అంచనాతో 2007లో పనులు మొదలయ్యాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం ఇచ్చింది. పాజెక్టుకు అప్పటి సీఎం వై.ఎస్. రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేయగా 2007లో నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. నిర్ణీత గడువు మేరకు ప్రాజెక్టు పనులు మొదలయ్యాక నాలుగేళ్లకు పూర్తికావాల్సి ఉండాలి. కానీ ఇప్పటికీ పనులు మాత్రం పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్టులో 43.93 కిలోమీటర్ల సొరంగం (టన్నెల్) మార్గం నిర్మించడం కీలకమైనది. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. రెండు చోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా మరికొన్ని పనులు ప్రాజెక్టులో భాగంగా చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులో కాల్వలు తవ్వాల్సిన ప్రాంతమంతా నల్లమల రిజర్వు అటవీ ప్రాంతంలో ఉండడంతో ప్రాజెక్టు పట్టాలు ఎక్కడానికి ప్రతిబంధకంగా మారింది. దీంతో సొరంగ మార్గాల నిర్మాణాలకు కార్యాచరణ రూపొందించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి సొరంగం ద్వారా నీటిని తీసుకుని నల్గొండ జిల్లా పరిధిలోని చందంపేట మండలం తెల్దేవర్ పల్లి వద్ద నీటిని బయటకు పోయడానికి మొత్తంగా సుమారు 44 కిలోమీటర్ల మేర సొరంగం తవ్వాల్సిన అవసరం ఏర్పడింది. శ్రీశైలం వైపు ఇన్‌లెట్ 13.9కి.మీ నిడివిలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ఔట్ లెట్‌కు 20.4 కిమీటర్ల నిడివిలో సొరంగాలు తవ్వాలి. దీనికి కోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వం వెచ్చింది. టన్నెల్ బోర్ మిషన్ (టీబీఎం)ను తెప్పించింది. ఇది రెండు సార్లు శ్రీశైలానికి భారీ వరదలు వచ్చిన సమయంలో నీటిలో మునిగిపోయి మరమ్మతులకు గురైంది. ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్టును రూ.1925 కోట్ల అంచనాతో మొదలు పెడితే అదిప్పుడు రూ.4 వేల కోట్లను దాటిపోయింది. ఈ ప్రాజెక్ట్ పూర్తి కోసం మరో 2వేల కోట్ల వరకు నిధులు అవసరమవుతాయి. ఏళ్ల తరబడిగా టన్నెల్ పనులు జరుగుతుండటంతో సమస్యలు పెరగటమే కాకుండా బడ్జెట్ పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ ప్రాజెక్ట్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. 2026 జూన్ లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లా మంత్రులతో పాటు సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. దాదాపు మూడేళ్ల విరామం తర్వాత ఈ మధ్యనే పనులు మొదలైనట్లుగా నీటి పారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. అంతలోనే టన్నెల్ ప్రమాదం జరిగింది. తెలంగాణలో సుదీర్ఘకాలంగా నిర్మాణం జరుగుతున్న ప్రాజెక్టుగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టును చెప్పుకోవచ్చు. దీని నిర్మాణానికి సుమారు 42 ఏళ్ల కిందట ఆలోచన మొదలుకాగా, 20 ఏళ్ల కిందట నిధుల ఆమోదంతో పనులు కొనసాగుతూ వస్తున్నాయి. దాదాపు 44 కిలోమీటర్ల మేర ఎందుకు సొరంగం తవ్వుతున్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. రెండుచోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా మరికొన్ని పనులు ప్రాజెక్టులో భాగంగా చేయాల్సి ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు ఎగువన మొదటి సొరంగం (టన్నెల్1) 9.2 మీటర్ల వ్యాసంతో 43.93 కిలోమీటర్లు నిర్మించాల్సి ఉండగా 34.37 కిలోమీటర్లు పూర్తయినట్లుగా నీటిపారుదల శాఖ ప్రకటించింది. దీనికి సంబంధించి రెండు వైపుల నుంచి అంటే ఇన్‌లెట్, అవుట్‌లెట్ వైపు నుంచి పనులు చేసుకుంటూ వచ్చారు. నాగర్‌కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలం దోమలపెంట వద్ద పనులు చేపట్టి అచ్చంపేట మండలం మన్నెవారి పల్లి వద్ద టన్నెల్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఇంకా 9.56 కిలోమీటర్ల టన్నెల్ నిర్మించాల్సి ఉంది. మరో సొరంగం (టన్నెల్ 2) 8.75 మీటర్ల వ్యాసంతో 7.13 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయ్యింది. ఇది నల్లగొండ జిల్లా చందంపేట మండల తెల్దేవరపల్లి నుంచి నేరెడుగొమ్మ వరకు ఉంది. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పెండ్లిపాకాల, ఉదయ సముద్రం రిజర్వాయర్ నిర్మించాల్సి ఉంది. ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు ద్వారా సుమారు 30 టీఎంసీల నీటిని కృష్ణా నది నుంచి తరలించాలనేది ప్రణాళిక. దీనిద్వారా నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నీటిని తరలించాలని నిర్ణయించారు. 2010 నాటికే పనులు పూర్తి కావాల్సి ఉండగా, కొనసాగుతూ వచ్చాయి. ఈ విషయంపై తెలంగాణ జల సాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్ బీబీసీతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టు ఉమ్మడి ఏపీలోనే 52 శాతం పనులు పూర్తయ్యాయి. ఆ తర్వాత గత పదిన్నరేళ్లలో 23 శాతం పనులు అయ్యాయి అని చెప్పారు. ఈ ప్రాజెక్టు నుంచి నీటిని తరలించే ప్రాంతం పూర్తిగా నల్లమల అటవీ ప్రాంతం. పర్యావరణ నిబంధనల మేరకు ఓపెన్ కాలువ తవ్వి పనులు చేయాలంటే కష్టమైన పని.

అనుమతులు లభించే పరిస్థితి లేదని నీటిపారుదల నిపుణులు చెబుతున్నారు. దీనికి తోడు గ్రావిటీ దృష్ట్యా కూడా టన్నెల్ ద్వారా నీటిని తరలించాలనేది ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న ప్రతిపాదన. ఈ ప్రాజెక్టు ప్రతిపాదిత రూట్లో వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఉంది. దీనివల్ల అటవీ, వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి ఎలాంటి ఆటంకం లేకుండా పనులు చేసుకోవచ్చని కేంద్ర పర్యావరణ శాఖ గతంలో అనుమతులు ఇచ్చింది. రక్షిత అటవీ ప్రాంతం కావడంతో మొదట్లో ప్రతిపాదించినప్పటి నుంచి కూడా సొరంగం ద్వారానే నీటిని తరలించాలనే ప్రణాళిక ఉంది. 40 సంవత్సరాల కిందటే బీజం ఈ శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల కిందటే బీజం పడింది.

# కమనీయం రాములోరి కళ్యాణం

**- పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**- వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**వంగూరు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే రెండో అపరభద్రాదిగా పేరొందిన చారకొండ మండలం శిర్సనగండ్ల గుట్టపై అశేష జనవాహిని మధ్య రాములోరి కళ్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత శోభయమానంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య మంగళ వాయిధ్యాలతో అంగరంగా వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిపించారు. కళ్యాణ మహోత్సవానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లురవిలు పట్టువస్త్రాలు, తలంబ్రాలు అధికార లాంఛనాలతో సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు, అచ్చంపేట, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, జైపాల్‌యాదవ్, ఆర్డీఓ శ్రీనునాయక్, తహసీల్దార్ సునిత, డీఎస్పీ వెంకటేశ్వర్లులు హాజరై కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. సీతారాముల మూల విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి జిలకర, బెల్లం పెట్టి ముత్యాల తలంబ్రాలు భక్తులు తిలకిస్తుండగా పోసి శ్రీ విశ్వావసు సంవత్సర ఉత్తరాయ వసంత రుతువు చైత్రమాస శుక్లపక్ష నవమి పుష్య నక్షత్రం ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు శిర్సనగండ్ల గుట్టపై శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని అధికార లాంఛనాలతో అంగరంగా వైభవంగా జరిపించారు. కళ్యాణోత్సవానికి విచ్చేసిన అతిథులకు ఆలయ అర్చకులు, చైర్మన్ రామశర్మ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.



### ఆలయాభివృద్ధికి రూ.2కోట్లు మంజూరు చేసిన-మంత్రి జూపల్లి..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. శిర్సనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాభివృద్ధి కోసం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావును రూ.5కోట్లు మంజూరు చేయాలని కోరగా తక్షణమే రూ.2కోట్లు మంజూరు చేస్తున్నానని భక్తుల ముందు హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి రూ.50కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పర్చేందుకు కృషి చేస్తానని మంత్రి వివరించారు. రామాయణం మనకు ఎన్నో జీవిత పాఠాలను నేర్పిస్తుందని, ముఖ్యంగా కుటుంబ బాంధవ్యాల గురించి వర్ణిస్తుందని అన్నారు. మంచికి, చెడుకు మధ్య తారతమ్యాన్ని.. చెడు చేసిన వాళ్లను క్షమించగలిగే గుణాన్ని మనకు నేర్పిస్తుందిని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో ఎన్నో ఆఘాయిత్యాలను చూస్తున్నామని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడానికి ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, భార్యాభర్తల మధ్య సంబంధాలు సరిగ్గా లేక పోవడం, ఇంట్లో మంచి మాటలు చెప్పే పెద్దలు లేకపోవడం, భార్యాభర్తల మధ్య అర్థం చేసుకునే స్వభావం లేకపోవడం ప్రధాన కారణాలని వివరించారు. సీతారాముల బాంధవ్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందిని చెప్పుకొచ్చారు.

తండ్రి మాట జవదాటని శ్రీరాముడు, అంతే కాకుండా తమ జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఒకరిని ఒకరు విడవలేని సీతారామచంద్రులు అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు శిర్సనగండ్ల గుట్టకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కళ్యాణ మండపం చలువ పందిళ్లు, ప్రత్యేక ఎల్ఈడీలను ఏర్పాటు చేశారు. భక్తులకు దాహార్తిని తీర్చేందుకు తాగునీటి సౌకర్యం కల్పించారు. వైద్య సిబ్బంది క్యాంప్‌ను ఏర్పాటు చేసి మందులను ఏర్పాటు చేశారు. దాతలు, ఆలయ సిబ్బంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులను ఎండ తాకిడి నుంచి కాపాడేందుకు మజ్జిగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ సిబ్బంది భక్తులకు ఇబ్బందులు కలుగకుండా గుట్ట వద్దకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ నర్సింహ్మారెడ్డి, చారకొండ మాజీ సర్పంచ్ విజేయందర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్‌రాం తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలను అప్రమత్తం చేసిన పోలీసులు..

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తుండగా భక్తులు కళ్యాణోత్సవం తిలకిస్తుండగా చేతివాటం ప్రదర్శించే వారుంటారని గుర్తిస్తూ కళ్యాణోత్సవం తిలకిస్తున్న భక్తులను అప్రమత్తం చేశారు. దొంగలు ఉన్నారు జాగ్రత్త అంటూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తూ భక్తుల అభరణాలను కొల్లగొట్టకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు కళ్యాణ ప్రాంగణమంతా సీసీ కెమెరాలతో అమర్చి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు చేపట్టారు.

7-4-25 TERA PAGE 8:7-4-25 TERA PAGE 8.qxd 4/6/2025 11:28 PM Page 1



# 'పెద్ది' గ్రౌండ్ బ్రేకింగ్ ఫస్ట్ షాట్ రిలీజ్



**గ్లోబల్ స్టార్** రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ పెద్ది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా టైటిల్, రెండు అద్భుతమైన ఫస్ట్‌లుక్ పోస్టర్లతో హ్యూజ్ బజ్ సృష్టించాయి. ప్రముఖ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. శ్రీరామ నవమి శుభ సందర్భంగా నిర్మాతలు ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేశారు. సినిమా విడుదల తేదీని కూడా అనౌన్స్ చేశారు. 'పెద్ది' కోసం భారీ సంఖ్యలో జనం నినాదాలు చేయడంతో ఫస్ట్ షాట్ ఎక్సయిటింగ్‌గా ప్రారంభమవుతుంది. రామ్ చరణ్ పెద్ది పాత్రలో సిగార్ తాగుతూ భుజంపై బ్యాట్‌తో క్రికెట్ మైదానంలోకి పవర్ ఫుల్‌గా అడుగుపెడతారు. అతని ఎంట్రీ ఐకానిక్‌గా వుంది. 'ఒకటే పని సేసే నాకి... ఒకేనాక బతికే నాకి... ఇంత పెద్ద బతుకెందుకు... ఏదైనా ఈ నేల మీద ఉన్నప్పుడే సేసేయాల... పుడ్తామా యేటి మళ్ళీ... సెప్పి' అంటూ పెద్ది చెప్పిన డైలాగ్ అదిరిపోయింది.

పరిగెత్తుకుంటూ, విశాలమైన వరి పొలాల గుండా దూకడం, చివరకు క్రికెట్ మైదానంలోకి అడుగు పెట్టడం, క్రీజు నుండి బయటకు అడుగుపెట్టి, బ్యాట్ హ్యాండిల్‌ను నేలకు కొట్టి, బంతిని మైదానం దాటించడం.. గూస్‌బంప్స్ తెప్పించింది. మొదటి షాట్ అడ్రినలిన్‌చార్జ్ మూమెంట్ అందిస్తుంది.

రామ్ చరణ్ స్క్రీన్ ప్రజెన్స్ ఎక్స్ ట్రార్డినరీగా వుంది. దర్శకుడు బుచ్చి బాబు ఎక్స్ ట్రార్డినరీ క్యారెక్టర్‌ని అత్యద్భుతంగా ప్రజెంట్ చేశారు. ప్రతి షాట్, ప్రతి మూమెంట్ గొప్పగా తీర్చిదిద్దారు. టెక్నికల్, ప్రొడక్షన్ గ్రాండియర్ ప్రతి ఫ్రేమ్‌లో ఆకట్టుకుంది. ఆర్ రత్నవేలు విజువల్స్ బ్రెత్ టేకింగ్‌గా వున్నాయి. ఎఆర్ రెహమాన్ మ్యూజిక్ స్కోర్ మరింత ఇంటెన్సిటీని పెంచింది. ఎనర్జీని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్ళింది. వరల్డ్ క్లాస్ నిర్మాణ విలువలు రూరల్ సెట్టింగ్‌కి ప్రాణం పోసుకుంది. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ పెద్ది రస్టిక్ ఎసెన్స్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. జాతీయ అవార్డు గ్రహీత ఎడిటర్ నవీన్ నూలి షార్ప్ ఎడిటింగ్ నెరటివ్‌ని ఆకర్షణీయంగా మలిచింది.

రామ్‌చరణ్ మాగ్నెటిక్, మాస్‌ని ఆకట్టుకునే పెర్ఫార్మెన్స్, బుచ్చిబాబు షార్ప్ రైటింగ్, టేకింగ్, నిర్మాణం పరంగా ఉన్నత స్థాయి సాంకేతిక బృందంతో 'పెద్ది' ఫస్ట్ షాట్ మార్చి 27, 2026న సినిమా రిలీజ్‌పై అంచనాలను మ్యాసీవ్‌గా పెంచింది. రామ్ చరణ్ పుట్టినరోజుకు పర్ఫెక్ట్‌గా నిలిచే ఈ చిత్రం గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని, అభిమానులకు, సినీ ప్రేక్షకులకు ఫుల్ మీల్ ఫీస్ట్ ని అందిస్తుందని హామీ ఇస్తుంది.

పొడవాటి జుట్టు, రగ్గడ్ గడ్డం, నోస్ రింగ్‌తో కూడిన రామ్ చరణ్ ఇంటెన్స్ న్యూ లుక్ క్యారెక్టర్ రానెస్‌ని తెలియజేస్తోంది. అతని డైలాగ్ డెలివరీ, డిక్షన్, కమాండింగ్ బాడీ లాంగ్వేజ్ అద్భుతంగా వున్నాయి. విజయనగరం మాండలికాన్ని పలికిన విధానం అదిరిపోయింది. ఈ ప్రారంభ సన్నివేశంలోని డైలాగ్స్ పెద్ది పాత్ర లైఫ్ ఫిలాసఫీని తెలియజేస్తోంది.

# 'ఓదెల 2' ట్రైలర్ 8న ముంబైలో లాంచ్

**తమన్నా భాటియా** హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రతి అప్‌డేట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఇటీవలి రిలీజయిన టీజర్ ఎక్సయిట్మెంట్ పెంచింది, అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు మేకర్స్ సినిమా థియేట్రికల్ ట్రైలర్ అప్‌డేట్‌తో వచ్చారు.



'ఓదెల 2' థియేట్రికల్ ట్రైలర్ ఈ నెల 8న ముంబైలో జరిగే అద్భుతమైన ఈవెంట్‌లో గ్రాండ్‌గా లాంచ్ కానుంది. కోర్ టీమ్ హాజరు కానున్న ఈ కార్యక్రమంలో టీమ్ తెలుగు, హిందీ ట్రైలర్‌లను లాంచ్ చేయనుంది. ఈ సినిమా ప్రారంభోత్సవం కాశీలో జరిగింది. టీజర్‌ను కుంభమేళాలో లాంచ్ చేశారు. ఇప్పుడు, ట్రైలర్‌ను లాంచ్ చేయడానికి మేకర్స్ ముంబైని ఎన్నుకున్నారు. విడుదల దగ్గర పడుతుండటంతో 'ఓదెల 2' ప్రచార కార్యక్రమాలు దూకుడుగా జరుగుతున్నాయి.

ఏప్రిల్ 17న థియేటర్లలో విడుదల కానున్న 'ఓదెల 2' ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటిగా నిలుస్తుంది. తమన్నా భాటియా నాగ సాధువుగా అద్భుతంగా నటించి పవర్ ఫుల్ పాత్రకు ప్రాణం పోశారు. హెబ్బా పటేల్, వసిష్ట ఎన్ సింహా ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఎక్సయిటింగ్ యాక్షన్‌ను అద్భుతమైన కథలతో కలపగల సామర్థం వున్న సంపత్ నంది 'ఓదెల 2' చిత్రాన్ని సూపర్ విజన్ చేస్తున్నారు. ఈ చిత్రానికి కాంతర ఫేం అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. రాజీవ్ నాయర్ ఆర్ట్ డైరెక్టర్, సౌందర్‌రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. టాలెంటెడ్ టీమ్‌తో ఓదెల2 సినిమా మెమరబుల్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది.

# 'అర్జున్ S/o వైజయంతి' న్యూ పోస్టర్ రిలీజ్

**నందమూరి కళ్యాణ్ రామ్** మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అర్జున్' S/o వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది.

ఈ రోజు శ్రీరామ నవమి శుభ సందర్భంగా మేకర్స్ ఈ సినిమా నుంచి కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. కళ్యాణ్ రామ్, విజయశాంతి లని డైనమిక్ గా ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'అర్జున్ S/o వైజయంతి' టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ నయాల్ది సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. శ్రీరామ నవమి సందర్భంగా స్పెషల్ ఇంటర్వ్యూ చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మేకర్స్ తర్వలోనే గ్రాండ్ ఈవెంట్ లో ట్రైలర్ లాంచ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ మూవీ వండర్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది.



# వైవిధ్యమైన కథాంశంతో పాన్ ఇండియా మూవీ 'రామం'




**శ్రీరామనవమి సందర్భంగా** చిత్రాలయం స్టూడియోస్ అధినేత వేణు దోనేపూడి. రామం అనే పాన్ ఇండియా సినిమాకు శ్రీకారం చుట్టారు. ది రైజ్ ఆఫ్ అకిరా అనేది ట్యాగ్ లైన్. ఈ చిత్రంలో టాలీవుడ్ యంగ్ హీరో కథానాయకుడిగా నటిస్తున్నారు. ధర్మ సంస్థాపనకు యుద్ధం చేసిన రాముడి అడుగు జాడల్లో నడుస్తూ ఆయన చూపిన బాట ప్రపంచానికి ఆదర్శం అని చాటి చెప్పే వీరుడికి సంబంధించి, ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై ఇప్పటి వరకు రానటువంటి ఓ గొప్ప యోధుడికి సంబంధించిన కథాంశంతో రూపొందుతోన్న సినిమా ఇది.

ఇండస్ట్రీలో పలువురి దర్శకుల దగ్గర పని చేసిన లోకమాన్యని ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు వేణు దోనేపూడి. భారీ బడ్జెట్, అంతర్జాతీయ విలువలతో పాన్ ఇండియా మూవీగా 'రామం' సినిమాను రూపొందిస్తున్నారు. భారతీయులకు పర్వదినమైన శ్రీరామనవమి సందర్భంగా 'రామం' సినిమా టైటిల్, మోషన్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ,సమస్త మానవాళికి తారక మంత్రం శ్రీరామనామం. ధర్మ సంస్థాపనకు శ్రీరామచంద్రుడు చూపిన బాటే కాదు. అధర్మం నిర్మూలించటానికి ఆయన కోదండం చేపట్టి చూపిన వీరత్వం గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది. అలాంటి గొప్ప సమగ్ర మూర్తిమత్వాన్ని ఆధారంగా చేసుకుని.నేటి కాలంలో అలనాటి రామరాజ్యాన్ని కనెక్ట్ చేస్తూ ఇప్పటి వరకు రానటువంటి వైవిధ్యమైన కథతో 'రామం' సినిమా మీ ముందుకు రానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ ప్రారంభం అవుతుంది. అన్‌కాంప్రమైజ్డ్‌గా, అత్యుత్తమ ప్రమాణాలతో, అంతర్జాతీయ సాంకేతిక విలువలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించనున్న ఈ చిత్రంలో టాలీవుడ్‌కి చెందిన ఓ రైజింగ్ స్టార్ హీరోగా నటిస్తున్నారు. అలాగే దేశ వ్యాప్తంగా అగ్ర నటీనటులు,సాంకేతిక నిపుణులు ఈ సినిమాకు వర్క్ చేయనున్నారు. ఆ వివరాలను త్వరలోనే తెలియజేస్తాం అన్నారు.

# సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకున్న ఎల్‌వైఎఫ్ మూవీ టీం!



**తాజాగా విడుదలైన** "లవ్ యువర్ ఫాదర్" చిత్రం ప్రేక్షకుల మనసు లను ఆకట్టుకుంటుంది. ఈ సినిమాలో తండ్రి కొడుకుల అను బంధాన్ని భావోద్వేగ పూరితంగా చిత్రీకరించారు. చరణ్, శ్రీహర్ష, కషిక కపూర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని పవన్ కేతరాజు దర్శకత్వంలో మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా, అన్నపరెడ్డి స్టూడియోస్ నిర్మించాయి.ఈ సినిమా ఇంత పెద్ద హిట్ అయినందుకు మూవీ టీం సెలబ్రేషన్స్ చేసుకున్నారు. ముందుగా హీరో హర్ష మాట్లాడుతూ.. "మాసినిమాని ఇంత పెద్ద హిట్ చేసినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఇంకా సినిమా చూడని వారుంటే ఖచ్చితంగా వెళ్లి చూడండి. తప్పకుండా నచ్చుతుంది' ' అని అన్నారు. డైరెక్టర్ పవన్ కేతరాజు మాట్లాడుతూ.."ఈ సినిమా చాలా బాగుందని చాలా మంది ఫోన్లు చేస్తున్నారు.ఇంటర్వెల్, క్లైమాక్స్ అదిరిపోయిందని అంటున్నారు. ఈ సినిమాకి ఇంతలా కనెక్ట్ అయినందుకు హ్యాపీగా ఉంది." అని అన్నారు.ఇక నిర్మాత కిషోర్ రాఠి మాట్లాడుతూ.. "సినిమా చాలాబాగుందని చూసినవారు అంటున్నారు. చాలా సంతోషంగాఉంది. మనీషా ఆర్ట్స్ బ్యానర్‌లో గత నలభై ఏళ్లుగా ఇలాంటి కుటుంబకథ చిత్రాలేతీస్తున్నాం. వాటిలో చాలావరకు ప్రేక్షకుల ఆదరణలు పొందాయి. ఈ సినిమాకూడా మంచిఆదరణ పొందింది. ఇంత మంచి సినిమా తీసినందుకు డైరెక్టర్ పవన్‌గారికి కూడా నాధన్యవాదాలు" అన్నారు.

# 'అరి' సినిమా నుంచి లిరికల్ సాంగ్





**ఆర్‌వి రెడ్డి** సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, డా.తిమ్మప్ప నాయుడు పురిమెట్ల పి. హెచ్‌డి నిర్మిస్తున్న సినిమా 'అరి'. మై నేమ్ ఈజ్ నో బడీ అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'బాయ్' చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్. దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ రోజు స్టార్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ అరి సినిమా నుంచి భగ భగ.. లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'భగ భగ..' లిరికల్ సాంగ్ చాలా బాగుందన్న నాగ్ అశ్విన్...మూవీ టీమ్‌కు తన బెస్ట్ విషెస్ అందించారు. ఈ పాటను అనూప్ రూబెన్స్ ఫైర్ ఉన్న బీట్‌తో కంపోజ్ చేయగా..వనమాలి పవర్ ఫుల్ లిరిక్స్ రాశారు. షణ్ముక ప్రియ, రోహిత్ పివిఎన్‌ఎస్ ఇంటెన్స్‌గా పాడారు. 'భగ భగ..' సాంగ్ ఎలా ఉందో చూస్తే మనిషేనా నువ్వు, ఏమై పోతు న్నావు, మృగమల్లె మారి దిగజారి పోయావు, 'భగ భగ భగ భగ' మండే నీలో ఏదో సెగ, అంతులేని ఏంటి దగా, మనిషేనా నువ్వు, ఏమైపోతున్నావు, మృగమల్లె మారి దిగజారి పోయావు..అంటూ ఆకట్టుకునేలా సాగుతుంది పాట. 'అరి'సినిమా ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల సిద్ధమవుతోంది. త్వరలోనే ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్ ను మూవీ టీమ్ అనౌన్స్ చేయనుంది.




# బాలీవుడ్ డెబ్యూ ఇస్తున్న తెలుగమ్మాయి అనన్య నాగళ్ల

**తెలుగు సినీ పరిశ్రమలో** తెలుగు అమ్మాయిలకి ఎక్కువ ప్రాధాన్యత ఉండదు, ఎక్కువగా ముంబై వాళ్ళకే అవకాశాలు ఇస్తారు దర్శకనిర్మాతలు అనేది ఒకప్పటి మాట.హార్డ్ వర్క్, డెడికేషన్, ఉంటే కచ్చితంగా హీరోయిన్లుగా నిలబడొచ్చు అని కొంతమంది తెలుగమ్మాయిలు ప్రూవ్ చేశారు. వీళ్ళలో ఒక తెలుగమయ్యాయి అయితే ఏకంగా బాలీవుడ్లో మెయిన్ లీడ్‌గా సినిమా చేసే స్థాయికి వెళ్ళింది. ఆమె మరెవరో కాదు అనన్య నాగళ్ళ. కెరీర్ ప్రారంభంలో 'షాదీ' వంటి షార్ట్ ఫిల్మ్స్ లో నటించి నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. వెంటనే 'మల్లేశం' లో హీరోయిన్‌గా చేసే ఛాన్స్ దక్కించుకున్నారు. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో వెంటనే ఈమెకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'వకీల్ సాబ్' సినిమాలో నటించే ఛాన్స్ దక్కింది. అటు తర్వాత 'ప్లే బ్యాక్' 'తంత్ర' 'పొట్టేల్' 'బహిష్కరణ'(వెబ్ సిరీస్) వంటి ఎన్నో వైవిధ్యమైన సినిమాల్లో వైవిధ్యమైన పాత్రల్లో అద్భుత నటన కనపరిచి బిజీ హీరోయిన్‌గా ఎదిగారు. ఇప్పుడు బాలీవుడ్ డెబ్యూ ఇవ్వడానికి కూడా రెడీ అయిపోయారు. ఏక్తా ఫిలిం ఎంటర్టైన్మెంట్ బ్యానర్లో హిమ్మత్ లడుమోర్ నిర్మాణంలో ఓ విమెన్ సెంట్రిక్ మూవీ చేస్తున్నారట అనన్య నాగళ్ళ. రాకేష్ జగ్గి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో ఆమె ఓ ట్రైబల్ అమ్మాయిగా మెయిన్ లీడ్‌గా కనిపించనున్నట్టు తెలుస్తుంది. 'కాంత' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్టు సమాచారం. ఓ తెలుగమ్మాయి బాలీవుడ్ కి వెళ్లి మెయిన్ లీడ్‌గా సినిమా చేస్తుండటం అనేది తెలుగువారందరూ గర్వించ దగ్గ విషయమనే చెప్పాలి.



# 10న రాబోతోన్న 'జాక్'



స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్ కొంచెం క్రాక్ ' అనే చిత్రాన్ని చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమాలో సిద్ధు సరసన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ సినిమా మీద అంచనాలు పెంచేశాయి. ప్రమోషన్స్‌లో భాగంగా శనివారం నాడు భీమవరంలోని విష్ణు కాలేజీలో చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ క్రమంలో, స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, భీమవరం వచ్చి ఇలా మీ (స్టూడెంట్స్) అందరినీ కలవడం ఆనందంగా ఉంది. కాలేజ్ లైఫ్ ఎంతో అందంగా ఉంటుంది. మళ్లీ మళ్లీ ఈ టైం మళ్లీ రాదు. ఎంజాయ్ చేయండి. స్టూడెంట్ ఎనర్జీ చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. విష్ణు కాలేజ్‌లో ఈవెంట్ చేయడం సంతోషంగా ఉంది. ఏప్రిల్ 10న జాక్ చిత్రం రాబోతోంది. అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను అని అన్నారు. వైష్ణవి చైతన్య మాట్లాడుతూ, నాకు కాలేజ్ లైఫ్ అంటే చాలా ఇష్టం. మీ అందరిలా ఇలా ఈవెంట్లు, ఫెస్ట్‌లో వచ్చి ఎంజాయ్ చేయాలని ఉండేది. ఏప్రిల్ 10న మా జాక్ చిత్రం థియేటర్లోకి రాబోతోంది. చాలా ఫన్‌గా, ఎంటర్టైనింగ్‌గా ఉంటుంది. మీ అందరికీ మా సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను. సిద్ధుతో నటించడం ఎంతో గొప్ప అనుభూతిని ఇచ్చింది. చాలా టాలెంటెడ్ పర్సన్. జాక్ టీంతో పని చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు.

నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, సిద్ధు జొన్నలగడ్డ ఆల్ రౌండర్. కానీ ఇప్పుడు ఇక్కడి విద్యార్థులు డైరెక్షన్ చేయమని కోరుతున్నారు. ఇంకొన్ని రోజులు ఇలా సినిమాలు తీయనివ్వండి. జాక్ చిత్రం అద్భుతంగా వచ్చింది. ఏప్రిల్ 10న ఈ సినిమా రానుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి అని అన్నారు.

వైష్ణవి చైతన్య మాట్లాడుతూ, నాకు కాలేజ్ లైఫ్ అంటే చాలా ఇష్టం. మీ అందరిలా ఇలా ఈవెంట్లు, ఫెస్ట్‌లో వచ్చి ఎంజాయ్ చేయాలని ఉండేది. ఏప్రిల్ 10న మా జాక్ చిత్రం థియేటర్లోకి రాబోతోంది. చాలా ఫన్‌గా, ఎంటర్టైనింగ్‌గా ఉంటుంది. మీ అందరికీ మా సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను. సిద్ధుతో నటించడం ఎంతో గొప్ప అనుభూతిని ఇచ్చింది. చాలా టాలెంటెడ్ పర్సన్. జాక్ టీంతో పని చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు.

7-4pg10.qxd:7-4pg10.qxd 1/1/02 6:02 AM Page 1



# బాక్సర్ హితేష్‌కు పసిడి పతకం



**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్ టోర్నమెంట్-2025లో భారత క్రీడాకారుడు హితేశ్ గులియా సంచలనం సృష్టించాడు. బ్రెజిల్‌లో ఆదివారం జరిగిన వర్ల్డ్ కప్ టోర్నీ ఫైనల్‌లో నెగ్గి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ క్రమంలోనే బాక్సింగ్ వరల్డ్ కప్‌లో గోల్డ్ మెడల్ నెగ్గిన తొలి భారత క్రీడాకారుడిగా హితేష్ చరిత్ర సృష్టించాడు. 70 కేజీల విభాగం ఫైనల్‌లో హితేష్ ఇంగ్లాండ్‌కు చెందిన ఒడెల్ కమారాను ఢీ కొట్టాడు. తుదిపోరులో ప్రత్యర్థిని ధీటుగా ఎదుర్కొన్న హితేశ్ ఆధిపత్యం ప్రదర్శించి విజయం సాధించాడు. అంతకు ముందు జరిగిన సెమీఫైనల్లో హితేష్ 5-0తో మకాన్ ట్రార్ (ఫ్రాన్స్)ను చిత్తు చేశాడు. ఈ పోరులో ఆరంభంలో రక్షణాత్మకంగా ఆడిన హితేష్, తర్వాత ప్రత్యర్థిపై పిడిగుద్దులతో విరుచుకుపడ్డాడు. మూడు రౌండ్లలోనూ అదే జోరు ప్రదర్శించి ట్రార్‌ను ఓడించాడు. కాగా మరో భారత్ బాక్సర్ అభినాష్ జమ్వాల్ పసిడి పతకానికి చేరువయ్యాడు. అతడు ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. సెమీ ఫైనల్లో అభినాష్ 5-0తో ఇటలీ బాక్సర్ మలంగపై ఏకపక్ష విజయం సాధించాడు. 22 ఏళ్ల అభి ఫైనల్లో బ్రెజిల్‌కు చెందన యూరీ రెయిస్‌తో తలపడతాడు. ఐదుగురు జడ్జీల్లో నలుగురు జ్వాల్‌కు పర్‌ఫెక్ట్ 30 పాయింట్లు ఇచ్చారు. మొదటి, మూడో రౌండ్‌లో అందరూ ఏకగ్రీవంగా అతనికి పాయింట్లు అందించడం విశేషం. మరో సెమీఫైనల్లో మనీష్ రాథోడ్ ఓటమి పాలై కాంస్య పతకంతో సరిపెట్టుకున్నాడు. 55 కేజీల సెమీస్‌లో 0-5తో నూర్ సుల్తాన్ అల్టిన్‌బెక్ (కజికిస్థాన్) చేతిలో ఓడిపోయాడు.

# గ్రాండ్ ప్రి రేస్‌లో.. వెర్‌స్టాపెన్‌కు పోల్ పొజిషన్



**న్యూఢిల్లీ:** ఫార్ములా వన్ సీజన్ మూడో రేసులో రెడ్‌బుల్ డ్రైవర్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్ (నెదర్లాండ్స్) పోల్ పొజిషన్ సాధించాడు. జపాన్‌లో జరిగిన గ్రాండ్ ప్రి క్వాలిఫయింగ్ రౌండ్‌లో అందరికంటే వేగంగా, అందరి కంటే ముందుగా 1 నిముషం 26.983 సెకన్లలో ల్యాప్‌ను పూర్తి చేశాడు. చివరి ల్యాప్‌లో అతడు ఈ టైమింగ్ నమోదు చేశాడు. కాగా, వెర్‌స్టాపెన్ కెరీర్‌లో ఇది 41 పోల్ పొజిషన్ కావడం విశేషం. మెక్‌లారెన్ డ్రైవర్లు నోరిస్ (1 నిముషం 26.995 సెకన్లు), పియాస్ట్రి (1 నిముషం 27.027 సెకన్లు) వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. జపాన్ గ్రాండ్ ప్రిలో 4 సార్లు విజేతగా నిలిచిన వెర్‌స్టాపెన్ ఈ సీజనులో ఆశించిన స్థాయిలో దూకుడు కనపర్చలేకపోయాడు. గత 16 రేసుల్లో అతడు కేవలం రెంటిలో మాత్రమే విజయం సాధించాడు.

# ఐపిఎల్‌లో చెన్నై ఫెయిల్యూర్స్




## ప్లానింగ్ లేని పవర్ ప్లే
## బౌలింగ్‌లోనూ సమస్యలే

**ఢిల్లీ:** ఈ ఐపిఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి దయనీయంగా తయారైంది. వరుస ఫెల్యూర్లతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఇప్పటి వరకూ ఆడిన 4 మ్యాచ్‌ల్లో అతి కష్టం మీద ఒకే ఒక్కటి గెలిచింది. మిగిలిన మ్యాచ్‌లన్నింటినీ కోల్పోయింది. ఇందుకు ప్రధాన కారణం ప్లానింగ్ లేకపోవడంతో పాటు, లోపాలతో కూడిన నిర్ణయాలుగా క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సూపర్ కింగ్స్ ఈ సీజనులో బౌలింగ్‌లో పెద్ద సమస్యను ఎదుర్కొంటోంది. రవిచంద్రన్ అశ్విన్ చెన్నై పిచ్‌లపైన ఏదో మాయ చేస్తాడని గంపెడాశలు పెట్టుకున్నా, ఆ స్థాయి ప్రదర్శన చేయలేకపోతున్నాడు. నాలుగు మ్యాచ్‌ల్లోనూ కేవలం మూడు వికెట్లు మాత్రమే తీశాడు. దీనితోడు భారీగా పరుగులు కూడా ఇచ్చేస్తున్నాడు. అలాగే జడేజా పరిస్థితి కూడా దాదాపు ఇంతే. ఈ సీజనులో రెండు వికెట్లుకే పరిమితమయ్యాడు. 10 వికెట్లు తీసిన నూర్ అహ్మద్ అదరగొట్టకపోతే స్పిన్నే ఆయుధంగా దిగే చెన్నై పరిస్థితి మరింత దారుణంగా ఉండేది. ఇక క్రికెట్‌లో పవర్ ప్లే చాలా ముఖ్యం. మ్యాచ్‌లో కీలకమైన పవర్ ప్లే విషయంలో కచ్చితమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. తొలి ఆరు ఓవర్లలో వీలైనన్ని పరుగులు రాబట్టాలి. అలాంటిది చెన్నైకి ఈసారి ఓపెనర్లు ఎవరు అనేది ఇంకా తేలకుండా ఉంది. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ మూడు ఓపెనింగ్ జోడీలను ట్రై చేశారు. అయితే ఈ ప్రయోగం విఫలం అవడం జట్టుకు పెద్ద సమస్యగా తయారైంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో రాహుల్ త్రిపాఠి (2, 5) తీవ్ర నిరాశ పరిచాడు. మూడో మ్యాచ్‌లో 23 కొట్టాడు కాని స్ట్రైక్ రేట్ టీ20ల స్థాయిలో లేదు. నాలుగో మ్యాచ్‌లో ప్రతిపాఠిని పక్కనపెట్టి దేవాన్ కాన్వేను తీసుకొచ్చారు. అతను ఫెయిల్ అవ్వగా, తొలి రెండు మ్యాచ్‌ల్లో రాణజంచిన రచిన్ (65, 41) ఢిల్లీ మ్యాచ్‌లో నిరాశపరిచాడు. దీంతో ఓపెనర్ల కష్టం ఇంకా ఒక కొలిక్కి రాలేదు. సరైన ఓపెనర్లు లేకుండా భారీ స్కోరు, ఛేజింగ్ అసాధ్యం. అందుకే ఈ సీజన్‌లో అతి తక్కువ పవర్ ప్లే స్కోరు. స్ట్రైక్ రేటు ఉన్న చెన్నైకే కావడం విశేషం.
ఇక ఓపెనర్లు రాణించకపోయినా మిడిలార్డర్‌తో కవర్ చేస్తా మనుకున్నా అది కూడా సూపర్ కింగ్స్‌కు వీలు కావడం లేదు. గతంలోఎన్నో మంచి విజయాలు, ఇన్నింగ్స్‌లు అందించిన అజింక్య రహానె, డారిల్ మిచెల్‌ను జట్టు బాగా మిస్ అవుతుందని చెప్పవచ్చు. దీంతో మొత్తంగా శివమ్ దూబె మీద ఆధారపడాల్సిన దుస్థితి తప్పడం లేదు. అయితే దూబె (9, 19, 9, 18) కూడా ఓపెనర్లను అనుసరిస్తూ వేగంగా వెవిలియన్‌కు చేరుకుంటున్నాడు. అంతేకాకుండా గత నాలుగు మ్యాచ్‌ల్లో మిడిలార్డర్‌లో ట్రై చేసిన దీపక్ హుడా, సామ్ కరన్, విజయ్ శంకర్‌లు కూడా విఫమయ్యారు. కాగా మొదటి, రెండు మ్యాచ్‌ల్లో ధోనీ బ్యాటింగ్ ఆర్డర్ విషయంలో విమర్శలు రావడంతో గత రెండు మ్యాచ్‌ల్లో ముందుకొచ్చాడు. అయితే జట్టుకు అవసరమైన పరుగులు వేగంగా చేయడంలో విఫలమయ్యాడు. రవీంద్ర జడేజా పరిస్థితి కూడా ఇలాగే ఉంది.

# సిఫ్ట్‌కౌర్‌కు స్వర్ణం



## షూటింగ్ ప్రపంచకప్‌లో హైదరాబాదీ షూటర్ ఇషాకు రజతం
## డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ మనూ భాకర్ విఫలం

**న్యూఢిల్లీ:** ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచ కప్‌లో మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రి పొజిషన్‌లో భారత్ షూటర్ సిఫ్ట్ కౌర్ సమ్రా పసిడి పతకం కైవం చేసుకుంది. అర్జెంటీనాలో జరిగిన సీజన్ ప్రారంభ ప్రపంచ కప్ ఈ వెంట్‌లో భారత్ ఖాతాలో తొలి పసిడి పతకం చేరింది. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్దతిలో జరిగిన ఫైనల్లో 23 ఏళ్ల సిఫ్ట్ కౌర్ 458.6 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. అనిట మంగోల్ (జర్మనీ 455.3 పాయింట్లు), అరినా అటుఖోవా (కజకిస్థాన్, 445.9 పాయింట్లు) వరుసగా రజత, కాంస్య పతకాలు సాధించారు. ప్రపంచ కప్ టోర్నీల చరిత్రలో స్విఫ్ట్ కౌర్‌కు ఇదే తొలి పతకం. మొత్తం 45 షాట్ల పాటు జరిగిన ఫైనల్లో తొలి 15 షాట్లు ముగిసిన అనంతరం జర్మనీ షూటర్ అనిట మంగోల్డ్ కంటే 7.2 పాయింట్లు వెనకబడిన సిఫ్ట్ కౌర్‌కు ఆ తర్వాత అదరగొట్టింది. నీలింగ్ పొజిషన్‌లో సరైన గురి పెట్టలేకపోయిన భారత్ షూటర్ ఆ తర్వాత ప్రోన్, స్టాండింగ్ పొజిషన్లలో సత్తా చాటింది. అంతకు ముందు క్వాలిఫయింగ్ రౌండ్‌లో సిఫ్ట్ కౌర్ 590 పాయింట్లు సాధించి ఫైనల్‌కు అర్హత సాధించింది. ఇక హైదరాబాద్ యువ షూటర్ ఇషా సింగ్ మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో రజత పతకం సాధించింది. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్దతిలో జరిగిన ఫైనల్లో ఇషా 35 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. చైనా షూటర్లు సున్ యుజి 28 పాయింట్లతో స్వర్ణం గెలుచుకోగా, ఫెంగ్ జియాన్ 30 పాయింట్లతో కాంస్యం కైవసం చేసుకుంది. ఇదే విభాగంలో పోటీ పడినభారత్ మరో షూటర్ డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ మనూ భాకర్ 24 పాయింట్లతో ఆరో స్థానానికి పరిమితమైంది. అంతకు ముందు క్వాలిఫయింగ్ ఈవెంట్‌లో మనూ భాకర్ 585 పాయింట్లు సాధించి మూడో స్థానంతో, ఇషా సింగ్ 578 పాయింట్లతో తొమ్మిదో స్థానంతో ఫైనల్‌కు అర్హత సాధించారు.

# ఐపిఎల్ మధ్యలో భారత్, ఆస్ట్రేలియా టూర్ షెడ్యూల్

## అక్టోబరు 19 నుండి నవంబరు 8 వరకు మ్యాచ్‌లు



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్‌లీగ్-2025, సీజను 18 రసవత్తరంగా సాగుతోంది. ఈ సందడి మధ్య క్రికెట్ అభిమానులకు మరో గుడ్ న్యూస్ అందింది. ఆస్ట్రేలియాలో భారత్ పర్యటన ఖరారైంది. ఈ పర్యటనలో 3వన్డేలు, ఐదు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. క్రికెట్ మైదానంలో ఇండియా-ఆస్ట్రేలియా మధ్య పోటీ ఎల్లప్పుడూ ఉత్తేజకరంగా ఉంటుంది. ఇరు జట్ల పోరును క్రికెట్ లవర్స్ ఎంతగానో ఎంజాయ్ చేస్తారు. ఈ నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా తన షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ ఏడాది చివర్లో భారత పురుషుల జట్టు మూడు వన్డేలు, ఐదు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటిస్తుందని క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ప్రకటించింది. అక్టోబర్ 19-నవంబర్ 8 మధ్య వైట్ బాల్ మ్యాచ్‌లు ఆడనుంది. 50 ఓవర్ల మ్యాచ్‌లు డే, నైట్ మ్యాచ్‌లు కాగా, టి20 మ్యాచ్‌లు నైట్ మ్యాచ్‌లుగా ఉంటాయని తెలిపింది. రాబోయే 2025-26 సీజన్‌లో ఆస్ట్రేలియాలోని ఎనిమిది రాష్ట్రాల్లో క్రికెట్ మ్యాచ్ లు జరపడానికి క్రికెట్ ఆస్ట్రేలియా ప్లాన్ చేసింది. 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో కాన్‌బెర్రా, హోబర్ట్ లో జరుగుతాయి. దీనికి ముందు పెర్త్, అడిలైడ్, సిడ్నీలలో కూడా 50 ఓవర్ల మ్యాచ్‌లు ఆడతాయి. 2024-25 ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తర్వాత భారత్ తిరిగి ఆస్ట్రేలియా టూర్‌కు వెళ్తోంది. ఇండియా ఆస్ట్రేలియా టూర్ షెడ్యూల్ వన్డే సిరీస్ అక్టోబర్ 19న పెర్త్ స్టేడియంలో, 23న అడిలైడ్ ఓవల్, 25న ఎస్‌సిజి, సిడ్నీలోను మ్యాచ్‌లు జరగనున్నాయి. అలాగే టీ20 సిరీస్ షెడ్యూల్‌కు సంబంధించి అక్టోబర్ 29న మనుకా ఓవల్, కాన్‌బెర్రాలో, 31న మెల్‌బోర్న్‌లో, నవంబర్ 2న హోబర్ట్‌లో, 6న గోల్డ్ కోస్ట్ స్టేడియం, గోల్డ్ కోస్ట్‌లో, 8న ది గబ్బా, బ్రిస్బేన్‌లో జరగనున్నాయి.

# వాణిజ్యం

# గోల్డ్ ఇటిఎఫ్‌లకు పెట్టుబడుల వెల్లువ


**ముంబయి, ఏప్రిల్ 6:** కేవలం అందంకోసమే కాదు భవిష్యత్తు అవసరాల కోసం బంగారం కొనుగోలు చేసేవారు ఇటీవల ఎక్కువయ్యారు. ఈ నేపథ్యంలో గోల్డ్ ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. 2024 ఫిబ్రవరిలో రూ.28,529.88 కోట్లుగా ఉన్న గోల్డ్ ఇటిఎఫ్ ఫండ్స్ నికర ఆస్తుల ఈ ఏడాది ఫిబ్రవరికి దాదాపు రెట్టింపు అయ్యి రూ.55,677.24 కోట్లకు చేరుకున్నాయి. సాధారణంగా బంగారాన్ని రెండు రకాల పద్ధతుల్లో కొనుగోలు చేస్తారు. సమీపంలోని బంగారు దుకాణానికి వెళ్లి, నచ్చిన




ఆభరణాన్నిఎంపిక చేసుకుని, ఆ రోజు ధర ప్రకారం డబ్బులుచెల్లిస్తారు. ఈ విధానంలో మీదగ్గర భౌతికంగా బంగారం ఉంటుంది. రెండో పద్ధతిలో గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. అంటే ఎలక్ట్రానిక్ విధానంలో బంగారం కొనుగోలు చేయడం. డీమ్యాట్ ఖాతా ద్వారా యూనిట్ల రూపంలో బంగారం కొనవచ్చు. ఈ విధానంలో మీవద్ద భౌతికంగా బంగారం ఉండదు. మీరు మొబైల్ ఫోన్‌ను ఉపయోగించి కొనుగోలు, అమ్మకాలు చేయవచ్చు. ప్రస్తుతం వీటిలో పెట్టుబడులు విపరీతంగా పెరుగుతున్నాయి. భౌతిక బంగారం, గోల్డ్ ఇటిఎఫ్‌లలో పెట్టుబడుల మధ్య కొన్ని తేడాలు ఉంటాయి. భౌతికంగా మన చేతిలో బంగారం లేకపోవడం మినహా గోల్డ్ ఇటిఎఫ్‌లలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. భౌతికంగా బంగారం ఉంటే దాన్ని ఇంటిలో సురక్షితంగా దాచుకోవాలి. లేకపోతే బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. కానీ గోల్డ్ ఇటిఎఫ్ ఫండ్స్‌లో బంగారం యూనిట్ల రూపంలో ఉంటుంది. దాన్ని ఎవరైనా దొంగిలిస్తారనే భయం ఉండదు. భౌతికంగా బంగారం కొనడా నికి దుకాణానికి వెళ్లాలి. కానీ గోల్డ్ ఇటిఎఫ్ లావాదేవీలను ఫోన్ ద్వారా చేసుకోవచ్చు. దుకాణాల్లో బంగారు ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు వాటికితరుగు, మజూరు చార్జీలు వసూలు చేస్తారు. బంగారం ధరకు ఇవి అదనంగా ఉంటాయి. గోల్డ్ ఇటిఎఫ్‌లలో మీరు పెట్టు బడికి సరిపడేబంగారంయూనిట్లు మీ ఖాతాలో జమ అవుతాయి. దుకాణాల్లో బంగారు వస్తువు కొనుగోలు చేయాలంటే కనీసం రూ.20 వేలు కావాలి. అయితే గోల్డ్ ఇటిఎఫ్ లలో రూ.75 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు. భౌతిక బంగారాన్ని విక్రయించడం కొంచెం కష్టంగా ఉంటుంది. అదే ఇటిఎఫ్‌లను ఎప్పుడైనా విక్రయించుకోవచ్చు. ప్రజలకు అత్య ధిక రాబడినిచ్చే గోల్డ్‌ఇటిఎఫ్ ఫండ్స్‌లో క్వాంటం గోల్డ్ ఫండ్, కోటక్ గోల్డ్ ఇటిఎఫ్, ఐసీఐసీఐ ప్రెడెన్షియల్ గోల్డ్‌ఇటిఎఫ్, యాక్సిస్ గోల్డ్ ఇటిఎఫ్, ఇన్వెస్కో ఇండియా గోల్డ్ ఈటీఎఫ్ ప్రముఖంగా ఉన్నాయి. వీటిలో పెట్టుబడులకు గణనీయమైన రాబడి వస్తున్నట్లు నివేదిక లు చెబుతు న్నాయి.

# ఈ యేడాది ఆర్‌బిఐ వడ్డీరేట్లను తగ్గిస్తుందా?

**ముంబై, ఏప్రిల్ 6:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాల కారణంగా భారతదేశ ఆర్థిక వృద్ధి అవకాశాలు తగ్గవచ్చని సిటీ బ్యాంకు ఆర్థికవేత్తలు అంటున్నారు. దీనిని ఎదుర్కోవడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ సంవత్సరం వడ్డీ రేట్లను మూడుసార్లు తగ్గించడం ద్వారా 75 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చు. దీనితో పాటు, ఈ సంవత్సరానికి వడ్డీ రేట్లలో మొత్తం 100 బేసిస్ పాయింట్ల తగ్గింపును సిటీ అంచనా వేసింది. సిటీ ఈ అంచనా జేపీ మోర్గాన్, నోమురా అంచనాలకు అనుగుణంగా ఉంది. అమెరికా విధించిన 27శాతం సుంకం 2025-26లో భారతదేశ జిడిపి వృద్ధిని దాదాపు 40 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని సిటీకి చీఫ్ ఇండియా ఎకనామిస్ట్ ఒక నివేదికలో అంచనా వేశారు. దీనితో పాటు, ఈ సంవత్సరం ఆర్‌బిఐ వడ్డీరేట్లను మొత్తం 100 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని అంచనా వేశారు. ఫిబ్రవరిలో రిజర్వ్ బ్యాంక్ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ విధంగా ఇప్పుడు 75 బేసిస్ పాయింట్ల కోత అంచనా. ఈ సుంకాల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళితే, అది భారతదేశ ఎగుమతులపై పెద్ద ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందని చక్రవర్తి అంటున్నారు. దీనితో పాటు సుంకాల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తలెత్తే అనిశ్చితి ప్రైవేట్ పెట్టుబడుల ఉద్దేశాలను బలహీనపరుస్తోందని ఆయన అన్నారు. ఫిబ్రవరిలో విడుదలైన కేంద్ర బ్యాంకు అంచనా ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6.7శాతం వృద్ధి చెందుతుందని అంచనా. ఈ సంవత్సరం ద్రవ్యోల్బణం సగటున 4.2శాతం ఉంటుందని అంచనా. దీని వలన ఆర్‌బిఐ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. ఆర్‌బిఐ రేటు నిర్ణయ కమిటీ వచ్చే వారం సమావేశమవుతుంది. నిర్ణయం ఏప్రిల్ 9న ప్రకటించనుంది. అదే సమయంలో రాయిటర్స్ ఆర్థికవేత్తలపై నిర్వహించిన సర్వేలో రిజర్వ్ బ్యాంక్ ఏప్రిల్ 9న జరిగే సమావేశంలో వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని వెల్లడించింది.




# అమ్మకాల్లో చేతక్ 'ఇవి' నయా రికార్డ్

**ముంబై, ఏప్రిల్ 6:** బజాజ్ ఆటో కంపెనీ సంబం ధించిన చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ భారత దేశంలో అత్యధికంగా అమ్ముడైన ఇ-స్కూటర్‌గా నిలిచింది. మార్చి 2025లో అమ్మకాలు 34,863 యూనిట్లకు చేరుకున్నాయి. ఈ విజయం స్థిరమైన మొబి లిటీ సొల్యూషన్స్ వైపు స్పష్టమైన విని యోగదారుల ధోరణిని తెలియజేస్తుందని నిపుణులు చెబు తున్నారు. భారతీయ ఎలక్ట్రిక్ వెహికల్ మార్కెట్‌లో బజాజ్ ఆటో వ్యూహాత్మక విధానాన్ని అవలంభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో మార్చి 2025లో బజాజ్ ఆటో చేతక్‌కోసం ఇప్పటివరకు అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు



చేసింది. ఈ ఒక్క నెలలోనే 34,863 యూనిట్లను పంపిణీ చేసింది సగటున రోజుకు 1,124 బజాజ్ చేతక్ స్కూటర్లు దేశంలో అమ్ముడయ్యాయి. ఈ అత్యుత్తమ పనితీరు ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో వార్షిక అమ్మకాలకు దోహదపడింది. ఇప్పటిదాకా బజాజ్ చేతక్ ఈవీ మొత్తం అమ్మకాలు 230,761 యూనిట్లను అధిగమించాయి. ఇది గత సంవత్సరం 1,06,624 యూనిట్ల అమ్మకాలతో పోలిస్తే 116 శాతం గణనీయమైన వృద్ధిని సూచిస్తుంది. బజాజ్ ఆటో కంపెనీ 2025 ఆర్థిక సంవత్సరంలో 20శాతం మార్కెట్ వాటాను నివేదించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 11శాతం నుంచి దాదాపు రెట్టింపు అయ్యింది. ఈ పెరుగుదలకు ఈ సంవత్సరం తీసుకున్న అనేక చురుకైన చర్యలు కారణమని చెప్పవచ్చు. ముఖ్యంగా డిసెంబర్ 2024లో కొత్త 35 సిరీస్‌ను ప్రవేశపెట్టడం వల్ల వినియోగదారుల నుంచి మంచి ఆదరణ లభించింది. టీవీఎస్ రెండవ అతిపెద్ద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారుగా ఉంది. టీవీఎస్ ఐక్యూబ్ అమ్మకాలు 30,453 యూనిట్లకు చేరుకున్నాయి. అంటే దాదాపు 23 శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. 2025 ఆర్థికసంవత్సరంలో టీవీఎస్ 2,37,551 యూనిట్లను విక్రయించింది.ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో 1,83,189 యూనిట్లతో పోలిస్తే 30శాతం పెరిగి 21శాతం మార్కెట్ వాటాను సాధించింది. ఓలా ఎలక్ట్రిక్ మూడు సంవత్సరాలుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్‌లో అగ్రగామిగా ఉంది. మార్చి 2025లో ఇది 23,430 యూనిట్లను విక్రయించింది. అంటే మార్కెట్‌లో 18శాతం వాటాను కైవసం చేసుకుంది. ఫిబ్రవరిలో నాలుగో స్థానానికి పడిపోయిన తర్వాత తిరిగి మూడో స్థానాన్ని పొందింది. మార్చి 2025లో ఏథర్ ఎనర్జీ 15,446 ఇ-స్కూటర్లను విక్రయించి 12 శాతం మార్కెట్ వాటాతో 4వ స్థానంలో నిలిచింది.

# లక్ష పెట్టుబడితో పిపిఎఫ్‌లో రాబడి..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పెట్టుబడి పథకా పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అధిక ప్రజాదరణ పొందింది. ప్రస్తుతం పిపిఎఫ్ సంవత్సరానికి 7.1శాతం వడ్డీని అందిస్తోంది. పిపిఎఫ్ పథకంలో మీరు సంవత్సరానికి గరిష్టంగా రూ.1.50 లక్షలు డిపాజిట్ చేయవచ్చు. అలాగే ఈ పెట్టుబడిపై ఇన్‌కమ్ టాక్స్ ప్రయోజనాలు పొందవచ్చు. అలాగే ఈ ఖాతా 15 సంవత్సరాల్లో మెచ్యూర్ అవుతుంది. పిపిఎఫ్ పథకం మెచ్యూర్ అయ్యాక కూడా 5-5 సంవత్సరాల కింద పొడిగించవచ్చు. ప్రతి సంవత్సరం పిపిఎఫ్‌లో రూ.లక్ష జమ చేస్తే మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ.27,12,139 లభిస్తుంది. ప్రతి సంవత్సరం పిపిఎఫ్‌లో రూ.లక్ష జమ చేస్తే ఏకంగా వడ్డీనే రూ.12,12,139 వస్తుంది.




# టాటా కేపిటల్ రూ.15వేల కోట్ల ఐపిఒ!

**ముంబై, ఏప్రిల్ 6:** టాటా గ్రూపునకు చెందిన ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ టాటా కేపిటల్ తొలి పబ్లిక్ ఇష్యూకు సిద్ధమవుతోంది. రూ.15వేల కోట్లు సమీకరించేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి కాన్ఫిడెన్షియల్ ప్రీ ఫైలింగ్ రూట్‌లో డిహెచ్‌ఆర్‌పి సమర్పించింది. కొత్త షేర్ల జారీ, ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో నిధుల సమీకరణ జరగనుంది. టాటా కేపిటల్‌కు అప్పర్ లేయర్‌గా ఎన్‌బిఎఫ్‌సిగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గుర్తించింది. దీంతో ఈ సంస్థలు తప్పనిసరిగా 2025 సెప్టెంబరులోగా లిస్ట్ అవ్వాల్సి ఉంటుంది. ఈ మేరకు ఇప్పటికే బోర్డు ఆమోదం పొందింది. 2.3 కోట్ల ఈక్విటీ షేర్లను ఫ్రెష్ ఇష్యూ ద్వారా, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రస్తుత వాటాదారులు తమ వాటాలను తగ్గించుకోనున్నారు. ప్రస్తుతం టాటా కేపిటల్‌లో టాటా సన్స్‌కు 93శాతం వాటా ఉంది. సెబి నుంచి ఆమోదం పొంది పబ్లిక్ ఇష్యూకు వస్తే, ఫైనాన్షియల్ సెక్టార్‌లో అతిపెద్ద ఐపిఒగా టాటా కేపిటల్ నిలవనుంది. టాటా గ్రూపు నుంచి ఇటీవల కాలంలో వస్తున్న రెండో అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా నిలవనుంది. అంతకుముందు టాటా టెక్నాలజీస్ 2023 నవంబరులో షేరు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు అయింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో టాటా కేపిటల్ రూ.18,178 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. రూ.3,150 కోట్ల లాభాన్ని ఆర్జించింది. లోన్ బుక్ రూ.లక్ష కోట్లు దాటింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.